అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 5-4-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 94 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

పిట్టపోయి..కుక్కవొచ్చే..

ట్విట్టర్ లోగోను మార్చిన మస్క్

- బ్లూబర్డ్ స్థానంలో డోజీ మీమ్



వాషింగ్టన్ : మైక్రో బ్లాగింగ్ సైట్ ట్విటర్‌ను సొంతం చేసుకున్నప్పటి నుంచి మస్క్ మార్పులు చేస్తూనే ఉన్నారు. తాజాగా వినియోగదారులకు సమాచారం ఇవ్వకుండానే ట్విటర్ లోగో "బ్లూబర్డ్"ను మార్చేశారు. దాని స్థానంలో డోజీకాయిన్‌కు సంబంధించిన 'డోజీ మీమ్' కనిపిస్తోంది. మంగళవారం ఉదయం ట్విటర్‌ను చూసిన వినియోగదారులు షాక్‌కు గురయ్యారు. బ్లూబర్డ్ స్థానంలో డోజీ మీమ్ కనిపించడంతో అవాక్కయ్యారు. మొదట ట్విటర్ హ్యాక్ అయిందేమోనని ...3లో

ఢిల్లీ మహానగరంలో ఎటుచూసినా కార్మికులు, కర్షకులే. సీఐటీయూ, ఏఐకేఎస్, ఏఐఏడబ్ల్యూయూ సంఘాల సంయుక్త పిలుపు మేరకు మోడీ సర్కారుపై రణనినాదం చేసేందుకు లక్షలాదిగా తరలొచ్చిన ప్రజలతో ఢిల్లీ నగర వీధులు కిక్కిరిసిపోయాయి. కుల, మతాల గోడలు మాకడ్డు కావు...ప్రాంతాలు, భాషా వైషమ్యాలు మాకసలే తెలియవు..మాకు తెలిసిందంతా జీవన పోరాటమే...మా పొట్టగొడితే చూస్తూ ఊరుకోబోమంటూ కార్మికులు, కర్షకులు, కూలీలు పొలికేక పెడుతూ మజ్దూర్, కిసాన్ సంఘర్ష్ మార్చ్ ద్వారా ఐక్యతా రాగం వినిపించనున్నారు. దేశ సంపదను అమ్మేస్తుంటే..కార్పొరేట్ల కోసం కార్మిక చట్టాలను కాలరాస్తుంటే చూస్తూ ఊరుకోబోమని బుధవారం రాంలీలా మైదానంలో లక్షలాది మంది శ్రమజీవులు కదంతొక్కనున్నారు. 13 ప్రధాన డిమాండ్లకు పరిష్కారం చూపాల్సిందేనని పట్టుబట్టనున్నారు. ఈ మార్చ్ నిర్వహణ కోసం ఆరు నెలలుగా దేశవ్యాప్తంగా వేలాది సభలు, సమావేశాలు, జాతాలు, ఇతర ప్రచార కార్యక్రమాన్ని ఆయా సంఘాలు నిర్వహించాయి. కోటి మంది ప్రజలకు ఈ మార్చ్ లక్ష్యాలను వివరించాయి. ఇప్పటికే ఢిల్లీ చేరుకున్న కార్మిక, కర్షకులకు రెండు క్యాంప్‌లు ఏర్పాటు చేశారు.

నేడే మజ్దూర్ కిసాన్ ర్యాలీ

ఢిల్లీకి లక్షలాదిగా ప్రజలు

సంఘీభావం ప్రకటించిన మేధావులు, రచయితలు, కళాకారులు



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని నసీరుద్దీన్ షా, ఇర్ఫాన్ హబీబ్, హర్ష్‌మందిర్, ప్రభాత్ పట్నాయక్, అడ్మిరల్ రామ్‌దాస్, ఎన్.రామ్, పి.సాయినాథ్ వంటి మేధావులు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం చేపడుతున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బుధవారం ఢిల్లీలో తలపెట్టిన కిసాన్ మజ్దూర్ ర్యాలీకి 288 మంది విద్యావేత్తలు, రచయితలు, కళాకారులు మద్దతు తెలిపారు. ఈ మేరకు మంగళవారం సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ), ఆల్ ఇండియా కిసాన్ సభ (ఏఐకెఎస్), ఆల్ ఇండియా అగ్రికల్చరల్ వర్కర్స్ యూనియన్ (ఏఐఏడబ్ల్యుయూ)లు భారీ ప్రదర్శన చేపట్టనున్నాయి. ఆ ర్యాలీకి మద్దతు తెలుపుతున్నట్టు ఒక ప్రకటనలో మేధావులు సంతకాలు చేశారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక విధానాల వల్ల శ్రామిక ప్రజల పరిస్థితి మునుపెన్నడూ లేని స్థాయికి దిగజారిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. తగ్గుతున్న వేతనాలు, పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, నిరుద్యోగం, వ్యవసాయోత్పత్తుల రాబడి తగ్గుదల, క్షీణిస్తున్న వ్యవసాయ వేతనాలు, నానాటికి తీవ్రమవుతున్న వ్యవసాయ సంక్షోభం ఫలితంగా వలసలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం విధిస్తున్న సంక్షేమ పథకాలపై కోత కారణంగా దారిద్ర్యపు రేఖ అంచున ఉన్న వారు మరింత పేదరికంలోకి నెట్టబడ్డారని ఆ ప్రకటనలో తెలిపారు. కార్పోరేట్ సంస్థలకు పన్నులు తగ్గించడం, ప్రభుత్వ రంగ ఆస్తుల విక్రయం, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేయడం, భారీగా కార్పోరేట్ రుణాలను మాఫీ చేయడం, కీలకమైన ప్రభుత్వరంగ సంస్థల్లోకి విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా ప్రజాధనాన్ని బడా పెట్టుబడిదారులకు దోచిపెట్టడం వంటి చర్యలను మోడీ ప్రభుత్వం గుడ్డిగా ముందుకు తీసుకెళ్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని మైనారిటీలే లక్ష్యంగా పాలక బీజేపీ, ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు విద్వేషపూరిత ప్రచారాలను చేపడతున్నాయని పేర్కొన్నారు. ద్వేషాన్ని వ్యాప్తి చేసేవారికి మోడీ ప్రభుత్వం రక్షణ కల్పిస్తోందని విమర్శించారు. ఆ విధానాలను వ్యతిరేకించే వారిని అరెస్ట్ చేసేందుకు, వేధించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను వినియోగిస్తోందని, వారి ఆస్తులను కూల్చివేసేందుకు బుల్డోజర్లను ప్రయోగిస్తోందని తెలిపారు.

మూడు వర్గాల కలయికే ప్రాముఖ్యత

- ప్రభాత్ పట్నాయక్

మజ్దూర్, కిసాన్ సంఘర్ష్ ర్యాలీ రిసెప్షన్ కమిటీ చైర్మెన్, ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ మాట్లాడుతూ ఈ ర్యాలీ వ్యవసాయ కార్మికులు, పారిశ్రామిక కార్మికులు, రైతులు కలిసి చేస్తున్నారు. "ఈ మూడు వర్గాలు మన సమాజంలోని ప్రాథమిక తరగతులు. అందువల్ల, వారి కలయిక చారిత్రక ప్రాముఖ్యత స్పష్టం చేస్తుంది. సంపన్నులకు సంక్షేమాన్ని అందించడం, అణగారిన వర్గాలను విభజించే మార్గంగా మతపరమైన మతవాదాన్ని ఉపయోగించడం కేంద్రం వ్యూహం. ఈ మూడు తరగతులు అత్యంత అణగారిన వర్గాలు, వారు తమ భౌతిక డిమాండ్లపై కలిసి పోరాడుతున్నారు. ఇది వారిపై హిందూత్వ శక్తులు చేస్తున్న కుట్రలను తారుమారు చేస్తుంది" అని పట్నాయక్ అన్నారు.




చారిత్రక సమ్మేళనం

9న సీపీఐ, సీపీఐ(ఎం) కార్యకర్తల సంయుక్త సమావేశం

- హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్‌గ్రౌండ్ వేదిక
- ముఖ్యఅతిథులుగా ఏచూరి, రాజా, రాఘవులు, నారాయణ
- హాజరు కానున్న మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు
- తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఇదే తొలిసారి
- సంయుక్త ప్రెస్‌మీట్‌లో తమ్మినేని, కూనంనేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో ఈనెల తొమ్మిదో తేదీన చారిత్రక సమ్మేళనం జరగనుందని ఆయా పార్టీల రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం చెప్పారు. హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ దీనికి వేదిక అవుతుందన్నారు. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ...5లో



"అవినీతిపరులు ఎంతటి శక్తిమంతులైనా వదలొద్దు, చర్యలు చేపట్టండి"-సీబీఐ డైమండ్ జూబ్లీ వేడుకల్లో మోడీ!

సీపీఐ(ఎం) తెరచాటు రాజకీయాలు చేయదు

నిరుద్యోగ వ్యతిరేక బీజేపీతో వేదిక పంచుకోం..

షర్మిలకు తేల్చి చెప్పిన తమ్మినేని



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీపీఐ(ఎం) తెరచాటు రాజకీయాలు చేయబోదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. నిరుద్యోగులను కాపాడేందుకోసం ఏర్పాటు చేయదలిచిన టీ-సేవ్ ఫోరంలో భాగస్వామ్యం కావాలని కోరేందుకు మంగళవారం హైదరాబాద్‌లోని మాకినేని బసవపున్నయ్య భవన్‌లో తమ్మినేనితో వైఎస్ షర్మిల భేటీ అయ్యారు.ఈ సందర్భంగా వారిద్దరి మధ్య పలు అంశాలు చర్చకొచ్చాయి. ఆ తర్వాత విలేకర్ల సమావేశంలో షర్మిల మాట్లాడుతూ ' ఈ రోజు ఉదయం ...5లో

అంబేద్కర్ దార్శనికతతోనే...

సకల జనులకు ఆర్థిక, సామాజిక న్యాయం

- దేశం గర్వించదగ్గ స్థాయిలో విగ్రహాన్ని ఆవిష్కరిద్దాం
- ముఖ్య అతిథిగా అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్
- ఏర్పాట్లను పరిశీలించండి...: సీఎం కేసీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కనబరిచిన దార్శనికతతోనే దళిత, గిరిజన, బహుజన వర్గాలతో పాటు సకల జనులందరికీ ఆర్థిక,సామాజిక న్యాయం, అన్ని రంగాల్లో సమాన న్యాయం అమల్లోకి వచ్చిందని సీఎం కేసీఆర్ తెలిపారు. ఇందుకోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. తన దూరదృష్టితో అనేక చర్చల అనంతరం, ప్రత్యేక రాష్ట్రాల కోసం, ఆర్టికల్ 3ని రాజ్యాంగంలో ప్రత్యేక శ్రద్ధతో ఆయన రూపొందించి పొందుపరిచారని సీఎం గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం సాకారం కావడానికి మార్గం సుగమం చేసిన తెలంగాణ బాంధవుడు, అందరివాడు అంబేద్కర్ అని స్పష్టం చేశారు.

పక్కనే సచివాలయం, ఎదురుగా తన ఆరాధ్యుడు బుద్ధుని విగ్రహం, మరోదిక్కు త్యాగాలు చేసిన అమర వీరుల స్మారక స్థూపం..వీటి నడుమ హైదరాబాద్ నడిబొడ్డున శిఖరమంత ఎత్తున నిలిచిన ...2లో

వాట్సాప్‌లో పది హిందీ ప్రశ్నాపత్రం

మైనర్‌తోపాటు మరో ఇద్దరు అరెస్ట్

- వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ రంగనాథ్
- తాండూర్ కేసులో ఇద్దరికి రిమాండ్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి / తాండూరు

పదో తరగతి పరీక్షల్లో హిందీ ప్రశ్నాపత్రం పరీక్ష ప్రారంభమైన గంటన్నరలో వాట్సప్‌లో వైరల్ అయింది. ఈ ఘటనలో ఒక మైనర్‌తోపాటు మరో ఇద్దరు నిందితులను వరంగల్ జిల్లా కమలాపూర్ పోలీసులు అరెస్ట్ చేసినట్టు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. మంగళవారం రాత్రి వరంగల్ కమిషనరేట్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఉప్పల్ పరీక్ష కేంద్రంలో ...3లో

టెన్త్ జవాబుపత్రాల మాయంపై విచారణ 3లో..

పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే శాశ్వతంగా ఉద్యోగ తొలగింపు

వివరాలు 3లో..

క్షేత్రస్థాయిలో సిట్ విచారణ

- రెండోసారి జగిత్యాల జిల్లాలో పర్యటన
- చంచల్‌గూడ జైలు నుంచి కస్టడీలోకి ముగ్గురు



వివరాలు 5లో..

నేడు విచారణకు అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్...

- మీడియాకు అనుమతి నిరాకరణ



వాషింగ్టన్ : క్రిమినల్ అభియోగాన్ని ఎదుర్కొన్న మొట్టమొదటి అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ మంగళవారం ...5లో

ఏఐఏడబ్ల్యూయూ నేత సునీత్ చోప్రా హఠాన్మరణం

- సంతాపం తెలిపిన సీపీఐ(ఎం), ఏఐఏడబ్ల్యూయూ, ఎస్ఎఫ్ఐ



వివరాలు 2లో..

ఆకట్టుకుంటున్న వీధి నాటిక ప్రదర్శనలు

కార్మిక, కర్షక ర్యాలీకి కళాకారుల సంఘీభావం



న్యూఢిల్లీ : ఆ గది ఓ చీకటి కొట్టు. దాని కిటికీ ఓ అడుగు పొడవు మాత్రమే ఉంటుంది. అందులో నుంచే సూర్యకాంతి ఆ గదిలో ప్రవేశిస్తుంది. అంత ఇరుకుగా ఉండే ఆ గదిలోనే కార్మికులు తమ పని చేసుకుంటూ పోతుంటారు. బట్టలు కుట్టడం, ఉతకడం, ప్యాక్ చేయడం వంటి పనులన్నీ అక్కడే జరుగుతుంటాయి. ఉత్తర ఢిల్లీలోని బాపూ నగర్‌లో కన్పించే దృశ్యాలివి. అక్కడ పని పరిస్థితులు చాలా దయనీయంగా ఉంటాయి. ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. అయినప్పటికీ యంత్రాలు విరామం లేకుండా పని చేస్తూనే ఉంటాయి. బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ నుండి వలస కార్మికులు ఢిల్లీకి తరలివచ్చి అక్కడ పని చేసుకుంటూ జీవితాలు గడుపుతుంటారు. పరిస్థితులు ఎంత దయనీయంగా ఉన్నప్పటికీ అక్కడ పనిచేస్తున్న కార్మికులు మాత్రం జననాట్య మంచ్ నిర్వహించిన వీధి నాటిక ప్రదర్శనను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. బుధవారం నాడు రామ్‌లీలా మైదానంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే ర్యాలీకి కార్మికులను సమాయత్తం చేసేందుకు జననాట్య మంచ్ ఈ ప్రదర్శన నిర్వహించింది. నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని, కార్మికులకు నెలకు 26 వేల రూపాయల జీతం అందించాలని డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీని నిర్వహిస్తున్నారు.

మంచ్ ప్రదర్శన ముగియగానే మనోజ్ గుప్తా అనే కార్మికుడు కళాకారులకు 50 రూపాయల విరాళం అందించారు. నాలుగు రోజులు పని చేసినందుకు గుప్తాకు 800 రూపాయల జీతం అందింది. అందులో నుంచే ఈ విరాళాన్ని అందజేశారు. తమ పరిస్థితిని ఈ ప్రదర్శన కండ్లకు కట్టినట్లు చూపిందని గుప్తా అభిప్రాయపడ్డారు. ఆయన మాట్లాడుతూ 'నేను పెయింటర్‌ని. నెలంతా పని దొరుకుతుంది. గ్యాస్ సిలిండర్, కూరగాయలు, నిత్యావసరాల ధరలు పెరిగాయి. గ్రామాల్లో పని లేదు. అందుకే ఢిల్లీ వచ్చాం. అయితే ఇక్కడ రోజు గడవడం కష్టంగా ఉంది. నా పిల్లల కోసం దాచుకునేందుకు ఏమీ మిగలడం లేదు' అని చెప్పారు. ఇక తన జీవితమంతా బట్టలు కుడుతూనే ఉన్న దాతారామ్ అనే కార్మికుడు తన లాంటి పెద్దలకు నెలకు 10 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'పొదుపు అనేదే లేని మా లాంటి వారు ఎలా బతకగలరు? ద్రవ్యోల్బణం పెరుగుతోంది. మందుల ధరలు కూడా పెరుగుతున్నాయి. నా మధుమేహం మందుల కోసం నెలకు 2,500 రూపాయలు ఖర్చు చేస్తున్నాను' అని ఆయన వాపోయారు. దాతారామ్, గుప్తాలు ర్యాలీలో భాగస్వాములయ్యే ...5లో



అంబేద్కర్ దార్శనికతతోనే...

(మొదటిపేజీ తరువాయి)

అంబేద్కర్ మనలను నిత్యం చైతన్యపరుస్తూ పాలక వ్యవస్థకు నిత్య స్ఫూర్తివంతమై దారి చూపుతాడని సీఎం తెలిపారు. 125 అడుగుల ఎత్తులో నిర్మించిన ఆయన మహా విగ్రహాన్ని, శోభాయమానంగా తెలంగాణ సమాజంతో పాటు యావత్ దేశ ప్రజలు సంబురపడేలా గొప్పగా ఆవిష్కరించుకుందామని సీఎం కేసీఆర్ అన్నారు. దేశం గర్వించదగ్గ స్థాయిలో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటున్న సందర్భంలో ఆవిష్కరణ సభ కూడా అంతే ఉన్నత స్థాయిలో,అంబేద్కర్ ఔన్నత్యాన్ని మరింత గొప్పగా ప్రపంచానికి చాటి చెప్పేలా ఉండాలంటూ సీఎం మంత్రులకు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 14న అంబేద్కర్ పుట్టిన రోజు సందర్భంగా జరుపతలపెట్టిన విగ్రహావిష్కరణ కార్యక్రమం, అనంతరం నిర్వహించే బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లు తదితర అంశాలపై ముఖ్యమంత్రి మంగళవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

అంబేద్కర్ విగ్రహం స్థాపించాలని నిర్ణయం తీసుకున్న నాటినుంచి, కలకాలం నిలిచే విధంగా సాంకేతికంగా, తయారీ పరంగా పకడ్బందీ చర్యలు తీసుకోవడానికి కనీసం రెండు సంవత్సరాల సమయం తీసుకున్నదని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇందుకు పలు దేశాలు, ప్రాంతాలు తిరిగి సమాచారాన్ని సేకరించి పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతోనే రూపొందించడం తనకు అత్యంత సంతృప్తిని కలిగించిందని సీఎం తెలిపారు.

"నేను ఊహించినదానికంటే అత్యద్భుతంగా విగ్రహం రూపం ఆవిష్కృతమైంది. ప్రసన్నవదనంతో నిలుచుని వున్న అంబేద్కరుడు ఒక తాత్విక జ్ఞానిగా అలరిస్తున్నాడు.." అని కేసీఆర్ తన ఆనందాన్ని, సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విగ్రహ రూపశిల్పి.. 98 ఏండ్ల పద్మభూషణ్, రామ్ వంజీ సుతార్..కృషిని సీఎం ప్రశంసించారు. ఆయన్ను ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించాలని నిర్ణయించారు.

అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రజా ప్రతినిధులు, యావత్ ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలనే గొప్ప సంకల్పంతోనే.. రాష్ట్ర సచివాలయానికి ఆయన పేరును పెట్టుకున్నామని కేసీఆర్ తెలిపారు. ఇలాంటి చారిత్రాత్మక సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని తగు జాగ్రత్తలతో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే అతిథులు, ప్రజల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రులకు, ఉన్నతాధికారులకు సూచించారు.

సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలివే

- ఏప్రిల్ 14 న జరిగే.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణను అత్యంత వైభవోపేతంగా, చారిత్రాత్మక వేడుకగా,కన్నుల పండుగగా దేశం గర్వించే రీతిలో జరపాలి.
- ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పూల జల్లు కురిపిస్తూ భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత తెలంగాణ ప్రదాతకు ఘనమైన రీతిలో పుష్పాంజలి ఘటించాలి.
- గులాబీలు, తెల్ల చామంతి, తమలపాకులతో అల్లిన భారీ పూలమాలను రూపొందించాలి.
- 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికున్న భారీ పరదాను తొలగించడానికి,, నిలువెత్తు పూలమాలను అలంకరించడానికి....అతి పెద్ద క్రేన్‌ను ఉపయోగించాలి.
- ఈ కార్యక్రమానికి బౌద్ధ భిక్షువులను మాత్రమే ఆహ్వానించి వారి సాంప్రదాయ పద్ధతిలోనే కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- ఈ కార్యక్రమానికి.. సచివాలయ సిబ్బంది అధికారులతో పాటు..అన్ని శాఖల హెచ్‌వోడీలు, జిల్లా కలెక్టర్లు..రాష్ట్ర మంత్రులు, ఎంపీలు (రాజ్యసభ, లోక్ సభ) , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మెన్లు హాజరు కావాలి.
- ప్రతి నియోజకవర్గం నుంచి 300 మంది చొప్పున మొత్తం 119 నియోజకవర్గాల నుంచి 35,700 మంది అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి.
- ప్రజల తరలింపు కోసం 750 ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకోవాలి.
- హైదరాబాద్ చేరుకునే లోపే 50 కిలోమీటర్ల దూరంలోనే సభకు వచ్చిన ప్రజలకు భోజనం ఏర్పాట్లను చూసుకోవాలి. సభానంతరం తిరిగి వెళ్లేటప్పుడు కూడా రాత్రి భోజనం ఏర్పాట్లు చూసుకోవాలి.
- ప్రజల కోసం లక్ష స్వీట్ ప్యాకెట్లు, లక్షన్నర సల్ల ప్యాకెట్లు (విజయ డైరీవి), లక్షన్నర వాటర్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి.
- పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం వున్నందున, విగ్రహం చుట్టు పక్కల ప్రాంతాన్ని మొత్తం వినియోగించుకోవాలి. ప్రజలకు ఎండవేడి తగలకుండా షామియానాలు ఏర్పాటు చేయాలి.
- వాహనాల పార్కింగు బాధ్యతను హైద్రాబాద్ సీపీ తీసుకోవాలి. పార్కింగుకు అనువైన స్థలాన్ని పరిశీలించాలి.సభ రోజు సామాన్య ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను పోలీస్ యంత్రాంగం చూడాలి. సంబంధిత ఏర్పాట్లలో హెచ్ఎండీఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విందు కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్ కుమార్, డీజీపీ అంజన్ కుమార్, సీపీ సీవి ఆనంద్, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శులు అధికారులు బాధ్యత వహించాలి.
- ఈ సందర్భంగా ఘనమైన రీతిలో ఆట పాటలతో సంబురాలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలి. ఇందుకు గిడ్డంగుల శాఖ చైర్మెన్, గాయకుడు సాయిచంద తో కలిసి సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ కార్యక్రమాలను రూపొందించాలి.
- అంబేద్కర్‌కు సంబంధించిన పాటలను మాత్రమే పాడుతూ, ఆ మహనీయునికి తెలంగాణ సాంస్కృతిక నీరాజనం అర్పించాలి. ఇందుకు సంబంధించిన రిహార్సల్స్ తదితర ముందస్తు సన్నద్ధత బాధ్యతలను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తీసుకోవాలి.
- అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే అధికారిక కార్యక్రమం..కాబట్టి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్ని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించాలి.
- విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అంబేద్కర్ ముని మనుమడు ప్రకాశ్ అంబేద్కర్‌ను మాత్రమే ముఖ్య అతిథిగా ఆహ్వానించాలని నిర్ణయం.
- ఆ మహాశయుని ఔన్నత్యాన్ని చాటే విధంగా దేశవ్యాప్తంగా ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు జారీ చేయాలి.
- ఇందుకు సంబంధించి మంత్రులు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్, ప్రశాంత్ రెడ్డిలతో కూడిన కమిటీ తగు చర్యలు తీసుకోవాలి. దీంతో పాటు విగ్రహావిష్కరణ, సభకు సంబంధించిన ఏర్పాట్లు కూడా ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది.

ఈ సందర్భంగా సభికులకు అనువుగా ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయాలి. సభికుల కోసం 40 వేల కుర్చీలను ఏర్పాటు చేయాలి.

- ఎంపిక చేసిన ఆహ్వానితులు సంబంధిత మేధావులు తదితర ప్రముఖుల కోసం పాస్‌లు రూపొందించి జారీ చేయాలి.
- అంబేద్కర్ విగ్రహ రూపశిల్పి మహారాష్ట్రకు చెందిన రామ్ వంజీ సుతార్‌ను రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఘనంగా సత్కరించాలి.

సభా కార్యక్రమం

ఈ నెల 14న మధ్యాహ్నం 2 గంటలకు సభ ప్రారంభమై 5 గంటలకు ముగుస్తుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రారంభోపన్యాసంతో సభ ఆరంభమవుతుంది. అనంతరం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రసంగిస్తారు. ఆ తర్వాత ముఖ్య అతిథి ప్రకాశ్ అంబేద్కర్ ప్రసంగిస్తారు. అనంతరం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సందేశం ఉంటుంది. సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా ధన్యవాద ప్రసంగంతో సభ ముగుస్తుంది.

ఏఐఏడబ్ల్యూయూ నేత సునీత్ చోప్రా హఠాన్మరణం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కళారంగంలో సుపరిచితులు, ఏఐఏడబ్ల్యూయూ నేత, సీపీఐ(ఎం) మాజీ కేంద్ర కమిటీ సభ్యులు సునీత్ చోప్రా (81) హఠాన్మరణం పొందారు. ఢిల్లీ లోని రాంలీలా మైదానంలో బుధవారం జరగనున్న మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీకి ముందు, సునీత్ చోప్రా మంగళవారం హర్యానా లోని గురుగ్రామ్ జిల్లా నుంచి ఢిల్లీలోని వ్యవసాయ కార్మిక సంఘం కేంద్ర కార్యాలయానికి వెళుతుండగా మరణించారు. మార్గ మధ్యలోనే సికెంద్రపూర్ మెట్రో స్టేషన్‌లో సెక్యూరిటీ చెకింగ్ విభాగం వద్ద కార్డియాక్ అరెస్టుతో కుప్పకూలి పోయారు. దీంతో అక్కడి భద్రతా సిబ్బంది ఆయనకు ప్రాథమిక చికిత్స అందించే ప్రయత్నం చేశారు. అప్పటికే ఆయన మరణించినట్టు వైద్య సిబ్బంది తెలిపారు. సునీత్ చోప్రా మరణానికి సీపీఐ(ఎం) ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ మేరకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "అర్ధ శతాబ్ద కాలం పాటు సహచరుడు. సోషలిజం కోసం ప్రజల పోరా టాల్లో తామిద్దరం కలిసి ప్రయాణిం చాం. ఉద్వేగ భరితమైన నిబద్ధత కలిగిన మార్క్సిస్ట్, ఆయన ప్రజల ప్రయోజనాల కోసం అవిశ్రాంతంగా పోరాడారు" అని పేర్కొన్నారు. సునీత్ చోప్రా మరణంతో దేశంలోని కార్మిక-కర్షక ఉద్యమ స్ఫూర్తి నింపిన దార్శనిక నాయకుడిని కోల్పోయిందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సునీత్ చోప్రా మరణం సంతాప సూచికగా ఏఐఏడబ్ల్యూయూ ఎర్ర జెండాను అవనతం చేసింది. తమ సంఘం మాజీ సహాయ కార్యదర్శి సునీత్ చోప్రా మరణానికి సంతాపం తెలుపుతున్నట్టు ఏఐఏడబ్ల్యూయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.విజయ రాఘవన్, బి.వెంకట్ ప్రకటన విడుదల చేశారు. దేశంలోని వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల కోసం పోరాడిన వ్యక్తి సునీత్ చోప్రా అని గుర్తు చేశారు. సునీత్ చోప్రాకు ఎస్ఎఫ్ఐ నివాళులర్పించింది. సామాజిక ఉద్యమ కారిని తీస్తా సెతల్వాద్, సీనియర్ జర్నలిస్టు పరంజోయ్ గుహ ఠాకుర్తా తదితరులు సంతాపం తెలిపారు.

కేంద్ర విధానాలపై సమర శంఖం

- ఢిల్లీ ధర్నాకు రాష్ట్రం నుంచి వేలాదిగా తరలిన కార్మికవర్గం





నవతెలంగాణ- హైదరాబాద్‌బ్యూరో

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో జరగనున్న ధర్నాకు తెలంగాణ రాష్ట్రం నుంచి వేలాది మంది కార్మికులు తరలివెళ్లారని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగుభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంఘాల ఆధ్వర్యంలో మూడు నెలలపాటు పెద్దఎత్తున క్యాంపెయిన్ జరిగిందని పేర్కొన్నారు.

మోడీ ప్రభుత్వం కార్పొరేటీకరణ విధానాల వల్ల రాష్ట్రంలోని సింగరేణి, ఎన్‌టీపీసీ, ఆర్‌ఎఫ్‌సీఎల్, పెట్రోలియం, రైల్వే, ఇన్సూరెన్స్, ప్రభుత్వరంగ బ్యాంకులు, హైవేలు, ప్రజల సంపదకు ప్రమాదం ఏర్పడిన అంశాలను విస్తృతంగా క్యాంపెయిన్ చేసినట్టు వివరించారు. కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లు, విద్యుత్ సవరణ చట్టం-2022, విద్యావిధానం, ఎంవీయాక్టు- 2019, తదితర నిర్ణయాలు కార్మికహక్కులను హరిస్తున్నాయని అన్నారు. వీటన్నింటికి వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగే ధర్నాలో 10లక్షల మంది పాల్గొనున్నారని, తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి కార్మికులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో బయలుదేరినట్టు చెప్పారు. సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం సికింద్రాబాద్ నుంచి తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌కు బయలు దేరినవారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఆఫీస్ బేరర్స్ భూపాల్, జె.వెంకటేష్, ఎస్వీ.రమ, పి.జయలక్ష్మి, వంగూరు రాములు, పద్మశ్రీ, కె.ఈశ్వర్‌రావు, కూరపాటి రమేష్, పి.రాజారావు, ఆర్.కోటంరాజు, వై.సోమన్న, సునీతలతోపాటు వివిధ జిల్లాల నేతలు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌తో పొత్తు ఉండదు

- బీజేపీ, బీఆర్‌ఎస్, ఎంఐఎం ముక్కోణపు ప్రేమకథ
- కాంగ్రెస్‌కు తెలంగాణలో 80 సీట్లు : రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ బ్యూరో : రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌తో తమకు ఎటువంటి పొత్తు ఉండదని టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్‌ఎస్, ఎంఐఎం పార్టీల మధ్య ముక్కోణపు ప్రేమ కథ నడుస్తోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం చేసిన రూ.లక్ష కోట్ల అవినీతిపై బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంగళవారం ఢిల్లీలో ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. తాను టీపీసీసీ చీఫ్‌గా ఉన్నంత కాలం బీఆర్‌ఎస్‌తో కాంగ్రెస్ చేతులు కలపబోదనీ, కేసీఆర్‌పై పోరాటం చేయాలని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు సలహా ఇచ్చారని స్పష్టం చేశారు. కేసీఆర్‌తో కలయిక ధృతరాష్ట్ర కౌగిలి అనీ, అందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా లేదని అన్నారు. ఈసారి ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ దారుణ ఓటమి పాలవుతుందనీ, 25 సీట్లకు మించి వచ్చే పరిస్థితి లేదని ఆయన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌కు 80 సీట్లు వస్తాయని నొక్కి చెప్పారు. తెలంగాణలో బీజేపీకి సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతుందని స్పష్టం చేశారు. బండి సంజయ్ ఈసారి కరీంనగర్ లో పోటీచేసి గెలవగలరా? అని సవాల్ విసిరారు. వైఎస్ షర్మిల పార్టీ ఎన్జీవో సంస్థగా పని చేస్తున్నదని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన గాలికి వదిలేసి రాజకీయ విధ్వంసంలో మునగడంతోనే ప్రశ్నాపత్రాలు లీకలవుతున్నాయని రేవంత్ రెడ్డి విమర్శించారు. పదో తరగతి మొదలు టీఎస్‌పీఎస్‌సీ వరకు వ్యవస్థలన్నీ కుప్పకూలాయన్నారు. లక్షల మంది విద్యార్థులు, నిరుద్యోగులతో సీఎం చెలగాటమాడుతున్నారని, కెసిఆర్‌కు ఒక క్షణం కూడా అధికారంలో కొనసాగే అర్హత లేదని విమర్శించారు. ఇక పరీక్షలను రద్దు చేయడం కాదని, ఏకంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ రాజకీయాలను కార్పొరేటీకరణ చేస్తే, రాష్ట్రంలో కెసిఆర్ రాజకీయాలను మాఫియా చేశారని విమర్శించారు. అలాంటి పార్టీలతో కాంగ్రెస్ పార్టీ చేతులు కలపదని దుయ్యబట్టారు.

కులం పేరుతో తోటి విద్యార్థుల వేధింపులు!

- విద్యార్థిని ఆత్మహత్య


(ఫైల్)

నవతెలంగాణ-హయత్ నగర్

కులం పేరుతో తోటి విద్యార్థినులు వేధించడంతో తట్టుకోలేక విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లాలోని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి జరిగింది. ఎస్ఐ నర్సింహ, విద్యార్థిని తండ్రి ప్రభాకర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పెనుమాల విద్యా ప్రియాంక(18) హయత్‌నగర్‌లోని ధవావో ఇంటర్నేషనల్ మెడికల్ అకాడమీలో నీట్ పరీక్ష కోసం 6 నెలలుగా కోచింగ్ తీసుకుంటున్నది. ఆమె మరో నలుగురు విద్యార్థినులతో కలిసి హాస్టల్‌లో ఒకే గదిలో ఉండేది. ఈ క్రమంలో ప్రియాంక తక్కువ కులానికి చెందిందని, వారికి డాక్టర్ చదువు అవసరమా అని తోటి విద్యార్థినులు హేళన చేసేవారు. అలాగే, ఆ కులానికి చెందిన వారి వల్లే తమకు ఉద్యోగాలు రావడం లేదనేవారు. దాంతో ఆమె గట్టిగా వారిని నిలదీయడంతో తనతో మాట్లాడటం మానేశారు. ప్రియాంక సోమవారం రాత్రి తన తండ్రికి ఫోన్ చేసి విషయం చెప్పగా.. ధైర్యం చెప్పాడు . అనంతరం ప్రియాంక హాస్టల్ పై అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. తన కుమార్తెను చావుకు ప్రేరేపించే విధంగా చేసిన తోటి విద్యార్థినులపై చర్యలు తీసుకోవాలని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

లండన్‌లో సినీ గీతాల సందడి ప్రేక్షకులను అలరించాయి : లావణ్య



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

లండన్ వేదిక మీద సినీ గీతాలు సందడి చేశాయి. అక్కడి ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. మంగళవారం డివికే గేట్వేస్ సంస్థ ఆధ్వర్యంలో లండన్ నగరంలోని ఈస్ట్ హ్యాం రాయల్ రీజెన్సీహాల్‌లో నిర్వాహకులు లావణ్య కావూరి నేతృత్వంలో సంగీత విభావరి జరిగింది. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ప్రముఖ గాయనీ, గాయకులు మనో, కార్తీక్, కల్పన, గోపిక పూర్ణిమ, అనురాధ శ్రీరాం మధురమైన గీతాలను ఆలపించారని పేర్కొన్నారు. వినోద్ దొప్పలపూడి, సురేంద్ర ఆహ్వానంమేరకు తాము సంగీత విభావరిలో పాల్గొన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి పన్నెండు వందలమందికిపైగా ప్రవాస తెలుగు ప్రేక్షకులు హాజరైనట్టు తెలిపారు. పాటలకు మహిళలు, చిన్నారులు డ్యాన్స్ చేస్తూ కేరింతలు కొట్టారు. చిన్మయీ తడకమల్ల తన మాటలతో ప్రేక్షకులందరినీ ఆలరించినట్టు తెలిపారు. అనంతరం గాయనీ, గాయకులను, నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి పింగళి, సురేందర్‌రెడ్డి, శ్రవణ్ కుమార్ గౌడ్ బైరు, వంశీ , హరీష్, భరత్ లను డివికే గేట్వేస్ సంస్థ యాజమానురాలు లావణ్య కావురి , వినోద్ సన్మానించారు.

అటవీరక్షణలో మరణిస్తే పరిహార ప్రకటన

- అధికారులు, ఉద్యోగ సంఘాల నేతల కృతజ్ఞతలు

నవతెలంగాణ- హైదరాబాద్‌బ్యూరో

అటవీ రక్షణలో భాగంగా విధి నిర్వహణలో అసాంఘిక శక్తుల దాడుల్లో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది మరణిస్తే అలాంటి వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా పరిహారం ఇవ్వాలని నిర్ణయించింది. అందుకు సంబంధించి సర్కార్ మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. నిర్ణయంపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తంచేశాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో సహా చాలా రాష్ట్రాల్లో అసాంఘిక శక్తుల దాడుల్లో అటవీశాఖ సిబ్బంది మరణిస్తే పరిహారం అందలేదని ఆయా సంఘాల నేతలు పేర్కొన్నారు. తొలిసారి ఇలాంటి విధాన పరమైన నిర్ణయం ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతికు మారిలకు అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్,హెచ్‌ఓఎఫ్‌ఎఫ్) ఆర్ఎం.డోబ్రియాల్‌తోపాటు ఐఎఫ్‌ఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్, స్టేట్ ఫారెస్ట్ సర్వీస్ అసోసియేషన్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్ అసోసియేషన్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్, వివిధ అటవీ శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు కతజ్ఞతలు తెలిపారు. తెలంగాణకు హరితహారం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పర్యావరణ సంరక్షణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.

పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే
శాశ్వతంగా ఉద్యోగ తొలగింపు

- విద్యామంత్రి సబిత హెచ్చరిక
- ప్రశ్నాపత్రాలు లీక్ కాలేదు
- ఆందోళన చెందొద్దు
- విద్యార్థులు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి పరీక్షల నిర్వహణలో అవకతవకలు, అక్రమాలకు పాల్పడే ఉద్యోగులను శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తామని విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి హెచ్చరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పదో తరగతి ప్రశ్నాపత్రాలు లీక్ కాలేదని, ఈ విషయంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి విజ్ఞప్తి చేశారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలను చేపట్టిందని చెప్పారు. ఈ పరీక్షల విషయంలో స్వార్థ ప్రయోజనాల కోసం విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకోవద్దని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఇంకా మిగిలిన నాలుగు పరీక్షల నిర్వహణ విషయంలో మరింత కఠిన చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఈ పరీక్షల నిర్వహణలో దాదాపు 55 వేల మంది అధికారులు, సిబ్బంది ప్రత్యక్షంగా పాల్గొంటున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించొద్దని సూచించారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులు, సిబ్బందికి కూడా ఈ నిబంధన వర్తిస్తుందని మంత్రి స్పష్టంచేశారు. ఈ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ఏ విధమైన అపోహలకు, అనుమానాలకు తావులేదని వివరించారు. పరీక్షా పేపర్ల రవాణా విషయంలో మరింత భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్లు, ఎస్పీలను ఆమె ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను పటిష్టంగా అమలు చేయడంతోపాటు జిరాక్స్ షాప్‌లను మూసేయించాలని కోరారు. ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడంలో కృషిచేసిన అధికారులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్య దర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యాశాఖ సంచా లకులు శ్రీదేవసేన, పోలీస్ రేంజ్ ఐజీలు షానవాజ్ కాసీం, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను గందరగోళానికి గురిచేయొద్దు

పదో తరగతి హిందీ ప్రశ్నాపత్రం వాట్సాప్‌లో వైరల్ అవడాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటనపై ఆమె ఆరా తీశారు. వరంగల్, హన్మకొండ డీఈవోలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన తొలి రెండు రోజులు వరుసగా తెలుగు, హిందీ ప్రశ్నాపత్రాలు బయటకు రావడంపై ఆమె స్పందించారు. పరీక్షల నిర్వహణ విషయంలో వ్యవహరించాల్సిన తీరుపై వివిధ శాఖల అధికారులకు ఆమె ట్విటర్ ద్వారా పలు సూచనలు చేశారు. పదో తరగతి పరీక్షల విషయంలో జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు, పోలీసు విభాగం, పోస్టల్, వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. 4.95 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బాధ్యతాయుతంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. మొదటిసారి బోర్డు పరీక్షలు రాస్తున్న చిన్నారులను గందరగోళానికి గురిచేయొద్దని, అలా ఎవరు ప్రయత్నించినా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు విషయంలో రాజకీయ, వ్యక్తిగత స్వార్థాన్ని వీడాలని కోరారు.

రాజకీయ లబ్ధికోసం విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు

పదో తరగతి పరీక్షల విషయంలో వాస్తవాలను తెలుసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలుచేసేలా ప్రతిపక్షాలు దుందుడుకుగా వ్యవహరి స్తున్నాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందు కోసం విద్యార్థినీ విద్యార్థులను పావుగా ఉపయోగించు కోవడం ప్రతిపక్షాలకు తగదని మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న కుట్రలో బలికావొద్దని విద్యార్థులు, తల్లితండ్రులకు ఆమె విజ్ఞప్తి చేశారు. రాజకీయ లబ్ది కోసం విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దని కోరారు. మొత్తం ఆరు పరీక్షల్లో మంగళవారం నాటికి రెండు పరీక్షా పత్రాలు లీకైనట్టు వస్తున్నవార్తల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులను అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష పార్టీలు రాజకీయ లబ్ది పొందాలనుకోవడం వారి దివాళా కోరు రాజకీయ విధానాలకు నిదర్శనమని విమర్శించారు. ప్రతి విషయాన్ని రాజకీయం చేసి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడం రాష్ట్రంలోని ప్రతిపక్షాలకు అలవాటుగా మారిందని తెలిపారు. ఈ విషయంలో వాస్తవాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలను చేపట్టామని తెలిపారు.

వాట్సాప్‌లో పది హిందీ ప్రశ్నాపత్రం

(మొదటిపేజీ తరువాయి)

పదోతరగతి పరీక్ష రాస్తున్న తన స్నేహితునికి సహాయం చేసేందుకు నిందితుడైన మైనర్.. పాఠశాల వెనుక భాగంలోని ప్రహరి పక్కనే ఉన్న చెట్టును ఆనుకొని ఉన్న కిటికీ పక్కనే పరీక్ష రాస్తున్న బాలుడి నుంచి ఉదయం 9.45 గంటలకు హిందీ పరీక్షా పేపర్‌ను లాక్కున్నాడు.

దాన్ని తన సెల్‌ఫోన్‌లో ఫొటోలు తీసి మరో నిందితుడైన మౌటం శివగణేష్ వాట్సాప్ నెంబర్‌కు పోస్ట్ చేశాడు. శివగణేశ్ దాన్ని తన సెల్‌ఫోన్ ద్వారా ఎస్సెస్సీ 2019-20 అనే వాట్సాప్ గ్రూపుకు ఫార్వర్డ్ చేయగా, మరో నిందితుడు ప్రశాంత్.. ఆ ప్రశ్నాపత్రాన్ని వివిధ గ్రూపులకు ఫార్వర్డ్ చేశాడు. దాంతో వివిధ వాట్సాప్ గ్రూపుల్లో ప్రశ్నాపత్రం చక్కర్లు కొట్టడంతో విద్యాశాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు సైబర్ విభాగంతో పాటు స్థానిక పోలీసులు చేపట్టిన దర్యాప్తులో నిందితులను గుర్తించినట్టు సీపీ తెలిపారు. అరెస్టయిన వారిలో ఒక మైనర్ బాలుడితోపాటు కమలాపూర్ గ్రామానికి చెందిన మౌటం శివ గణేష్, హన్మకొండ మండలం ఆరేపల్లికి చెందిన బూర ప్రశాంత్ అనే మాజీ విలేకరి ఉన్నారన్నారు.

వారి నుంచి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. నిందితులను గుర్తించడంలో ప్రతిభ కనపరిచిన కాజీపేట ఏసీపీ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ విభాగం ఇన్‌స్పెక్టర్ జనార్ధన్‌రెడ్డి, కమలాపూర్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్, కమలాపూర్ ఎస్‌ఐలు చరణ్, సతీష్, హసన్‌పర్తి ఎస్‌ఐ విజయ్, సతీష్, సైబర్ క్రైమ్ విభాగం ఏఏఓ ప్రశాంత్, కానిస్టేబుళ్లు కిషోర్, రాజు, ఆంజనేయులును కమిషనర్ అభినందించారు.

తాండూర్ కేసులో.. ఇద్దరు ఉపాధ్యాయులకు రిమాండ్

వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో పదో తరగతి తెలుగు పేపర్ వాట్సాప్ ద్వారా బయటకు వచ్చిన ఘటనలో పోలీసులు ఇద్దరు ఉపాధ్యాయులను అరెస్టు చేయగా, మంగళవారం వారిని రిమాండ్‌కు తరలించారు. సోమవారం పదోతరగతి మొదటి పరీక్ష తెలుగు పేపర్ పరీక్ష ప్రారంభైన కొన్ని నిమిషాల్లో బయటకు వచ్చిన ఘటన తెలిసిందే. ఈ కేసులో.. మంగళవారం ఉదయం ఇద్దరిని అరెస్టు చేసి తాండూర్ జడ్జి ఎదుట హాజరు పరిచారు. వారికి 14రోజుల రిమాండ్ విధించగా.. పరిగి జైలుకు తరలించారు.

ఏనాడైనా తెలంగాణ గురించి పార్లమెంటులో మాట్లాడారా?

- బండి సంజయ్‌కు గాదరి కిషోర్ ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లోక్‌సభ సభ్యుడిగా ఏనాడైనా పార్లమెంటులో తెలంగాణ గురించి మాట్లాడారా? అంటూ బీజేపీ ఎంపీ బండి సంజయ్‌ను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీఆర్‌ఎస్‌ఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ విద్యార్హతల గురించి బీజేపీ నేతలు పూటకో మాట మాట్లాడుతున్నారనీ, వాటిలో ఏది నిజమో దేశ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి కేంద్రం ఇవ్వాల్సిన వాటి నిధులపై ఢిల్లీలో లాంగ్‌మార్చ్ నిర్వహించాలంటూ సంజయ్‌కు హితవు పలికారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ ఎక్కడ ఏదీ జరిగినా దాన్ని కేసీఆర్ కుటుంబంతో ముడిపెడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బీజేపీ నేతలకు హెచ్చరించారు. సీఎం కేసీఆర్‌తో ఏ అంశంలోనైనా చర్చించాలనీ, ఆ చర్చలో కేసీఆర్ తప్పుగా మాట్లాడితే తాను పదవికి రాజీనామా చేస్తానని బండికి సవాల్ చేశారు. మధ్యప్రదేశ్‌లో వ్యాపం కుంభ కోణం పెద్దది.. అక్కడ శివరాజ్ సింగ్ చౌహాన్ రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానించామనీ, ఈ నెల 8న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని మోడీ దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

బీజేపీ తెలంగాణ హక్కులను కాలరాసిన పార్టీ అని విమర్శించారు. పేపర్ లీకేజీలపై ఆ పార్టీ నేతల కుట్రలు త్వరలోనే బయటకు వస్తాయని తెలిపారు.

పిట్టపోయి..కుక్కవొచ్చే..

(మొదటిపేజీ తరువాయి)

భావించారు. ఆ లోగోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీనిపై ట్విట్టర్ సీఈఓ ఎలన్ మస్క్ స్పందించారు. ట్విట్టర్ లోగోను మార్చేసినట్టు ధ్రువీకరించారు. ఇప్పుడు బ్లూ బర్డ్ పాతది అయిపోయిందనీ, ఇకపై డోజీ మీమ్ ట్విట్టర్‌కు కొత్త లోగో అని వెల్లడించారు. ఈ మేరకు ఫన్నీ మీమ్‌ను ఎలన్ మస్క్ షేర్ చేశారు. దీంతో పాటు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా నంటూ మరో ట్వీట్ కూడా చేశారు. 2022 మార్చిలో మస్క్ ఒక ట్వీట్ చేశా రు. "భావప్రకటనా స్వేచ్ఛ సూత్రాలకు కట్టుబడి ఉండటంలో ట్విటర్ విఫల మైంది. ఇప్పుడు ఏం చేయాలి" అని ప్రశ్నించారు. దీనికి ఒక నెటిజన్.. ట్విట్టర్‌ను కొనుగోలు చేసి.. బర్డ్ లోగోను డోజీతో రీప్లేస్ చేయండి అని సూచించాడు. దానికి సరే అన్నట్టు అప్పట్లో మస్క్ స్పందించాడు. తాజాగా ఈ చాటింగ్‌కు సంబంధించిన స్క్రీన్‌షాట్ షేర్ చేసిన మస్క్.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానంటూ ట్వీట్ చేశారు. 'షిబా ఇనూ' అనే జపాన్ జాతి కి చెందిన కుక్క చిత్రాన్నే డోజీగా వ్యవహరిస్తుంటారు. 2013లో తొలిసారి డోజీకాయిన్ క్రిప్టోకరెన్సీకి, దానికి వెనక ఉండే బ్లాక్‌చైన్ సాంకేతికను జోక్ చేస్తూ ఈ డోజీని లోగోగా క్రియేట్ చేశారు. అప్పటి నుంచి ఈ డోజీ అలాగే కొనసాగుతున్నది. మస్క్ మొదటి నుంచి డోజీకాయిన్‌కు మద్దతుగా నిలి చారు. గతంలో డోజీ కాయిన్‌ను ట్విటర్‌లో ప్రమోట్ చేసిన మస్క్ ఇప్పుడు ఏకంగా ట్విటర్ లోగోకి కూడా దానినే వినియోగించారు. దీంతో ఈ కాయిన్ విలువ ఒక్కసారిగా 22 శాతం పెరగడం గమనార్హం.

ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు చేయాలి : సీఎస్ శాంతికుమారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రధాని నరేంద్రమోడీ ఈ నెల 8న రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. మంగళవారం ఆమె సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. భద్రత, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లు చూడాలని పోలీసు అధికారులను, సరిపడినన్ని అగ్నిమాపక పరికరాలను పర్యటన స్థలంలో అందుబాటులో ఉంటారని అగ్నిమాపక సిబ్బందిని కోరారు. అదే విధంగా వైద్య సిబ్బంది, అంబులెన్స్, ఇతర సౌకర్యాలు ఉండేలా చూడాలని వైద్యారోగ్యశాఖ అధికారులకు సూచించారు. ప్రధాని ఉపయోగించే రోడ్డు మార్గం మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధాని పర్యటించే అన్ని చోట్ల విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీజీపీ అంజనీ కుమార్, సీనియర్ పోలీస్, రైల్వే అధికారులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

టెన్త్ జవాబుపత్రాల మాయంపై విచారణ

- ఉట్నూర్ ఘటనపై ఆరా తీసిన ఉన్నతాధికారులు
- విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన

నవతెలంగాణ- ఉట్నూర్

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో పదో తరగతి జవాబు పత్రాల మాయంపై సర్వత్రా ఆందోళన నెలకొంది. ఈ సంఘటన ఎలా జరిగింది..? ఆ జవాబు పత్రాల బండిల్ ఎక్కడ పడిపోయింది..? లోపం ఎక్కడుందో తెలుసుకునేందుకు అధికారులు విచారణ జరుపుతున్నారు. ఉట్నూర్‌లో సోమవారం జరిగిన ఈ ఘటన కలకలం రేపుతోంది. తప్పిపోయిన బండిల్‌లో ఎందరు విద్యార్థుల జవాబు పత్రాలు ఉన్నాయో కూడా తెలియని పరిస్థితి. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్, జిల్లా విద్యాశాఖాధికారి టి.ప్రణీత, పోస్టల్‌శాఖ సూపరింటెండెంట్ ఉమామహేశ్వర్‌రావు, డీఎస్పీ నాగేందర్ సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. విద్యాశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు సైతం ఈ ఘటనపై ఆరా తీసినట్టు తెలిసింది.

ఎవరిది నిర్లక్ష్యం..?

ఈ నెల 3నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలి రోజున తెలుగు పరీక్ష ముగియగానే.. పరీక్ష కేంద్రంలోని అధికారులు, ఇన్విజిలేటర్లు జవాబుపత్రాలను బండిల్‌గా తయారు చేసి పోస్టాఫీసు ద్వారా అవి చేరుకోవాల్సిన ప్రాంతాలకు చేరవేస్తుంటారు. ఉట్నూర్‌లో సోమవారం విద్యాధికారులు 11బండిళ్లను చిరునామా రాసి పోస్టల్ శాఖకు అప్పగించారు. అక్కడి సిబ్బంది 11 కట్టలను విభజించి పోస్టాఫీసు నుంచి బస్టాండ్‌కు ఓ ఆటోలో తరలించారు. బస్సులో వేసే క్రమంలో 10 బండిల్స్ మాత్రమే ఉండటంతో పోస్టల్ సిబ్బంది మరో బండిల్ కోసం వెతికారు. ఈ విషయాన్ని రాత్రి వరకు గోప్యంగా ఉంచి వెతికినా ప్రయోజనం కనిపించలేదు. పోస్టల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతోపాటు పోస్టల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన రజిత, నాగరాజును ఆ శాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల జవాబుపత్రాలు మాయం కావడంపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. ఇందులో ఎవరివి ఉన్నాయో తెలియకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఇదే రోజున వికారాబాద్‌లో ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం రాష్ట్రంలో సంచలనంగా మారగా.. ఉట్నూర్‌లో జవాబుపత్రాలు మాయం కావడం చర్చకు దారితీసింది. కీలకమైన ఈ పత్రాలను రక్షణ లేకుండా ఆటోలో తరలించడం.. మార్గమధ్యలో ఎక్కడ పడిపోయాయో కూడా తెలియని పరిస్థితి ఉండటం విమర్శలకు తావిస్తోంది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

టీఎస్ టీడీసీ చైర్మెన్‌గా గెల్లు శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ (తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ -టీఎస్ టీడీసీ) చైర్మెన్‌గా గెల్లు శ్రీనివాస్ యాదవ్ నియమి తులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన ఈ పదవిలో రెండేండ్లపాటు కొన సాగనున్నారు. చైర్మెన్‌కు కార్యాలయం, వాహనం, సిబ్బంది, ఇతర సౌకర్యా లను ఏర్పాటు చేయాలని పర్యాటకశాఖను ఆమె ఆదేశించారు. తనను ఆ పదవిలో నియమించినం దుకు శ్రీనివాస్ యాదవ్... సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఆయన ప్రగతిభవన్‌లో సీఎంను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్.... శ్రీనివాస్ యాదవ్‌ను అభినందించారు.

సత్యాన్వేషణతోనే మానవ జీవితానికి అర్థవంతమైన దారి : సీఎం కేసీఆర్

నవతెలంగాణ- హైదరాబాద్‌బ్యూరో

సత్యాన్వేషణతోనే మానవ జీవితానికి అర్థవంతమైన దారి దొరుకుతుందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. జైన తీర్థంకరుడు వర్థమాన మహావీరుని జయంతి సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అరిషడ్వర్గాలను జయించడం ద్వారానే వర్థమానుడు మహావీరుడిగా కీర్తిని ఆర్జించాడని సీఎం అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సాగిన శాంతియుత పోరాట పంథాలో వర్థమానుని బోధనలు, వారు అనుసరించిన అహింసా మార్గం ఇమిడివున్నాయన్నారు. ఎన్ని ఆటంకాలెదురైనా వర్థమానుని స్ఫూర్తితో ఓర్పు సహనంతో తెలంగాణ రాష్ట్రం తన భవిష్యత్తు విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నదని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

9.5 శాతం మందికి పెద్దాస్పత్రులకు రెఫర్

- ఆరోగ్య మహిళ కార్యక్రమంలో స్క్రీనింగ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వరసగా నాలుగో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 9,806 మందికి పరీక్షలు నిర్వహించారు. గత వారం 7,965 మంది రాగా ఈ వారం రెండు వేల మంది పెరిగారు. కాగా తాజాగా పరీక్షించిన వారిలో 934 మందిని చికిత్స నిమిత్తం పెద్దాస్పత్రులకు రెఫర్ చేశారు. ప్రతి మంగళవారం మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా క్లినిక్‌లను సద్వినియోగం చేసుకోవాలని వైద్యారోగ్యశాఖ కోరింది.

ఎన్‌ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నేతలను వెంటనే విడుదల చేయాలి

- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి డిమాండ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పదవ తరగతి పేపర్ లీకేజ్ నేపథ్యంలో నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నేతలను అరెస్టు చేయడాన్ని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన నేతలను తక్షణమే విడుదల చేయాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనను గాలికొదిలేసి రాజకీయ విధ్వంసంలో మునిగి తేలుతున్నారని ఆరోపించారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజ్ విచారణ కొనసాగుతుండగానే పదవ తరగతి ప్రశ్నాపత్రాలు కూడా లీకేజ్ జరగడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని విమర్శించారు. అటు నిరుద్యోగులు, ఇటు విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలుపుతున్న వారిపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయడం దారుణమన్నారు. పదవతరగతి పేపర్లు లీక్ అవుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదన్నారు. లక్షల మంది విద్యార్థుల, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్‌కు ఒక్క క్షణం కూడా అధికారంలో కొనసాగే అర్హత లేదన్నారు. రాష్ట్రంలో పరీక్షలను రద్దు చేయడం కాదనీ, ఇక కేసీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

దేశ ఎన్నికల ఖర్చు భరించే సొమ్మెక్కడిది?

- సీఎం కేసీఆర్‌కు పొన్నాల లక్ష్మయ్య ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దేశ ఎన్నికల ఖర్చు భరిస్తానంటూ సీఎం కేసీఆర్ అన్నట్టు తెలిసిందని పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. అంత సొమ్మెక్కడి నుంచి వచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2014 ఎన్నికలకు ముందు కేసీఆర్ ఎక్కడ ఉన్నారని చెప్పారు. ఎన్నికల అఫిడవిట్‌లో కేసీఆర్ ఆస్తుల వివరాలు అందరికీ తెలుసన్నారు. 2014 ముందు కేసీఆర్‌కు ఫామ్ హౌస్ ఎందుకు లేదని ప్రశ్నించారు. ప్రతిపక్షాల కూటమికి చైర్మెన్‌ను చేస్తే 2024 ఎన్నికలకు ఖర్చు చేసేటంత డబ్బులు ఎక్కడివన్నారు. దేశంలో కేసీఆర్ అంత అవినీతి పరుడు ఎవరూ లేరని ఆరోపించారు. ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీల్లో 50శాతం కూడా పూర్తి చేయలేదని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి విమర్శించారు. తొమ్మిదేండ్లుగా నోటిఫికేషన్ ఇవ్వకుండా ఇప్పుడు ఆదరా బాదరాగా నోటిఫికేషన్లు ఇస్తే...పేపర్ లీక్ అయిందని విమర్శించారు.

సంపాదకీయం

వైకోమ్ స్ఫూర్తి..

దేశంలోనే ఒక అతి పెద్ద సంఘటిత పోరాటానికి శత సంవత్సరం. సత్యాగ్రహ శతాబ్ది ఉత్సవాల స్వాగతోత్సవం. దేశ స్వాతంత్ర్య పోరాట ఉద్యమాన్ని పునరుజ్జీవనోద్యమాలతో అనుసంధానించే ఒక ముఖ్యమైన ఘట్టానికి తొలిమెట్టు వైకోమ్ సత్యాగ్రహ పోరాటం. ఈ పోరాటమే

ఈ చైతన్యం మరింత స్ఫూర్తిని రగిలించేదిగా ఉండాలి. సత్యాగ్రహం వైకోమ్ ఆలయ ప్రాంగణంలో జరిగినప్పటికీ అన్ని కులాలు, మతాల వారు పాల్గొన్న ఉద్యమం. కుల ఆధారిత నిషేధాలు, వివక్ష, స్వేచ్ఛ నిరాకరణలకు వ్యతిరేక పోరాటానికి నాంది. మతోన్మాదం పెచ్చుమీరి, సంఘ్ పరివార్ శక్తులు దళితులు, గిరిజనులు, మైనారిటీలపై దాడులకు తెగబడుతోన్న వైనం నాటి పరిస్థితికే మాత్రం తీసిపోదు. నేడు ఈ పరిస్థితిని ఎదుర్కోవడమంటే... నాటి వైకోమ్ సత్యాగ్రహ ఉద్యమానికి నిజమైన వారసత్వాన్ని కొనసాగించడమే.

అస్పృశ్యతకు వ్యతిరేకంగా కేరళ సహా దేశంలోని అనేక చోట్ల జరిగిన పోరాటాలకు, రాజకీయ ఉద్యమాలకు ప్రేరణ. నాటి సత్యాగ్రహ స్ఫూర్తి... ఆంగ్లేయులపైనే కాదు, ఆధిపత్యపు అరాచకం మీద కూడా నడిచింది. అంటరానితనం నిర్మూలన కోసం, అట్టడుగు వర్గాలకు గుడి దారులు తెరిపించిన అరుదైన ఉద్యమం ఇది. 'వైకోమ్ సత్యాగ్రహుల పోరాటం, స్వరాజ్య పోరాటానికి ఏమాత్రం తక్కువ కాదు' అని 'యంగ్ ఇండియా' పత్రికలో గాంధీజీ అంటాడు. అన్ని కులాలకూ దేవాలయాల్లో ప్రవేశం కల్పించాలని, వైకోమ్ లోని ఆలయ వీధుల్లో నిషేధాన్ని తొలగించాలని 1924 మార్చి 30 నుంచి, 1925 నవంబర్ 23 వరకు 603 రోజుల పాటు ఈ నిరసన జరిగింది. అస్పృశ్యతకు వ్యతిరేకంగా సాగిన ఈ ఉద్యమం భారత స్వాతంత్ర్య పోరాటంలో ఒక భాగమే. ఆచారాలను, కులతత్వాన్ని తిరస్కరించాలన్న పిలుపు ఈ పోరాటంలో ప్రతిధ్వనించింది.



'తరతరాల బూజుభావాలకి పాతర్లలాంటి ఈ ధర్మశాస్త్రాల్ని / కులం పట్ల పవిత్ర భావాల్ని నూరిపోస్తోన్న ఈ ధర్మశాస్త్రాల్ని / ధర్మశాస్త్రాలకి దాస్యం చేయమని బోధిస్తోన్న ఈ మతాన్ని / పునాదులతో పాటు మూలమట్టంగా నాశనం చేయండి' అంటారు 'సత్యకామ జాబాలి'లో సివి. అణగారిన వర్గాల దేవాలయాల ప్రవేశం కోసం మొదటిసారిగా జరిగిన సంఘటిత ఉద్యమం. నారాయణగురు శిష్యుల్లో ఒకరైన జాతీయ కాంగ్రెస్ నేత టికె మాధవన్ అన్ని కులాలకూ దేవాలయాల్లో ప్రవేశం కల్పించాలంటూ 1918లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దాన్ని ఎవరూ పట్టించుకోక పోవడంతో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ఈ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. గాంధీజీ సైతం తన మద్దతు ప్రకటించారు. అలా మొదలైన వైకోమ్ ఉద్యమంలో అనేక నిమ్నకులాలతో పాటు అగ్రవర్ణంగా పేరొందిన నాయర్లు సైతం పాల్గొన్నారు. ముగ్గురు చొప్పున దేవాలయం వీధుల్లోకి శాంతియుతంగా వెళ్లడం, వారిని అరెస్టు చేయగానే, మరో ముగ్గురు బయల్దేరడం. ఇదే తంతు రోజులపాటు కొనసాగింది. క్రమంగా జైళ్లన్నీ నిండిపోయాయి. భారీ వర్షాలకు సైతం వెనక్కు తగ్గలేదు. నారాయణగురు తన వేలూరు మఠాన్ని సత్యాగ్రహులకు కార్యాలయంగా మార్చారు. 1925 మార్చిలో జైలు నుంచి విడుదలైన గాంధీజీ వైకోమ్ రావడంతో సత్యాగ్రహులకు బరింత బలం చేకూరింది. పునరుజ్జీవనోద్యమ ఆలోచనలు ప్రతివారినీ ప్రభావితం చేసే గొప్ప ప్రవాహంగా ఎదిగాయి. ఉద్యమం తీవ్ర రూపం తీసుకోవడంతో ట్రావెన్‌కోర్ మహారాణి దిగి వచ్చింది. నాలుగింట మూడు ఆలయ దారుల్లో అన్ని కులాల వారికీ అనుమతిచ్చింది. దీనికి గుర్తుగా సత్యాగ్రహ శతాబ్ది ఉత్సవాలు ఏప్రిల్ 1 నుంచి కేరళలో ప్రారంభమయ్యాయి.

కుల ఆధారిత సమాజం సష్టించిన నిషేధాలు, ఆచారాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో కులతత్వం లేని ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రధానమైనది. వైకోమ్ సత్యాగ్రహ ఆందోళనల్లో భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలు... అదే స్థాయిలో చైతన్యాన్ని, స్ఫూర్తిని పొందారు. ఇప్పుడు సత్యాగ్రహ శత జయంతి జరుపుకుంటున్న సమయంలో ఈ చైతన్యం మరింత స్ఫూర్తిని రగిలించేదిగా ఉండాలి. సత్యాగ్రహం వైకోమ్ ఆలయ ప్రాంగణంలో జరిగినప్పటికీ అన్ని కులాలు, మతాల వారు పాల్గొన్న ఉద్యమం. కుల ఆధారిత నిషేధాలు, వివక్ష, స్వేచ్ఛ నిరాకరణలకు వ్యతిరేక పోరాటానికి నాంది. మతోన్మాదం పెచ్చుమీరి, సంఘ్ పరివార్ శక్తులు దళితులు, గిరిజనులు, మైనారిటీలపై దాడులకు తెగబడుతోన్న వైనం నాటి పరిస్థితికే మాత్రం తీసిపోదు. నేడు ఈ పరిస్థితిని ఎదుర్కోవడమంటే... నాటి వైకోమ్ సత్యాగ్రహ ఉద్యమానికి నిజమైన వారసత్వాన్ని కొనసాగించడమే. 'నా పుట్టుక అసహ్యమైనప్పుడు / పరమ అసహ్యమైన పుట్టుక నుండి / కళ్ళు తెరిచిన దేవుళ్ళను కొలుస్తున్న / మీ పుట్టుకనే నేను ఇప్పుడు సవాల్ చేస్తున్నాను' అంటాడో కవి. ఇది నిరంకుశత్వంపై పోరాటం. తనకు జరిగిన అవమానాల వేదన నుంచి రగిలిన చైతన్య స్ఫూర్తితో స్వేచ్ఛా, సమానత్వం కోసం సాగించే సమరం. ఇది మన వారసత్వం.

బీజేపీ విధానాల నుండి విడగొట్టుకోవాలి

తెలంగాణలో ఇది కార్మికవర్గ పోరాటాలు పెరుగుతున్న కాలం. కడుపు మండిన కార్మికులు ఉవ్వెత్తున కదులుతున్న కాలం. ధర్నాలూ, ప్రదర్శనలే కాదు... నిరవధిక సమ్మెల రూపం దాల్చుతున్నాయి. సమరశీల ముట్టడులకు దారి తీస్తున్నాయి. కనీస వేతనాలు, పనిగంటలు తగ్గింపు, ఉద్యోగ భద్రత, హక్కులు, ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం శ్రామికలోకం, కార్మికవర్గం కదం తొక్కుతున్నది. పారిశ్రామిక కార్మికులు, స్కీం వర్కర్లు, ట్రాన్స్‌పోర్టు కార్మికులు పోరుబాట పడుతున్నారు.

అంగన్‌వాడీలు మూడు రోజుల రాష్ట్ర వ్యాపిత సమ్మెకు పిలుపునిచ్చారు. సీఐటీయూ అనుబంధ సంఘమే అయినా, యూనియన్ల గీతలు దాటి, అన్ని యూనియన్ల సభ్యులు ఉవ్వెత్తున కదలి వచ్చారు. 30జిల్లాలలో సమ్మె అత్యంత జయప్రదంగా జరిగింది. గత అక్టోబరు, నవంబరు మాసాలలో అనేక జిల్లాలలో వేలాది మంది ఆశాలు సామూహిక పాద యాత్రలు చేశారు. గత కొన్నేండ్లుగా యూనియన్లతో మాట్లాడటానికే నిరాకరిస్తున్న అధికారులు, ఆశాలలో వస్తున్న కదలికతో వారూ దిగిరాక తప్పలేదు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల పీఆర్‌సీ ప్రకారం వీరికి కూడా 30శాతం పెంచి


ఎస్. వీరయ్య

చెల్లించాలని జారీ చేసిన ఆదేశాల కాపీని, యూనియన్ నాయకత్వానికి స్వయంగా ఉన్నతాధికారులు అందజేశారు. రాష్ట్రంలో 17,606మంది ఐకేపీ, వీవోఏలు మార్చి 16 నుంచి 18వరకు సమ్మె చేశారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు ఆన్‌లైన్ పనులు నిలిపివేశారు. పోరాటం తీవ్రతరం చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర నాయకత్వ బృందం 17రోజుల పాదయాత్ర చేసింది. ఆరువేల మంది హైదరాబాద్‌లో ధర్నా చేశారు. 23 వేలమంది విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 80రోజులు రాష్ట్ర వ్యాపిత సమ్మె చేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి చేసిన వాగ్దానం మేరకు పేస్కేల్స్ అమలు చేయాలనీ, వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రమంత్రి కేటీఆర్ హామీ మేరకు పోరాటం విరమించారు. సింగరేణి కాలరీస్‌లో 10వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు 14రోజుల పాటు సమ్మె చేసారు. కుదిరిన ఒప్పందం మేరకు సమ్మె విరమించారు. 24సంఘాలతో విద్యుత్తు రంగంలో ఐక్య కార్యాచరణ కమిటీ ఏర్పడింది. ఆర్టిజన్లు, రెగ్యులర్ ఉద్యోగులు 51,157మంది ఉద్యమ బాటపట్టారు. మార్చి 24న వేలాది మంది విద్యుత్‌సౌధను ముట్టడించారు. కనీస వేతనాలు, రోజుకు 7గంటలు, వారానికి 5రోజుల పని కోసం రాష్ట్ర వ్యాపితంగా పారిశ్రామిక కార్మికులు పెద్దయెత్తున క్యాంపెయిన్ సాగించారు. ధర్నాలలో విస్తృతంగా కదిలారు. ఆందోళనలు కొనసాగుతున్నాయి. జనవరిలో ట్రాన్స్‌పోర్ట్ రంగం నాయకత్వం 10రోజుల జీపుయాత్రలో వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు. ప్రభుత్వాల విధానాల పట్ల తీవ్ర ఆగ్రహం ప్రదర్శించారు. ఏండ్ల తరబడి చాకిరీ చేస్తున్న పశుమిత్రలు సంఘటితమవుతున్నారు. ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం రాష్ట్రంలో 50 కేంద్రాల్లో వేలాది మంది అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కూలీలు ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని పోరాడుతున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కార్మికవర్గంలో ఇంత విస్తృతమైన కదలిక గతంలో ఎన్నడూలేదు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు పట్టుదలతో పోరాడుతున్నారు. క్రమంగా కసి పెరుగుతున్నది. కొన్ని రంగాలలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినప్పటికీ కార్మికులు పోరాటాలలోకి వచ్చేదాకా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నది. కార్మికుల ఆగ్రహం రాష్ట్ర ప్రభుత్వం మీదకు మరలుతున్నది.

ముద్దాయి మోడీ సర్కారే!

నిజానికి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ బాధ్యత వహించాలి. సరళీకృత ఆర్థిక విధానాలు అమలు చేయడం, యూనియన్ల పట్ల శత్రుపూరితంగా వ్యవహరించడం, స్థూలంగా రెండు ప్రభుత్వాలూ అనుసరిస్తున్నవే. కానీ మౌలికంగా కేంద్రం మరింత ప్రమాదకర విధానాలు అమలు చేస్తున్నది. పరిశ్రమల నుంచి కొనుగోలు చేసిన పౌష్టికాహారం సరఫరా చేయాలనీ, ఇప్పుడున్న అంగన్‌వాడీ వ్యవస్థను వదలించుకోవాలని కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. సంక్షేమ పథకాలకు తిలోదకాలిచ్చి, స్కీం వర్కర్ల వ్యవస్థకు చరమగీతం పాడాలని చూస్తున్నది. ఈ మేరకు గత కేంద్ర బడ్జెట్‌లో కూడా నిధులు కోత పెట్టింది. విద్యుత్తు సవరణ బిల్లుకు చట్ట రూపం ఇచ్చేందుకు కేంద్రంలో బీజేపీ సర్కారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఇదే జరిగితే ప్రభుత్వ రంగంలో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ సంస్థలు బతికి బట్టకట్టజాలవు. ఇది విద్యుత్తు ఉద్యోగులకే కాదు.... రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు హానికరం. రైతులకు ఇస్తున్న ఉచిత విద్యుత్తూ ప్రమాదంలో పడుతుంది. రాష్ట్రంలో కనీస వేతనాల కోసం, పనిగంటల తగ్గింపు కోసం కార్మికులు పోరాడుతుండగా, కేంద్రం కార్మిక చట్టాలనే రద్దు చేసింది. కోరలు పీకేసి, నాలుగు కోడ్స్ రూపంలో తెచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఫ్లోర్ లెవెల్ మినిమమ్ వేజ్ పేరుతో రోజుకు రూ.178లుగా నిర్ణయించి ఆదేశాలు జారీ చేసింది. యాజమాన్యాల చేతిలో ఇది ఆయుధంగా తయారైంది. సంక్షేమానికి తిలోదకాలిస్తున్నది. సబ్సిడీలకు 'ఉచితాలని' పెరుపెట్టి, వాటిని రద్దు చేయాలని బీజేపీ నాయకులు కోర్టుకు పోయారు. కేంద్ర ప్రభుత్వం కూడా దానిని సమర్థించింది. 2022 డిసెంబర్ 31 లోపు దేశంలో అందరికీ సొంత ఇల్లు ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేసిన ప్రధాని మోడీ, ఆ విషయం వదిలేసి, తన నివాసం మాత్రం విలాసవంతంగా నిర్మించుకుంటున్నారు. ప్రయివేటీకరణ విధానాలు దుందుడుకుగా అమలు చేస్తున్నది కేంద్రం.

సాధారణ ప్రజలమీద భారాలు మోపుతూ అంబానీలు, ఆదానీలు, ఇతర కార్పొరేట్ సంస్థల కొమ్ముకాస్తున్నది. బడాబాబుల ప్రయోజనాలకే బాసటగా నిలిచింది. కార్మికుల మౌలిక హక్కులకే ముప్పు తెస్తున్నది. కేంద్ర ప్రభుత్వ విధానాలే కీలకమైనా, రాష్ట్ర పాలకులు అనుసరించిన అప్రజాస్వామిక విధానాలతో కార్మికవర్గం రాష్ట్ర పాలకుల మీద ఆగ్రహంగా ఉన్నది.

తెలంగాణ కోసం ఉద్యమానికి నాయకత్వం వహించినవారే ఇప్పుడు అధికారంలో ఉన్నారు. కానీ ఉద్యమాల పట్ల అప్రజాస్వామికంగా వ్యవహరించారు. కనీసం యూనియన్ల నాయకుల నుంచి వినతిపత్రాలు స్వీకరించేందుకు కూడా కొన్ని సంవత్సరాల పాటు సిద్ధపడలేదు. ధర్నాలు, ప్రదర్శనల మీద ఆంక్షలు విధించారు. సమ్మె పోరాటాల మీద కక్షపూరితంగా వ్యహరించారు. 56 రోజుల పాటు సాగిన ఆర్టీసీ కార్మికుల రాష్ట్ర వ్యాపిత సమ్మె పట్ల అణచివేత ధోరణి ప్రదర్శించారు. ఇప్పటికీ ఆర్టీసీలో కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా, యూనియన్ల కార్యకలాపాల పట్ల ఆంక్షలు కొనసాగుతున్నాయి. స్కీం వర్కర్లలో యూనియన్లను చీల్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం ఉన్న రంగాలన్నింటిలోనూ ఇదే ధోరణి. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల నాయకులలో కొందరిని వాడుకున్నది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల్లో కూడా అసంతృప్తి పెరుగుతున్నది. ఈ పరిణామాల పర్యవసానాలు రాష్ట్ర పాలకులు గ్రహించకపోతే రాజకీయంగా వారు నష్టపోవడమే కాదు... తెలంగాణ ప్రజల ప్రయోజనాలకూ, ప్రజాస్వామ్యానికీ, ప్రజల మధ్య మత సామరస్యానికే ముప్పు ఏర్పడుతుంది.

వనరులన్నీ కేంద్రం గుప్పెట్లో పెట్టుకుని, తనతో విభేదించే రాష్ట్ర ప్రభుత్వాల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నది. ఒకే భాష, ఒకే ప్రజ, ఒకే ఎన్నికల పేరుతో కేంద్రం పట్టు బిగిస్తున్నది. ఒకే మతం, ఒకే పార్టీ, ఒకే నాయకుడు అనే వైపు దేశాన్ని నెట్టే ప్రయత్నం చేస్తున్నది.



వనరులన్నీ కేంద్రం గుప్పెట్లో పెట్టుకుని, తనతో విభేదించే రాష్ట్ర ప్రభుత్వాల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నది. ఒకే భాష, ఒకే ప్రజ, ఒకే ఎన్నికల పేరుతో కేంద్రం పట్టు బిగిస్తున్నది. ఒకే మతం, ఒకే పార్టీ, ఒకే నాయకుడు అనే వైపు దేశాన్ని నెట్టే ప్రయత్నం చేస్తున్నది. ప్రాంతీయ పార్టీల అస్తిత్వాన్నే ప్రశ్నిస్తున్నది. ఇంతదాకా వచ్చిన తర్వాత గానీ రాష్ట్ర పాలకులు బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ ప్రమాదాన్ని గుర్తించలేదు.

ప్రాంతీయ పార్టీల అస్తిత్వాన్నే ప్రశ్నిస్తున్నది. ఇంతదాకా వచ్చిన తర్వాత గానీ రాష్ట్ర పాలకులు బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ ప్రమాదాన్ని గుర్తించలేదు. కార్మికులలో పెరుగుతున్న అసంతృప్తిని రాజకీయంగా తనకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తున్నది. బీజేపీ. మరోవైపు ఐక్య పోరాటాలు పెరగకుండా చూడటం కోసం మతం పేరుతో విద్వేషాలు పెంచుతున్నది. దీనికోసం సోషల్ మీడియానూ, మీడియానూ, పండుగలనూ, ఆలయాలనూ సాధనాలుగా వాడుకుం టున్నది. దేవుడిని, మతాన్నీ తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నది. ఈ పరిస్థితులను అర్థం చేసుకుని రాష్ట్ర పాలకులు, బీఆర్ఎస్ నేతలూ వ్యవహరించాలి. ఉద్యమాల పట్ల వారి వైఖరి మారాలి. ఆలస్యంగానైనా కేంద్రంతో రాష్ట్రాల హక్కుల కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలని నిర్ణయించుకోవడం ఆహ్వానించదగిన పరిణామం. రాజకీయంగా బీజేపీ-ఆర్ఎస్ఎస్ విధానాల మీద రాజీలేని పోరాటానికి పూనుకోవడం మంచి విషయం. కానీ ఇవి మాత్రమే చాలవు. వారి మోసపూరిత ఎత్తుగడలు కార్మికవర్గాన్నీ, ఇతర ప్రజలను ప్రభావితం చేయకుండా చూసుకోవాలి. కార్మికవర్గం పట్ల, ఇతర పేదల పట్ల సానుకూల ధోరణి ప్రదర్శించాలి. కార్మికవర్గం కూడా ఈ సంక్లిష్ట పరిస్థితులలో మెలకువగా వ్యవహరించాలి. శ్రామికుల ఐక్యతను కాపాడుకోవాలి. మతం పేరుతో విభజించే వ్యూహాలు చిత్తుచేయాలి. సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేయాలి. అదే సమయంలో తెలంగాణలో బీజేపీ-ఆర్ఎస్ఎస్‌ల రాజకీయ ఎత్తుగడల్ని తిప్పికొట్టాలి. బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేకుండా చేయడంలో కార్మికవర్గం అగ్రభాగాన ఉండాలి. అంతేకాదు... కార్మికవర్గ ప్రయోజనాల కోసమే పనిచేస్తున్న ఎర్రజెండా రాజకీయాలను, ఎర్రజెండా పార్టీలను బలోపేతం చేసుకోవాలి. తమకంటూ ఒక బలమైన రాజకీయ ఆయుధం లేకుండా విముక్తి సాధ్యంకాదు. అది ఎర్రజెండా వెలుగులోనే సాధ్యం.

టెక్నాలజీ పోరులో చైనాతో గొంతు కలిపిన భారత్!

చైనా మీద అమెరికా ప్రారంభించిన టెక్నాలజీ పోరు మరింత తీవ్రం అవుతున్నది. చైనాతో సహ ఇతర దేశాలను దెబ్బతీసేందుకు అమెరికా పూనుకోవటంతో ఈ రంగంలో ముందున్న దేశాలు తమవైన జాగ్రత్తలు తీసుకుం టున్నాయి. మన దేశంలో సెమి కండక్టర్లు లేదా చిప్స్ తయారీకి మద్దతు ఇస్తామని అమెరికా చెప్పినప్పటికీ దాని చర్యలు అనుమానాస్పదంగా ఉండటంతో మన దేశం కూడా ప్రపంచ వాణిజ్య సంస్థలో అభ్యంతరం తెలిపింది. గతేడాది అక్టోబరులో అమెరికా వాణిజ్యశాఖ చైనాకు చిప్స్, సాంకేతిక పరిజ్ఞానం, చిప్స్‌ను తయారు చేసే యంత్రాలను ఎగుమతి చేయకుండా ఆంక్షలు విధించింది. అంతటితో ఆగితే అదొక దారి, ఇతర దేశాలు కూడా అలాగే ఉండాలని లేకుంటే తమ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని బెదిరించింది. ఈ ఆంక్షలు తమ న్యాయమైన హక్కులకు, ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నట్లు డిసెంబరు నెలలో ప్రపంచవాణిజ్య సంస్థలో చైనా కేసు దాఖలు చేసింది. ప్రస్తుతం అప్పీళ్ల కమిటీ ఏర్పాటుపై వివిధ దేశాల మధ్య ఏకీభావం కుదరకపోవటంతో అది పని చేయటం లేదు.అందువలన చట్టపరంగా జరిగేదేమీ ఉండదు. కమిటీ పునరుద్ధరణ జరిగిన తరువాతనే దాని మీద విచారణ జరుగుతుంది.


ఎం. కోటేశ్వరరావు

చైనా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకొనే ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై 2018లో డోనాల్డ్ ట్రంప్ సర్కార్ విధించిన పన్నులు న్యాయసమ్మతం కాదని 2022 డిసెంబరు తొమ్మిదిన ప్రపంచ వాణిజ్య సంస్థ తీర్పు చెప్పింది. ఈ తీర్పు తరువాతనే చిప్స్ నిషేధంపై చైనా ఫిర్యాదు దాఖలు చేసింది. దీని మీద అమెరికా ప్రతినిధి మాట్లాడుతూ తమ ప్రభుత్వం చిప్స్ మీద విధించిన ఆంక్షలు తమ జాతీయ భద్రతకు చెందిన అంశాలని చైనాకు ముందే తెలిపామని, ఇలాంటి అంశాలపై తీర్పు చెప్పేందుకు ప్రపంచ వాణిజ్య సంస్థ సరైన వేదిక కాదని అన్నాడు. ఇంతకు ముందు చిప్స్‌ను, వాటిని తయారు చేసే యంత్రాలపై ఎలాంటి ఆంక్షలు లేవు. ఎన్నడూ జాతీయ భద్రత గురించి అమెరికా, మరొక దేశం ఎన్నడూ ప్రస్తావించలేదు. షీ జింపింగ్ అధికారానికి వచ్చిన తరువాత పశ్చిమ దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని, అలాంటి వాటి మీద ఎక్కువగా పరిశోధనలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది, దాని ఫలితాలు కూడా కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రంప్ ఆంక్షలకు పూనుకున్నాడు. చైనా హువెయి టెలికాం కంపెనీని అడ్డుకోవటంతో అమెరికా అసలు రంగు వెల్లడైంది.చైనాపై సాంకేతిక పోరులో కలసి రావాలని జపాన్, నెదర్లాండ్స్‌ను కూడా అమెరికా కోరింది. చివరకు చైనాలో ఉన్న కంపెనీలకు సేవలందించే సిబ్బందిని కూడా అమెరికా కంపెనీలు తగ్గించాయి. ఎవరైనా చైనా కంపెనీల్లో పని చేసేందుకు వెళ్తే ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని కూడా ఆంక్షలు విధించింది.

ప్రపంచ చిప్ మార్కెట్‌లో ఆధిపత్యం కోసం అమెరికా పూనుకుంది. అందుకోసం 280 బిలియన్ డాలర్ల పథకాన్ని రచించింది. అమెరికా సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందే చిప్స్‌ను అనుమతి లేకుండా ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకు అవకాశం లేదు. ఈ నిబంధన ప్రస్తుతానికి చైనాను దెబ్బతీసేందుకు ఉద్దేశించినప్పటికీ తన దారికి రాని ఏదేశం మీదనైనా ఆ నిబంధనను రుద్దే అవకాశం ఉంది. గతంలో విదేశీ ఉత్పత్తుల నిబంధనల పేరుతో చైనా కంపెనీ హువెయి టెలికాం ఉత్పత్తులను అమెరికాకు దిగుమతి చేసుకోవటాన్ని నిషేధించింది. రష్యాకు చిప్స్ ఎగుమతి నిలిపివేసింది. ఇది మన దేశ ప్రయోజనాలకు కూడా భంగకరమే అని గుర్తించిన మన ప్రభుత్వం ప్రపంచ వాణిజ్య సంస్థ ఏర్పాటు చేసిన అమెరికా వాణిజ్య విధాన సమీక్షా సమావేశంలో అభ్యంతరాన్ని నమోదు చేసింది. అమెరికా కోసం ఉత్పత్తి చేసే సెమికండక్టర్లకు తోడ్పడే ప్రోత్సాహకాల పేరుతో అమెరికా రూపొందించిన ఒక చట్టం ప్రకారం ఇవ్వనున్న రాయితీలు ప్రపంచమంతటా మరింత పోటీని పెంచుతాయని, నష్టాన్ని కలిగిస్తాయని ఈ రంగంలో ఉత్పత్తిదారులు ప్రత్యేకించి వర్ధమాన దేశాలలో వారికి సమాన అవకాశాలు కలిగించేందుకు ప్రతి పాదన లేమిటని మన దేశం ప్రశ్నించింది. వివిధ సందర్భాలలో ఇతర దేశాల సబ్సిడీ విధానాలను నిరంతరం ప్రశ్నిస్తున్న అమెరికా తన వైఖరిని మార్చుకుండా అంటూ మన దేశ వాదనకు మద్దతుగా చైనా కూడా గొంతు కలిపింది. తమ దేశం రూపొందించుకున్న చట్టం, ప్రపంచ వాణిజ్య సంస్థకు లోబడే సబ్సిడీలు ఇస్తున్నట్లు అమెరికా సమర్థించుకుంది.

ఆధునిక సాంకేతికరంగంలో స్వయం సమృద్ధి సాధించకపోతే ఎప్పటికైనా పశ్చిమ దేశాల నుంచి సవాలు ఎదురవుతుందని గమనించిన చైనా 2015లో చిప్స్ రూపకల్పన, ఉత్పత్తికి పూనుకుంది. అంతకు ఏడాది ముందే 21బిలియన్లు, 2019లో 35బి.డాలర్లు నిధులు కేటాయించింది, 2020 నాటికి ఈ మొత్తం 150 బి.డాలర్లని పశ్చిమ దేశాలు అంచనా వేశాయి. ఎక్కువ భాగం పరిశోధనకే వెచ్చించారు. తాజా పరిణామాలతో మరింతగా బడ్జెట్‌ను పెంచేందుకు పూనుకుంది.



అనేక దేశాలు అమెరికా పోకడలను గమనించి తాము కూడా రక్షణ చర్యలు తీసుకుంటున్నాయి. తమ దేశంలో చిప్స్ ఉత్పత్తిదారులకు పన్నుల రాయితీ ఇవ్వాలని దక్షిణ కొరియా నిర్ణయించింది. దానికి గాను కొరియా చిప్స్ చట్టాన్ని తెచ్చింది. రక్షణాత్మక చర్యల వలన తమ కంపెనీలకు అమెరికా నుంచి నిధులు రావటం కష్టమని మంత్రి ప్రకటించాడు. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి రాయితీ వర్తిస్తుంది. గతంలో తగ్గింపు ఎనిమిది శాతం ఉన్నదానిని ఇప్పుడు 15శాతానికి పెంచారు. వచ్చే ఇరవై సంవత్సరాల్లో 230 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టనున్నట్లు శాంసంగ్ ప్రకటించింది. ఐరోపా కమిషన్ కూడా అమెరికా మాదిరే 2022 చిప్స్ చట్టాన్ని చేసింది. ప్రస్తుతం ప్రపంచ మార్కెట్లో పదిశాతంగా ఉన్న ఐరోపా వాటాను 2030 నాటికి కనీసం ఇరవై శాతానికి పెంచేందుకు దాన్ని తెచ్చారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఐరోపాలోనే చిప్స్ ఉత్పత్తి చేయటం వాటికి ప్రోత్సాహకాల చుట్టూ దానిలో నిబంధనలు ఉన్నాయి. ఇందుకోసం 2030 నాటికి 17బిలియన్ డాలర్లను సబ్సిడీగా ఇవ్వాలని ప్రతిపాదించారు.

డిజిటలైజేషన్ వంటి ఆధునిక ఉత్పత్తుల నుంచి మిలిటరీ పరికరాల వరకు చిప్స్ ప్రాణవాయువు వంటివి. అందువలన చైనాకు దాన్ని నిలిపివేస్తే తమ దారికి వస్తుందని అమెరికా, ఐరోపా ధనిక దేశాలు కూడా భావిస్తున్నాయి. పశ్చిమ దేశాల కంపెనీలకు ఫౌండ్రిగా పని చేసేందుకు ఇంకే మాత్రం చైనా సిద్ధంగా లేదని స్వంతంగా రూపొందించేందుకు పూనుకుందని ఐరోపా ఐడిసి పరిశోధనా డైరెక్టర్ ఆండ్రూ బస్ వంటి వారు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రపంచంలో ఆధునిక చిప్స్ తయారీలో తైవాన్‌లోని టిఎస్ఎంసి కంపెనీ 80శాతం వాటాను కలిగి ఉంది. చైనా బలవంతంగా దాన్ని విలీనం చేసుకొనేందుకు పూనుకుంటే చైనాకు దక్కకుండా అక్కడి చిప్స్ పరిశ్రమలను ధ్వంసం చేస్తామని అమెరికా ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా ఒక్క చిప్స్ రంగాన్నే కాదు విద్యుత్ వాహనాలకు సైతం భారీ ఎత్తున సబ్సిడీలు ఇచ్చేందుకు పూనుకుంది. చైనాపై అమెరికా జరుపుతున్న సాంకేతిక దాడిలో తాత్కాలికంగానైనా పొగపెట్టే నాలుగు అంశాలున్నాయి. 1.ఆధునిక కృత్రిమమేధ చిప్స్‌ను చైనాకు చేరకుండా అడ్డుకోవటం, 2. అమెరికాలో రూపొందించిన చిప్ రూపకల్పన సాఫ్ట్‌వేర్‌ను చైనాకు అందకుండా చూడటం, 3.చిప్స్‌ను తయా రు చేసేయంత్రాలు చైనాకు చేరకుండా చేయటం, 4. చైనా చిప్స్ తయారీకి అమెరికాలో రూపొందిన విడి భాగాలు అందకుండా చూడటం. ప్రపంచం లోని ఇతర అమెరికా మిత్ర దేశాల నుంచి కూడా ఇదే విధంగా అడ్డుకోవటం ప్రస్తుతం బైడెన్ పనిగా ఉంది. పౌర అవసరా లకు ఉపయోగపడే వాటిని కూడా చైనా మిలిటరీకి వాడుతున్నదనే ప్రచారం మరోవైపు చేస్తున్నారు.

ప్రస్తుతం ప్రపంచ చిప్స్ మార్కెట్ విలువ 2022లో 574 బి.డాలర్లకు చేరింది. ప్రపంచంలో ఇతర రంగాలన్నీ మందగించినప్పటికీ చిప్స్ మార్కెట్ పెరగటం వాటి అవసరాన్ని వెల్లడిస్తున్నది. ఈ మొత్తంలో చైనా ఒక్కటే 180 బి.డాలర్ల మేరకు కొనుగోలు చేస్తున్నది, 2021తో పోలిస్తే 6.2శాతం తగ్గినప్పటికీ ఇంత వాటా కలిగి ఉంది కనుకనే దాన్ని ఉక్కిరి బిక్కిరి చేసి దెబ్బతీయాలని అమెరికా కూటమి చూస్తున్నది. 1990లో ప్రపంచ చిప్స్ రంగంలో అమెరికా వాటా 37శాతంగా ఉన్నది 2021 నాటికి 12కు పడిపోయింది. అప్పటికీ ఇప్పటికీ వాటి ప్రాధాన్యత ఎంతో పెరిగింది కనుకనే తిరిగి పూర్వపు స్థితికి చేరాలని, తద్వారా ప్రపంచ మార్కెట్‌ను శాసించాలని అమెరికా కలలు కంటున్నది. ఇటీవలి కాలంలో చైనా ఈ రంగంలో పురోగమించినప్పటికీ ఆధునిక చిప్స్ కోసం ఇతర దేశాల మీద ఆధారపడే స్థితిలోనే ఉంది. కొన్ని ఆధునిక ఉత్పత్తులు జపాన్, నెదర్లాండ్స్, అమెరికాలోని కొన్ని కంపెనీల చేతుల్లో ఉన్నాయి.

ఆధునిక సాంకేతికరంగంలో స్వయం సమృద్ధి సాధించకపోతే ఎప్పటికైనా పశ్చిమ దేశాల నుంచి సవాలు ఎదురవుతుందని గమనించిన చైనా 2015లో చిప్స్ రూపకల్పన, ఉత్పత్తికి పూనుకుంది. అంతకు ఏడాది ముందే 21బిలియన్లు, 2019లో 35బి.డాలర్లు నిధులు కేటాయించింది, 2020 నాటికి ఈ మొత్తం 150 బి.డాలర్లని పశ్చిమ దేశాలు అంచనా వేశాయి. ఎక్కువ భాగం పరిశోధనకే వెచ్చించారు. తాజా పరిణామాలతో మరింతగా బడ్జెట్‌ను పెంచేందుకు పూనుకుంది. స్థానిక పరిశ్రమలకు 143 బి.డాలర్ల మేర సబ్సిడీలు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించినట్లు డిసెంబరులో వార్తలు వచ్చాయి. తాజా వార్తల ప్రకారం చైనాను అడ్డుకొనేందుకు అమెరికా, జపాన్, ఐరోపా దేశాలు ఒక్కటిగా ముందుకు పోవాలని నిర్ణయించాయి. ఇరవై మూడు రకాల ఉత్పత్తులను చైనాకు విక్రయించకూడదని జపాన్ శుక్రవారం నాడు ప్రకటించింది. మిలిటరీ అవసరాలకు వాడకుండా చూసేందుకే ఈ పని చేసినట్లు చెప్పకుంది. అమెరికా ప్రారంభించిన ఈ పోరుతో వినియోగదారులకు ఉపయోగం లేకపోగా భారం పడుతుందని తైవాన్ కంపెనీ ప్రతినిధి హెచ్చరించాడు. అక్కడ ఉత్పత్తి ఖర్చు ఎక్కువ గనుక ధరలు పెరుగుతాయన్నాడు. కనీసం 40శాతం ధరలు పెరగవచ్చని కొన్ని కంపెనీల ప్రతినిధులు చెప్పారు. ప్రస్తుతం ఐఫోన్ 14ప్లస్ ధర ఉత్పత్తి ఖర్చు 527 డాలర్లు కాగా దానిలో 54శాతం చిప్స్‌కే చెల్లించాల్సి ఉంది.దీనిలో 5జి మోడెం ధర 47 డాలర్లు కాగా, 618 డాలర్ల శాంసంగ్ 22 ప్లస్‌లో మోడెం ధర 193, గూగుల్ పిక్సెల్ 441 డాలర్లలో మోడెం ధర 69 డాలర్లు ఉంది. అమెరికా చిప్స్‌ను వాడితే ఐఫోన్ ధర మరో వంద డాలర్లు పెరగవచ్చని అంచనా. పశ్చిమ దేశాలు ప్రారంభించిన ఈ పోరు ఎటుదారి తీస్తోందో అని ప్రపంచం ఎదురు చూస్తోంది!

సెల్: 8331013288

మెయిల్ @ నవతెలంగాణ

'కూలి'పోతున్నారు...

ప్రస్తుత కాలంలో వరినాట్లు, మిరుప తోటలు వివిధ పంటలకు సంబంధించిన వ్యవసాయ పనులకు సమయం ఆసన్నమైంది. ఈ కాలంలో రెక్కడితే కానీ డొక్కాడని జీవితాలను గడుపుతూ నిరుపేద ప్రజలు తమ గ్రామాల్లోని వ్యవసాయ పనులకు వెళ్తుంటారు. బతుకుదెరువు కోసం ఎక్కువ కూలీ డబ్బులకు ఆశపడి తమ చుట్టుపక్కల గ్రామాలకు ఆటోలు, టాటాఏసీలు, టాటా మ్యాజిక్ మొదలయిన వాహనాలలో కూలీ నిమిత్తం వెళ్తున్నారు. కొన్ని సార్లు మండలాలను సైతం దాటి 50 నుంచి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు కూలీకి వెళ్తున్నారు. ఈ తరుణంలో వాళ్లు ఏర్పాటు చేసుకున్న వాహనాలలో లెక్కకుమించి మందితో ప్రధాన రహదారుల వెంట ప్రయాణం చేస్తున్నారు. గతేడాది హన్మకొండ జిల్లా శాయంపేట మండలం మాందారిపేట గుట్ట వద్ద మూల మలుపుల వద్ద కూలీలతో వెళ్తూ ఉన్న ఆటో ట్రాలీ లారీ ఢీ కొట్టడంతో నలుగురు కూలీలు అక్కడే మరణించారు. అనేక మంది కూలీలు కాలు, చేతులు విరిగి ఆస్పత్రిలో చికిత్స పొందారు. ఈ సంఘటన అందరినీ కలచి వేసింది. తాజాగా వారం క్రితం పరకాల ప్రధాన రహదారి చలివాగు వద్ద కూలీలతో వెళ్తున్న ఆటోను వెనక నుండి వేగంగా వస్తున్న కార్ ఢీ కొనడంతో ఇద్దరు కూలీలు చనిపోయారు. మిగతా వారికి కాళ్ళు చేతులు విరిగి ఆసుపత్రులలో చికిత్స పొందుతూ ఉన్నారు. ముఖ్యంగా ఉదయం 7గంటల సమయంలో మధ్యాహ్నం ఒంటి గంటకి, సాయంత్రం 5 నుండి 6 గంటల వేళలో ఈ వ్యవసాయ కూలీల వాహనాల రద్దీ పలు గ్రామాల్లో జోరుగా కనిపిస్తుంది. ఎలాంటి భయం లేకుండా లెక్కకుమించిన కూలీలతో వాహనాలలో ప్రయాణం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాలు జరిగి నిరుపేద కూలీల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఈ పరిస్థితికి సంబంధిత వాహనాదారులకు అడ్డుకట్టవేసేలా అధికారులు చర్యలు చేపట్టాలి. వాహనాలలో తగిన మోతాదు కూడిన మందితో ప్రయాణాలు చేసేలా డ్రైవర్లకి నిబంధనలు విధించాలి. అలాగే వాహనాలకు సంబంధించిన కండీషన్, వివిధ ధృవపత్రాలను పూర్తి స్థాయిలో సంక్రమంగా ఉండేలా తనిఖీలు చేయాలి. అదే విధంగా రద్దీ ఎక్కువగా ఉన్న సమయాలలో ప్రధాన రహదారుల వెంట ప్రయాణిస్తున్న భారీ వాహనాల విషయంలో సమయానుకూలమైన ఆంక్షలు విధించేలా చర్యలు చేపట్టాలి. రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించాలి. మూల మలుపుల వద్ద హెచ్చరిలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలి. ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

- కామిడి సతీష్ రెడ్డి 9848445134

మూసీనది ప్రక్షాళన జరిగేనా?

ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో పరవళ్ల తొక్కి పచ్చని పంటలతో, జలచరాలతో, స్వచ్ఛమైన గాలి, వాతావరణంలో కళకళలాడిన మూసీ నది పరివాహక ప్రాంతాలు నేడు శవాకారాలు అవుతున్నాయి. ఆనాడు ఈ నీటితో చక్కటి పాడి పంటలతో పాటు అందులో సమృద్ధిగా విలసిల్లాయి. అయితే అది గతం. ప్రస్తుతం దీని పరీవాహక గ్రామాల్లో ఇప్పుడు ముక్కుపుటాలదిరే దుర్గంధం దుర్వాసనలు. గతంలో పంట పొలాలకు నెలవుగా ఉన్న ఈ ప్రాంతాల్లో నేడు కాలుష్యపు నీటి కారణంగా వరి పంట దిగుబడి తగ్గిపోయింది. ఆ పండిన పంట సైతం రంగు మారి, తాలు (ఊక) రూపంలో బరువు తక్కువగా పండుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ పండించిన వరి పంటకు సైతం సరైన గిట్టుబాటు ధర లభించడం లేదు. ఈ కారణంగా ఇక్కడ బడా భూస్వాములంతా పశుగ్రాసం కోసం వినియోగించే పచ్చిగడ్డి సాగుకు, గడ్డి వ్యాపారులకు అప్పగించి సాగు చేయిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులు మాత్రం తమ పొలాల్లో వరి పండించుకుని అదే ఆహారంగా తింటున్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ఉద్భవించిన మూసీ రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ మహానగరం మీదుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మేడిపల్లి, ఘట్కేసర్ మండలాల్లోని పీర్జాదిగూడ, పర్వతాపూర్, కాచివానిసింగారం, ప్రతాపసింగారం, కొర్రెముల, వెంకటపూర్ ఎదులాబాద్ తదితర ప్రాంతాల గుండా ప్రవహిస్తూ యాదాద్రి, నల్గొండ జిల్లాల మీదుగా కృష్ణానదిలో విలీనమవుతోంది. హైదరాబాద్ నగరం చుట్టూ వందలాది కెమికల్ కంపెనీలు నెలకొనడం, వ్యర్థాలన్నీ కాలువలు, పైప్ లైన్లు, మరి కొన్ని ట్యాంకర్ల ద్వారా వాటి నుంచి వెలువడతున్న విషపూరిత రసాయనాలు మూసీలోకి నేరుగా కలిపేస్తుండడంతో దాని పరీవాహక ప్రాంతాల ప్రజల జీవనం, ఆరోగ్యం ప్రమాదంలోకి నెట్టబడుతోంది. ఈ విష రసాయనాలు, ఇతర వ్యర్థాలతో మూసీనది కూపంగా, విషపూరితంగా మురికిగా మారుతుండడంతో పరీవాహక గ్రామాల ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర దుష్ప్రభావం చూపుతోందని పర్యావరణ వేత్తలు, పరిశోధకులు, వైద్య నిపుణులు చెబుతున్నారు. పెరుగుతున్న కాలుష్యంతో ఇక్కడి ప్రజల్లో రోగ నిరోధక శక్తి తగ్గిపోతోందని, చర్మ శ్వాసకోశ తదితర వ్యాధులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూసీ నీటిలో మూడు తుల్యమైన పలు రకాల రసాయన పదార్థాలు ఉన్నట్టు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఆరోగ్యానికి హాని కలిగించే విష రసాయనాల వల్ల జ్ఞాపకశక్తి సైతం తగ్గిపోతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు యుద్ధ ప్రాతిపదికన నడుం బిగిస్తేనే రాబోయే తరాలకు మేలు చేసినవారవుతారు. లేదంటే భవిష్యత్తు తరాలు అంధకారమే.

- హనుము, 8519836308

పాటంటే ప్రాణం పెట్టే గిరిజన బిడ్డ

పుట్టింది గిరిజన ప్రాంతంలో.. నిరుపేద కుటుంబం.. పని చేస్తే కానీ కుటుంబం గడవదు.. తెలుగంటే ప్రేమ.. సాహిత్యమంటే అభిమానం.. పాటలంటే ప్రాణం.. నలుగురికి సేవ చేయాలనే తపన... వెరసి కుంజా నాగలక్ష్మి అయింది. చిన్నతనంలో చదవంటే భారం. నాన్న కోసమే అక్షరాలు నేర్చుకుంది. అలాంటి ఆమె ఇప్పుడు ఓ సాహిత్య కారిణిగా, వాగ్గేయ కారిణిగా గుర్తింపు తెచ్చుకుంటున్న ఆమె పరిచయం ఆమె మాటల్లోనే...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం, కాశీనగరం మా గ్రామం. మాది గిరిజన ప్రాంతం. అమ్మ సుభద్ర, నాన్న నర్సింగరావు. మేము ముగ్గురం పిల్లలం. నాన్న వ్యవసాయం చేసేవాడు. ఐదో తరగతి వరకు చదువుకున్నాడు. అమ్మ కూలీ పనులకు వెళ్లేది. నాన్నకు చదువంటే చాలా ఇష్టం. అందుకే మమ్మల్ని బాగా చదివించాలనుకున్నాడు. అయితే మొదట్లో నేను చదువును నిర్లక్ష్యం చేశాను. నా చదువు విషయంలో మాష్టారికి, మా నాన్నకు మధ్య ఘర్షణ కూడా జరిగింది. 'మీ అమ్మాయికి పొట్ట కోస్తే అక్షరం ముక్క రాదు" అన్నారు ఓసారి. ఆ మాటలు నా మనసు లోతుల్లో గుచ్చు కున్నాయి. నాకు చదువు రావడం లేదనే దిగులుతో నాన్న తాగుతూ కుమిలిపోయేవాడు. దాంతో నాన్న దూరమవుతాడనే భయంతో అక్షరాలు నేర్చుకోవడం మొదలుపెట్టా.

ఆర్థిక స్థోమత లేక...

నాన్న నేను ఐదో తరగతిలో ఉన్నప్పుడు కామెర్లు వచ్చి చనిపోయాడు. దాంతో మా అమ్మ నా చదువు మాన్పించి తనకు తోడుగా నన్ను ఇంట్లోనే ఉంచాలనుకుంది. కానీ నాన్నకు చదువంటే ఇష్టమని నేను చదువుకుంటానని అడిగాను. ఎంత కష్టమైనా అలాగే చదువుకున్నాను. అలా నాన్నపై ఉన్న ప్రేమతో మొదలైన నా చదువు వర్ణమాల, అక్షరాల అందం, తెలుగు భాష నన్ను చదువువైపు ఆకర్షించేలా చేశాయి. తెలుగు కథలు, పాటల ప్రభావం నాపై పడింది. ఇక తెలుగు అంటే నా ప్రాణంగా మారిపోయింది. ఇంట్లో ఉండి చదువుకునే ఆర్థిక స్థోమత లేదు. అందుకే ప్రభుత్వ హాస్టల్లో ఉండి పదో తరగతి వరకు పూర్తి చేశాను. ఏపీఆర్జేసీలో సీటు వస్తే ఇంటర్ పూర్తి చేశా. తర్వాత డిగ్రీలో చేరాను. అయితే ఇంట్లో మా పరిస్థితి బాగోలేదు. దాంతో డిగ్రీ ఫస్ట్ ఇయర్‌లో ఉన్నప్పుడే పెండ్లి చేశారు. వాళ్ళది కూడా పేద కుటుంబం. అయితే నాకు చదువంటే ఇష్టమని చదువుకోవడానికి పర్మిషన్ ఇస్తేనే పెండ్లి చేసుకుంటానని చెప్పాను. దానికి వాళ్ళు ఒప్పుకోవడం పెండ్లి చేసుకున్నా.

చదువుకోసం పోరాటం...

నా భర్తకుగానీ, అత్తింట్లో గానీ నన్ను చదివించే ఆర్థిక స్థోమత లేదు. దాంతో నేనే కూలీ పనులు చేస్తూ డిగ్రీ, ఎంమ్మె పూర్తి చేశా. అయితే మాది ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఆడపిల్ల చదువుకు అంత విలువ ఉండదు. అయినా పోరాటం చేసి చదువుకున్నాను. బీఎడ్ గవర్నమెంట్ సీటు వరంగల్‌లో వచ్చింది. మా ఊరికి దగ్గరగా చేరాలంటే ఫీజు చాలా కట్టాలి. అంత శక్తి నాకు లేదు. అందుకే ఫ్రెండ్స్‌తో కలిసి రూం తీసుకుని ట్యూషన్లు చెప్పుకుంటూ వరంగల్‌లో ఉండి బిఎడ్ పూర్తి చేశా. అప్పటికి మా వారికి ఆరోగ్యం బాగోలేదు. పని చేయలేని పరిస్థితి. డీఎస్సీ రాస్తే ఒకటిన్నర మార్కులతో పోయింది. దాంతో చిన్న స్కూల్లో ప్రైవేట్ టీచర్‌గా చేరాను. కొంత కాలం తర్వాత టీటీసీ కూడా ఉంటే బాగుంటుందని అది కూడా చేశాను. 2016లో ఎంబీఏ చేద్దామని చేరి మొదటి సంవత్సరం పూర్తి చేశాను. పాప పుట్టడంతో సెకండ్ ఇయర్ పూర్తి చేయలేకపోయాను.

టీచర్ల ప్రోత్సాహంతో...

స్కూల్లో ఉన్నప్పుడు ఏడో తరగతి నుండి కవితలు, పేరడి పాటలు రాసేదాన్ని. హాస్య వార్తలు, తెలుగులో న్యూస్ మా స్కూల్ అసెంబ్లీలో చదువుతూ ఉండేదాన్ని. తెలుగు టీచర్‌తో పాటు, ఇతర ఉపాధ్యాయులు కూడా నన్ను ప్రోత్సహించేవారు. మొదటి సారి 'నిద్ర' మీద ఒక కవితలు రాశాను. అది మా మాష్టారు చదివి చాలా బాగుంది అన్నారు. అయితే కొంతమంది మాత్రం ముందు బాగా చదువుకో ఈ కవితలు ఎందుకు అనేవారు. అయినా నేను పట్టించుకునేదాన్ని కాదు. 9వ తరగతిలో ఉన్నన్నప్పుడు మా తెలుగు మాష్టారు 'అవినీతి' అనే పదం ఇచ్చి కవిత రాయమంటే రాశాను. కవిత బాగుందని 'వేకువ కోసం' అనే పుస్తకం బహుమతిగా ఇచ్చారు. చాలా సంతోషంగా అనిపించింది. మా మాష్టారు రాసిన కవిత ఆ పుస్తకంలో ఉంది. అది చూసి నా కవిత కూడా అలా పుస్తకంలో రావాలనే కోరిక కలిగింది.

పుస్తకాలు బాగా చదివేదాన్ని

ఇంటర్ చదువుతున్నప్పుడు 'భద్రాద్రి కలాలు' కవితా సంకలనం కోసం కవుల నుండి కవితలు ఆహ్వానించారు. దాని కోసం 'ఆర్తి ఆకాంక్ష' అనే కవిత రాసి పంపించాను. అది చదివిన టి.దుర్గాచారి బాగా నచ్చి నా దగ్గరకు వచ్చి నేను రాసిన కవిత నాకే వినిపించారు. ఇక అప్పటి నుండి ఎక్కడ కవి సమ్మేళనాలు ఉన్నా పిలిచినా పిలవక పోయినా వెళ్ళిపోయేదాన్ని. నాకు తోచిన కవిత చదివేదాన్ని. చాలా మంది పుస్తకాలు ఇస్తుంటే వాటిని చదివేదాన్ని. అనందరావు అనే లెక్చరర్ ఇంత చిన్న వయసులో గొప్ప ఆలోచన అంటూ రెండు వందల రూపాయలు బహుమతిగా ఇచ్చారు. అప్పటి నుండి మరింత ఉత్సాహంగా రాయడం మొదలుపెట్టాను. కన్న తల్లి కడుపులోంచి బిడ్డ పుట్టుకు వస్తే మాతృత్వం. అంతరంగ మధనంలోంచి అక్షరం పుడితే వచ్చేది మధురమైన కవిత్వం. దీన్ని నేను నమ్ముతాను.



అందెశ్రీ స్ఫూర్తితో...

2015లో తెలంగాణ గేయ రచయిత అందెశ్రీ గురించి విన్నాను. ఒక పశువుల కాపరి, అక్షర జ్ఞానం లేకపోయినా అద్భుతంగా పాట రాయడం విని చాలా విచిత్రంగా అనిపించింది. ఆయన గురించి తెలుసుకోవడానికి చాలా పుస్తకాలు చదివాను. ప్రపంచ తెలుగుమహా సభల్లో ఆయన్ని కలిసే అవకాశం వచ్చింది. అప్పటి నుండి ఆయన స్ఫూర్తితో పాటలు రాయడం మొదలుపెట్టాను. మొదట రాసిన పాట 'ఆదివాసులం మేము... ఆదిమ వాసులం మేము...' అంటూ మా జీవితాల గురించే రాశాను. ఇప్పటికి 30 పాటల వరకు రాశాను. పెండ్లి తర్వాత ఆర్థిక సమస్య వల్ల వాటన్నింటిని పక్కన పెట్టాను. అవసరమైనపుడు బయటకు తీస్తుండేదాన్ని. ఆర్థిక సమస్యల వల్ల ఇప్పటి వరకు వాటిని పుస్తకంగా తీసుకురాలేకపోయాను. కానీ చాలా పోటీల్లో నా కవితలకు, పాటలకు బహుమతులు వచ్చాయి. కొన్ని పత్రికల్లో కూడా అచ్చయ్యాయి.

గిరిజనులంటే చిన్న చూపు



ఎన్నో సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నాను. రక్తం అవసరమైన వారికి తెలిసిన వారి సహకారంతో రక్తం అందించే ప్రయత్నం చేస్తాను. బ్యూటిఫుల్ లైఫ్ అనే సంస్థలో చేరి పేదలకు నాకు తోచిన సాయం చేస్తున్నాను. దాతలు ఎవరైనా ముందుకు వస్తే వాటిని అవసరమైన వారికి అందిస్తాను. ఇప్పటికీ సమాజంలో గిరిజనులంటే చిన్న చూపు. చదువుకున్న వారు కూడా బయటకు రావడానికి ఇప్పటికీ భయపడుతున్నారు. అలాంటి వారిని ప్రోత్సహించాలి. ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. కష్టాలు అందరికీ వస్తాయి. వాటికి భయపడి కూర్చుంటే పరిష్కారం దొరకదు. ఎలాంటి కష్టం వచ్చినా ధైర్యంగా ముందుకు వెళ్ళాలి. దాన్నే నేను నమ్ముతాను. నా పాటలకు, కవితలను త్వరలో పుస్తకంగా తీసుకురావాలనుకుంటున్నాను.

స్పెషల్ పిల్లలకు డ్యాన్స్ నేర్పుతూ...

నాకు ఒక పాప, బాబు ఉన్నారు. మా వారికి ఆరోగ్యం అంతంత మాత్రమే. హెల్డింగ్ పని ఉన్నప్పుడు వెళతారు. పిల్లలిద్దరూ హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారు. పాప నిత్య పల్లవి. ఇప్పుడు 11 ఏండ్లు. తనకు ఆరోగ్యం బాగోలేదు. ప్రస్తుతం నేను స్పెషల్(చెవిటి, మూగ) స్కూల్లో క్లాసికల్ డ్యాన్స్ టీచర్‌గా చేస్తూ రాత్రి అక్కడే ఉంటాను. దీనికి సంబంధించిన కోర్సు కూడా చేశాను. పాపకు ఆరోగ్యం బాగోలేదని ప్రస్తుతం నాతో పాటే ఉంచుకుంటున్నాను. శని, ఆదివారాల్లో ఇంటికి వెళుతుంటాము. పాప డాన్స్ బాగా వేస్తుంది. చిన్న చిన్న కథలు కూడా రాస్తుంది. క్లాసికల్ డాన్స్ ప్రత్యేకంగా ఎక్కడా నేర్చుకోలేదు. నాకు నేనే సొంతంగా నేర్చుకున్నాను. నా దగ్గర డ్యాన్స్ నేర్చుకుంటున్న స్పెషల్ పిల్లలకు జాతీయ స్థాయిలో మొదటి బహుమతి వచ్చింది. వేళ్ళ సైగలతోనే వాళ్ళకు డ్యాన్స్ నేర్పిస్తాను. వాళ్ళకు పాట వినపడదు. అందుకే స్టెప్ మార్చడానికి రెడ్‌లైట్, గ్రీన్ లైట్ వుంటాయి. దాని ద్వారా స్టేప్ మార్చుకుంటారు.

– సలీమ



ఎండలు విపరీతంగా ఉన్నాయి. ఈ వేడికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే వడదెబ్బతగిలే ప్రమాదం ఉంది. కాబట్టి.. మనం తీసుకునే ఆహారం, వేసుకొనే దుస్తులపైనా దృష్టి పెట్టాలి..

వడదెబ్బ తగలకుండా...

❄ ఎండ వల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురవటమే కాకుండా చర్మ సంబంధిత సమస్యలూ తలెత్తుతాయి. రోజుకి రెండు నుంచి మూడు లీటర్ల నీటిని తప్పకుండా తీసుకోవాలి.

❄ చెమటను పీల్చేందుకు, శరీరాన్ని చల్లగా ఉంచేందుకు తేలికపాటి కాటన్ వస్త్రాలు ధరించాలి. వ్యాయామం లాంటివి ఉదయం తొమ్మిది గంటల్లోపు సాయంత్రం అయిదు తర్వాత చేయడం మంచిది.

❄ ఆహారాన్ని తక్కువ పరిమాణంలో తీసుకుంటే తేలికగా జీర్ణమవుతుంది. వేపుళ్ళు, ఎక్కువ మసాలా వేసిన మాంసాహారాలు కాకుండా ఉడకబెట్టిన కూరగాయలు, తాజా పండ్లకు ప్రాధాన్యమివ్వాలి.

❄ బయటకు వెళ్లాల్సి వస్తే వాటర్ బాటిల్, గ్లూకోజ్‌ను అందుబాటులో ఉంచుకోండి. కళ్లను యూవీ కిరణాల నుంచి కాపాడుకునేందుకు సన్‌గ్లాసెస్‌ను తప్పకుండా ఉపయోగించండి. తలకు ఎక్కువ వేడి తగలకుండా స్కార్ఫ్‌ని కట్టుకోండి. ఎస్పీఎఫ్ ఉన్న క్రీముల్ని రాసుకున్నాకే బయటకు వెళ్లండి.

❄ కెఫిన్ ఎక్కువగా ఉండే కాఫీ, టీలు తీసుకోవడం వల్ల నీరంతా పోయి శరీరం డీహైడ్రేట్ అవుతుంది. కాబట్టి వేసవిలో వాటిని చాలా వరకు తగ్గిస్తేనే మంచిది.

దాహం తీర్చుకోండి



ఎండాకాలం వచ్చిందంటే దాహం పెరుగుతుంది. జ్యూస్, మజ్జిగ, ఐస్ క్రీం ఇలా ఎన్నో శీతల పానీయాలు తాగాలని మనసు తహతహలాడుతుంది. అయితే వేసవిలో వేసవిలో గొంతు మాత్రమే కాకుండా మొత్తం శరీరాన్ని కూడా చల్లగా ఉంచుకోవాలి. అదే సమయంలో ఆరోగ్యంగా కూడా ఉంచుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఇందుకోసం జ్యూస్‌లు తీసుకోవడం బెటర్ అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. మరి ఎలాంటి జ్యూస్‌లు తీసుకోవాలో తెలుసుకుందాం...



❄ కలబందలో ఔషధ గుణాలు ఉన్నాయి. దీన్ని తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, సోడియం, ఐరన్, కాల్షియం మొదలైనవి పుష్కలంగా ఉన్నాయి. అనేక శరీర సమస్యలను నయం చేయడంతో పాటు, ఇది చర్మానికి ప్రయోజనకరంగా ఉంటుంది. వేసవిలో దీన్ని తాగడం వల్ల రోజంతా తాజాగా ఉంటుంది.

❄ చెరకు రసం వేసవిలో సూపర్ ఎనర్జీ డ్రింక్‌గా చెప్పుకొవచ్చు. శరీరాన్ని రిఫ్రెష్ చేస్తుంది. అలాగే అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. ఇందులో ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఇతర పోషకాలు ఉంటాయి. ఈ జ్యూస్ డీహైడ్రేషన్ నుండి కాపాడుతుంది. అంతే కాకుండా జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

❄ కాకరకాయ రసం చేదుగా ఉన్నప్పటికీ.. ఆరోగ్యానికి చేసే మేలు అమోఘం అని చెప్పాలి. డయాబెటిక్ పేషెంట్లకు కాకరకాయ రసం దివ్యౌషధం. దీనిని తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తగ్గుతాయి.

❄ వేసవిలో ఆకు కూరలు తినడం చాలా మంచిది. మీ ఆహారంలో పాలకూరను చేర్చుకోవడం ఉత్తమం. అలాగే పాలకూర జ్యూస్ తాగడం వల్ల ప్రయోజనం ఉంటుంది. శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది.

క్షేత్రస్థాయిలో సిట్ విచారణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో సిట్ మరింత దూకుడు పెంచింది. మంగళవారం ఐదు బృందాలుగా ఏర్పడిన సిట్ అధికారులు జగిత్యాల్ జిల్లాలో విచారణ నిర్వహించారు. సిట్ చీఫ్ ఏఆర్ శ్రీనివాస్ నేతృత్వంలోని బృందం టీఎస్‌పీఎస్సీ కమిషన్ చైర్మెన్ జనార్దన్‌రెడ్డిని సోమవారం ప్రశ్నించిన విషయం తెలిసిందే. కమిషన్ విధి విధానాలు, పేపర్ లీకేజీ అంశాలపై మూడున్నర గంటలపాటు వివరాలు సేకరించారు. ఇప్పటికే ఈ కేసులో 15మందిపై కేసులు నమోదు చేసిన అధికారులు పలువురిని విచారించారు. మంగళవారం చంచల్‌గూడ జైలు నుంచి ప్రశాంత్, రాజేందర్, తిరుపతయ్యను కస్టడీకి తీసుకున్నారు. వారిని విచారించి పలు కీలక సమాచారం సేకరించినట్టు తెలిసింది. ఓ వైపు నిందితులను ప్రశ్నిస్తూనే.. మరోవైపు క్షేత్రస్థాయిలో విచారణ మొదలుపెట్టారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన పలువురిని విచారించినట్టు తెలిసింది. దాదాపు 40మంది ప్రిలిమ్స్‌లో అర్హత సాధించినట్టు గుర్తించిన అధికారులు వారు ఎక్కడెక్కడ కోచింగ్ తీసుకున్నారో ఆరా తీసినట్టు సమాచారం. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజశేఖర్ రెడ్డి స్వగ్రామమైన తాటిపల్లిలో సైతం సిట్ అధికారులు విచారణ నిర్వహించారు. రాజశేఖర్‌రెడ్డితో గ్రూప్-1లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఏమైనా స్నేహం, బంధుత్వం ఉందా అనే కోణంలో విచారించినట్టు తెలిసింది. అర్హత సాధించిన అభ్యర్థుల శక్తిసామర్థ్యాలు, వారి విద్యార్హత వివరాలు సైతం పరిశీలించినట్టు సమాచారం.

కంటివెలుగును వినియోగించుకోండి

- టీఎస్ రెడ్కో చైర్మెన్ వై సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని టీఎస్ రెడ్కో చైర్మెన్ వై సతీష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని టీఎస్ రెడ్కో కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కంటి వెలుగు శిబిరంలో వంద మందికి పైగా ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరాన్ని ఆయనతో పాటు టీఎస్‌రెడ్కో వైస్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జానయ్య, జనరల్ మేనేజర్ ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారికి అద్దాలు కూడా ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్నదని తెలిపారు. ఆరోగ్య తెలంగాణగా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

ట్యాంక్‌బండ్‌పై విగ్రహాలు పెట్టండి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆచార్య వినోభా బావే స్ఫూర్తితో భూదాన ఉద్యమంలో పాల్గొని వందలాది ఎకరాల భూమిని పేదలకు ధారాదత్తం చేసిన వేదిరే రామచంద్రా రెడ్డి, తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట యోధులు, నల్లగొండ మొట్టమొదటి లోక్‌సభ సభ్యుడు రావి నారాయణరెడ్డి విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టించాలని వారి వారసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం భూదాన్ రామచంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు వేదిరే వినయ్ చంద్రారెడ్డి, డాక్టర్ వేదిరే ప్రభోద్ చంద్రారెడ్డి, స్వాతంత్ర్య సమరయోధులు రావి నారాయణరెడ్డి మనుమరాలు రావి ప్రతిభ తదితరులు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. వారి విగ్రహాలు ట్యాంక్‌బండ్ మీద నెలకొల్పడం ద్వారా వర్తమానానికి భూదాన్ ఉద్యమం ప్రాశస్త్యం, తెలంగాణా సాయుధ పోరాట స్ఫూర్తిని అందించిన వారమౌతామని ఈ సందర్భంగా వారు మంత్రికి వివరించారు.

పది పరీక్షలకు 99.63 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి పరీక్షల్లో రెండోరోజు హిందీకి రెగ్యులర్ విద్యార్థులు 4,85,669 మంది దరఖాస్తు చేసుకున్నారని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారిలో 4,83,860 (99.63 శాతం) మంది పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. 1,809 (0.37 శాతం) మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ప్రయివేటు విద్యార్థుల్లో 324 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 51 (15.74 శాతం) మంది పరీక్ష రాశారని వివరించారు. 273 (84.26 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

చారిత్రక సమ్మేళనం

(మొదటిపేజీ తరువాయి)

సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శి కె నారాయణ ముఖ్యఅతిథులుగా హాజరవుతారని చెప్పారు. మండల, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకులంతా ఈ సమ్మేళనంలో పాల్గొంటారని వివరించారు. ఇలాంటి సమావేశం తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఇదే తొలిసారి అని అభివర్ణించారు. వారిని మరింత ఐక్యం చేసేందుకు రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులకు ఇది సంకేతమవుతుందని, మంచి పరిణామాలకు దోహదపడుతుందని అన్నారు. దీంతో ఇరు పార్టీల మధ్య మరింత ఐక్యత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ఐక్య పోరాటాలు చేస్తామన్నారు. ఉద్యమాలు చేస్తూనే సీట్ల విషయంలో ఎలాంటి తేడా లేకుండా రాబోయే ఎన్నికల్లో సీపీఐ, సీపీఐ(ఎం) కలిసే ముందుకు సాగుతాయని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు సర్వశక్తులు ఒడ్డుతామని చెప్పారు. రాష్ట్రంలో ఆ పార్టీని అడుగుపెట్టనివ్వకుండా అడ్డుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడించడం కోసమే బీఆర్‌ఎస్‌కు మద్దతిచ్చామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యత్వంపై అనర్హత వేటు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సిట్, కేంద్రంలో ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలపై అనుమానాల నేపథ్యంలో టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో సీపీఐ, సీపీఐ(ఎం) సంయుక్తంగా విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశాయి.

చట్టసభల్లో ప్రజావాణి వినిపించడమే మా లక్ష్యం : తమ్మినేని

ప్రజా సమస్యలపై ఐక్య ఉద్యమాలను నిర్మిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం చెప్పారు. బీజేపీకి వ్యతిరేకంగా పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌తో సీట్ల సర్దుబాటు కుదుర్చుకునే అవకాశముందన్నారు. లేదంటే ఉభయ కమ్యూనిస్టులు పార్టీలు కలిసే పోటీ చేస్తాయని స్పష్టం చేశారు. చట్టసభల్లో ప్రజావాణి వినిపించడమే తమ లక్ష్యమని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో సీపీఐ, సీపీఐ(ఎం) కీలక పాత్ర పోషించాలని, తమ బలాన్ని పెంచుకుంటామని, ఆ దిశగా ముందుకు సాగుతామన్నారు. వామపక్ష భావజాలం, తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించిన ఈ గడ్డపై బీజేపీ అడుగుపెట్టేందుకు ప్రయత్నించడం దుస్సాహసమేనని అన్నారు. ఆ పార్టీ దేశానికి ప్రమాదకర శక్తిగా మారిందన్నారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నదని విమర్శించారు. 2024లో ఆ పార్టీ మళ్లీ గెలిస్తే ఈ దేశం విచ్ఛిన్నమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే బీజేపీ వ్యతిరేక శక్తులను ఐక్యం చేసే క్రమంలోనే రాష్ట్రంలో ఆ ప్రయత్నాలను చేస్తున్నామని వివరించారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటును ప్రణాళిక ప్రకారమే జరిగిన కుట్రగా అభివర్ణించారు. ఇది ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని చెప్పారు. ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో తప్పు చేస్తే ఆమెను విచారించినా, శిక్షించినా తమకు అభ్యంతరం లేదని, అలాంటి చర్యలను సమర్థిస్తామని అన్నారు. కానీ అరెస్ట్, విచారణ పేరుతో వేధింపులు, బెదిరింపులకు పాల్పడి ప్రతిపక్షాలను లొంగదీసుకునే చర్యలను తీవ్రంగా ఖండించారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రం లీకేజీపై ప్రతిపక్షాలు రాజకీయాలకతీతంగా పోరాటం చేయాలన్న షర్మిల ప్రతిపాదన మంచిదేనని అన్నారు. అయితే అదానీ అక్రమాలు, మోడీ అప్రజాస్వామిక విధానాలు ఆమెకు ఎందుకు గుర్తు రావడం లేదని ప్రశ్నించారు. ఆమె కేసీఆర్‌నే లక్ష్యంగా చేసుకున్నారు తప్ప మోడీని ఎందుకు విమర్శించడం లేదని అడిగారు.

కేంద్రంలో నయా ఫాసిస్టు ప్రభుత్వం : కూనంనేని

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నయా ఫాసిస్టు విధానాలను అవలంభిస్తున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. కులం, మతం, జాతి పేరుతో సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తున్నదని చెప్పారు. మోడీ తరహాలో గతంలో ఏ ప్రధాని ఈ స్థాయికి దిగజారలేదని అన్నారు. ఆయన్ని విమర్శిస్తే బీసీలను అవమానపర్చినట్టుగా ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. రాహుల్ గాంధీ కేసును దారిమళ్లించేందుకే బీసీలను అవమానపర్చడమంటూ మోడీ మాట్లాడారని విమర్శించారు. ప్రధాని అంటే రాజనీతిజ్ఞుడిగా ఉండాలని, కానీ కిందిస్థాయి రాజకీయ నాయకుని కంటే దిగజారిపోయారని అన్నారు. ప్రధాని విద్యార్హతపై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుపెడితే సమాధానం ఇవ్వకపోగా రూ.25వేలు జరిమానా విధించడం ఏమిటనీ, ఈ దేశం ఎటు పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం అప్రజాస్వామికంగా రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నదని విమర్శించారు. గుజరాత్‌లో న్యాయవ్యవస్థ బీజేపీ వ్యవస్థగా మారిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తమ కంటే పోరాటం చేసే మొనగాళ్ళు ఎవరున్నారని ప్రశ్నించారు. పోడు భూములకు పట్టాలిస్తున్నారంటే ఎర్రజెండా పోరాటాల వల్ల కాదా?అని అడిగారు. దొంగపోరాటాలు చేసేవారు తమను విమర్శిస్తారా? అని ప్రశ్నించారు. ప్రజల కోసమే తాము పని చేస్తామని, కొన్ని శక్తులు కమ్యూనిస్టు పార్టీల కీర్తిని, ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ, సీపీఐ(ఎం) అన్నదమ్ముల్లాగా ఉంటామని, గతంలో కొన్ని ఇబ్బందులొచ్చినా భవిష్యత్తులో మంచైనా, చెడైనా కలిసే ముందుకు నడుస్తామన్నారు. రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసే విధంగా శక్తివంతమైన పాత్ర పోషిస్తామన్నారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కలిస్తే 40 నుంచి 50 నియోజకవర్గాల్లో గెలిపించే లేదా ఓడించే శక్తి ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రజాస్వామ్య పరిరక్షణకు, బీజేపీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ పనిచేస్తున్న నేపథ్యంలోనే ఆ పార్టీతో కలిసి పనిచేయాలని నిర్ణయించామని చెప్పారు. సీట్ల కోసం కక్కుర్తిపడేవారెవ్వరూ ఇక్కడ లేరని కూనంనేని విలేకర్లు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. సీపీఐ, సీపీఐ(ఎం)కు గౌరవ ప్రదంగా సీట్లిస్తేనే సర్దుబాటుకు అంగీకరిస్తామన్నారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు,జాన్‌వెస్లీ, సీపీఐ జాతీయ సమితి సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్యపద్మ, ఈటి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న వీధి నాటిక ప్రదర్శనలు

(మొదటిపేజీ తరువాయి)

అవకాశాలు పెద్దగా లేకపోయినప్పటికీ సీఐటీయూ చేపట్టిన ప్రచారం వారిని కదిలించింది. కరోల్‌బాగ్‌లో ప్రచార కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్న అజయ్ సైన్ వీధి వ్యాపారుల కార్మిక సంఘానికి చెందిన వ్యక్తి. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మికులను సమీకరించడంలో వీధి ప్రదర్శన ఎంతగానో దోహదం చేస్తోందని ఆయన అన్నారు. 'ఫ్యాక్టరీ నుంచి వచ్చే ఆదాయాన్ని కోల్పోవడంతో దానిని పూడ్చుకునేందుకు వీరంతా వీధి వ్యాపారులుగా మారారు. ఫ్యాక్టరీలు పూర్తి సామర్థ్యంతో పని చేయడం లేదు. వాటి యజమానులు చేసిన పనికి మాత్రమే కార్మికులకు జీతాలు అందిస్తున్నారు. దీంతో ఫ్యాక్టరీ కార్మికుడు రాత్రి సమయంలో వీధి వ్యాపారిగా మారాడు. అధికారులేమో వీరికి వ్యాపారం చేసుకునేందుకు లైసెన్సులు ఇవ్వడం లేదు. దీంతో వీరు పోలీసులకు లంచాలు ఇవ్వాల్సి వస్తోంది' అని ఆయన వివరించారు. అయినప్పటికీ వీధి వ్యాపారులు ఇప్పుడు పాలకులకు లక్ష్యంగా మారారు. వేర్వేరు జీ 20 సదస్సులకు హాజరయ్యే విదేశీ ప్రతినిధుల కోసం ఢిల్లీ వీధులను పాలకులు శుభ్రం చేయిస్తున్నారు. వారు వీధి వ్యాపారులను తమ కార్యకలాపాలు చేసుకోనివ్వడం లేదు. 'సివిల్ లైన్స్, సెంట్రల్ ఢిల్లీ జోన్లలో అధికారులు దాష్టీకం చెలాయిస్తున్నారని వీధి వ్యాపారులు మాకు ఫిర్యాదు చేస్తున్నారు. ఇది వారి జీవనాధారంపై నేరుగా దాడి చేయడమే. కార్మికుల కుటుంబాలు అధికారులకు పట్టవు. జనంతో నిమిత్తం లేకుండా ఢిల్లీ వీధులను తళతళలాడేలా చేయడమే వారి లక్ష్యం. వీధి వ్యాపారులు ర్యాలీకి హాజరు కావడానికి ఇది కూడా ఒక కారణం' అని సైనీ వివరించారు.

కళాకారులు కార్మికులు, రైతులతో కలిసి ముందుకు సాగుతున్నారని జననాట్య మంచ్ సభ్యులు కొమితా ధండా చెప్పారు. కళను వేరుగా చూడలేమని, అది సమాజంలో భాగమని ఆమె అన్నారు. ఆలోచించే ప్రతి వ్యక్తీ ఈ సమయంలో పెదవి విప్పాల్సి ఉంటుందని, సెన్సార్ పేరిట కళాకారుల పైన కూడా దాడి జరుగుతోందని చెప్పారు. 'ఇది రైతులు, కార్మికులు, కళాకారుల సంయుక్త పోరాటం' అని అభివర్ణించారు.

దేశ రాజధాని ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ మధ్య వేతన స్థాయిల్లో ఉన్న వ్యత్యాసం కార్మికుల పాలిట శరాఘాతంగా మారిందని ఢిల్లీ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి అనురాగ్ సక్సేనా చెప్పారు. 'ఢిల్లీలో నైపుణ్యం లేని కార్మికుడి నెలసరి వేతనం 16,792 రూపాయలు. అదే ఉత్తరప్రదేశ్‌లో రూ 9,743. అయితే ఢిల్లీలో కనీస వేతనాలు సరిగా అమలు కావడం లేదు. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో జీవన ప్రమాణాలు, ద్రవ్యోల్బణ రేటు, నిత్యావసరాల ధరలు ఒకేలా ఉంటాయి. కాబట్టి ఢిల్లీలో ఇచ్చే వేతనాలకు సమానంగా ఇతర ప్రాంతాల వారికి కూడా ఇవ్వాల్సి ఉంటుంది' అని తెలిపారు. నెలకు రూ 26,000 వేతనం ఇవ్వాలన్నది ఒక్క సీఐటీయూ డిమాండ్ మాత్రమే కాదని చెప్పారు. దీనిపై అన్ని కార్మిక సంఘాలు ఏకాభిప్రాయంతో ఉన్నాయని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా, వీధి ప్రదర్శనల ద్వారా సమస్యలపై కార్మికులు, ప్రజలకు చేరువ అయ్యేందుకు సీఐటీయూ అనుబంధ సంఘాలు చర్యలు చేపట్టాయని చెప్పారు. 'ప్రజాభిప్రాయ సేకరణలో కార్మికులు తమ సమస్యలను ప్రస్తావిస్తున్నారు. ఈ కార్యక్రమాలకు హాజరైన న్యాయవాదులు, మేధావులు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు వారికి ఏమైనా సాయం చేయగలమేమోనని చూస్తున్నారు. ఇప్పటివరకూ 40 ప్రదర్శనలు ఇచ్చిన జననాట్యమంచ్ సహాయం కూడా తీసుకుంటున్నాము. వీధి సమావేశాలు వంటి సంప్రదాయ పద్ధతుల ద్వారా ప్రజలను సమీకరించే ప్రయత్నం కూడా చేస్తున్నాము' అని తెలిపారు.

సీపీఐ(ఎం) తెరచాటు రాజకీయాలు చేయదు

(మొదటిపేజీ తరువాయి)

తమ్మినేని మీడియాతో మాట్లాడుతూ మా పార్టీని బీజేపీకి బీ టీమ్ అంటూ విమర్శించారు. అయితే మేం ఎవరికీ బీ టీమ్ కాదు..కమ్యూనిస్టులే మునుగోడు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బీ టీమ్‌గా వ్యవహరించారు' అని విమర్శించారు. ఈ నేపథ్యంలో షర్మిల మాట్లాడిన తీరుపై తమ్మినేని అభ్యంతరం వ్యక్తం చేశారు. సోదరి షర్మిలను మర్యాదతో కార్యాలయానికి ఆహ్వానించామని చెప్పారు. ఆమె మర్యాదను నిలబెట్టుకోలేదని తెలిపారు.వారికి బీటీమ్..వీరికి బీటీమ్ అంటూ కమ్యూనిస్టులను విమర్శించే సాహసం చేయటం సరికాదన్నారు. మునుగోడు ఎన్నికల్లో తమ వైఖరి చాటుమాటుది కాదని స్పష్టం చేశారు. నిరుద్యోగ వ్యతిరేక బీజేపీతో కలిసి పనిచేయటానికి తమ విధానం అంగీకరించబోదన్నారు. అన్ని పార్టీలకు రాజకీయ వైఖరులు ఉంటాయని గుర్తుచేశారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అందరం మాట్లాడాల్సిందేనన్నారు. అయితే బీజేపీ ఉంటే తాము ఆ వేదికలో భాగస్వామ్యం కాలేమని తెలిపారు. ఫోరం పేరు, దానికి బాధ్యులను ముందే నిర్ణయించుకుని చెప్పడం మర్యాద కాదని హితవు పలికారు. వైఎస్ షర్మిల తమ దృష్టికి తీసుకొచ్చిన అంశాలను పార్టీలో చర్చిస్తామని తమ్మినేని ఈ సందర్భంగా వివరించారు. మీడియా సమావేశంలో సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు, టి జ్యోతి, జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

నేడు విచారణకు అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్...

(మొదటిపేజీ తరువాయి)

కోర్టు విచారణ ఎదుర్కోనున్నారు. ట్రంప్ మన్‌హట్టన్ కోర్టులో న్యాయమూర్తి జువాన్ మోర్చాన్ ఎదుట హాజరుకానున్నారు. 2016లో అధ్యక్ష ఎన్నికలకు ముందు పోర్న్ స్టార్‌తో అనైతిక ఒప్పందం కేసులో ట్రంప్‌పై క్రిమినల్ అభియోగం మోపాలని గ్రాండ్ జ్యూరీ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఫ్లోరిడాలోని తన మార్ ఏ లాగో నివాసం నుంచి సోమవారం ట్రంప్ న్యూయార్క్ చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి తన మద్దతుదారులతో మన్‌హట్టన్‌లో ఉన్న ట్రంప్ టవర్‌లోని ఐదో అవెన్యూకి చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. విచారణ అనంతరం మంగళవారం రాత్రి ఆయన తిరిగి ఫ్లోరిడా చేరుకోనున్నట్టు ట్రంప్ న్యాయవాది పేర్కొన్నారు. ట్రంప్‌పై చేసిన అభియోగాలను గ్రాండ్ జ్యూరీ సీల్డు కవరులో ఉంచింది. అందులో ట్రంప్‌పై 30 ఆరోపణలున్నట్టు స్థానిక మీడియా ఓ కథనంలో పేర్కొంది. వాటిని కోర్టులో 10-15 నిమిషాల పాటు వినిపించనున్నారు. అయితే కోర్టులో ట్రంప్‌ను రహస్యంగా విచారించనున్నట్టు న్యూయార్క్ సుప్రీంకోర్టు జడ్జి జుయాన్ మెర్చన్ వెల్లడించారు. మీడియాను కోర్టు లోపలికి అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ విచారణను ప్రసారం చేసేందుకు అనుమతినివ్వాలంటూ పలు అమెరికా మీడియా సంస్థలు కోర్టును అభ్యర్థించగా.. న్యాయస్థానం అందుకు తిరస్కరించింది.

జీవో నెంబర్ 58, 59 దరఖాస్తులకు మరోసారి ఆహ్వానం

నవతెలంగాణ-ముషీరాబాద్



జీవో నెంబర్ 58 ,59 ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాలలో ఇల్లు నిర్మించుకొని ఉన్నవారికి వాటి క్రమబద్ధీకరణ కోసం మరోసారి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు హిమాయత్‌నగర్ తహసిల్దార్ చంద్రకళ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశం ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు మీసేవ కేంద్రాలలో ఉంటుందని.. దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూన్ 2020 సంవత్సరానికి ముందు చెల్లించిన ప్రాపర్టీ టాక్స్, కరెంట్ బిల్ వాటర్ బిల్, అప్లికేషన్ దారుని పాస్ ఫోటో సైజ్ ఫోటో, ఇంటి కలర్ ఫోటో, ఆధార్ కార్డు ఉండాలని తెలిపారు.

'చలో ఢిల్లీ'కి బయల్దేరిన సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ నాయకులు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఢిల్లీలో జరిగే బహిరంగ సభకు మంగళవారం హైదరాబాద్ నుంచి తెలంగాణ ఎక్స్‌ప్రెస్ లో, సీఐటీయూ జూబ్లీహిల్స్ నాయకులు అనేకమంది కార్మికులతో కలిసి బయలుదేరారు. బహిరంగ సభ జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. రైతులకు గిట్టుబాటు ధర కావాలని, కార్మికుల కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, ఉపాధి హామీ పని కి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. సీహెచ్ చంద్రశేఖర రావు , రాపర్తి అశోక్, జి బిక్షపతి, బి.ఆర్ నాయుడు, పాపారావు, ఆచారి, అనేక మంది కార్మికులు తరలి వెళ్లారు.

ముగిసిన పోషణ పక్షోత్సవాలు

- ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడమే పోషణ పక్వాడ లక్ష్యం..
- 5 ప్రాజెక్టుల్లోని 914 అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహణ
- చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో

గర్భిణులకు, బాలింతలకు, కిశోర బాలికలతో పాటు పిల్లలకు, తల్లిదండ్రులకు, ప్రజలకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంలో భాగంగా జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన పోషణ పక్షోత్సవాలు ముగిశాయి. పోషణ పక్వడా-2023లో భాగంగా 'అందరికీ పోషకాహారం.. ఆరోగ్య భారతం దిశగా కలసి అడుగేద్దాం' అనే థీమ్ ఆధారంగా హైదరాబాద్ జిల్లాలోని అయిదు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోగల 914 అంగన్‌వాడీ సెంటర్లలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల షెడ్యూల్ ప్రకారం సూచించిన కార్యక్రమాలను మార్చి 20 నుంచి ఈ నెల3వ తేదీ వరకు అన్ని కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పోషణ పక్షోత్సవాలను విజయవంతంగా పూర్తి చేసేందుకుగాను జిల్లా సంక్షేమ శాఖ అధికారి అక్కేశ్వర రావు ఎప్పటికప్పుడు సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, పోషణ అభియాన్ కో-ఆర్డినేటర్లతో పాటు జిల్లా కో-ఆర్డినేటర్లతో సమావేశాలు నిర్వహిస్తూ వచ్చారు.

పోషణ్ పక్వడాలో ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి

ముఖ్యంగా అంగన్‌వాడీ సెంటర్ స్థాయిలో ఆరోగ్య పిల్లల పోటీలను నిర్వహించి.. సాధారణ స్థాయిలో ఉన్న ఆరోగ్యవంతులైన పిల్లలను, తల్లిదండ్రులను ప్రోత్సహించడానికి సర్టిఫికెట్స్ అందజేశారు. అంతేగాక శ్రీ అన్న చిరుధాన్యాలకు ప్రాచుర్యం కల్పించి పోషకాహార శ్రేయస్సుకు వాటి అవసరాన్ని చాటి చెప్పటంతో పాటు చిరుధాన్యాలతో తయారయ్యే ఆహార పదార్థాలు అనుబంధ పోషకాహారంగా వాడటం, ఇంటింటి ప్రచారం, పోషకాహార సలహాల శిబిరాల ఏర్పాటు వంటివి చేపట్టారు.

ఆరోగ్యవంతమైన పిల్లల పోటీ..

కొన్ని ప్రమాణాల ఆధారంగా హెల్దీ బేబీ లేదా ఆరోగ్యవంతమైన పిల్లల పోటీలను నిర్వహించారు. సరైన పోషకాహారంతో మంచి ఆరోగ్యం కొనసాగించడం మీద అవగాహన కల్పించారు.

సాక్షమ్ అంగన్‌వాడీలకు ప్రాచుర్యం కల్పించటం..

సాక్షమ్ అంగన్‌వాడీల గురించి అవగాహన పెంచటానికి ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యంగా ఈ కేంద్రాలలో అదనపు మౌలిక వసతులు కల్పించి మెరుగైన పోషకాహారం అందించే కేంద్రాలుగా శిశు, సంరక్షణ విద్యా కేంద్రాలుగా వాటిని తీర్చిద్దిడటం వంటివి. మొత్తం 15రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమాలను జన్ ఆందోళన్ డాష్‌బోర్డ్‌లో నమోదు చేశారు. ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 77,633 నమోదు చేసినట్టు జిల్లా సంక్షేమశాఖ అధికారులు తెలిపారు.

ప్రభుత్వ సలహాలు, సూచనలు అమలు చేస్తున్నాం

- కలెక్టర్ అమోయ్ కుమార్
- మంత్రి సబితా ఇంద్రారెడ్డితో సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ సలహాలు సూచనలు తప్పకుండా అమలు చేస్తున్నామని, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలో రెండు రోజులుగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో కలిసి పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, మేడ్చల్ జిల్లాలో కలిపి 564 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లయింగ్‌స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశామని కలెక్టర్ అమోయ్ కుమార్ మంత్రికి వివరించారు. అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు ఆ కేంద్రాలను పర్యవేక్షిస్తూ.. ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చూస్తున్నారని తెలిపారు. సీఎస్, డీఎస్‌లతో పాటు ఎంఎస్‌లతో సహా ఎవ్వరినీ పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతించడం లేదన్నారు. ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సిబ్బంది విధులు నిర్వహించాలని, పరీక్ష విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ జిల్లా డీఈవో ఆర్.రోహిణీ, మేడ్చల్ జిల్లా డీఈవో విజయ కుమారి పాల్గొన్నారు.

సీవరేజ్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-అడిక్‌మెట్



కవాడిగూడ డివిజన్ ఇందిరా పార్క్ ఎదురుగా రామ కృష్ణ మట్ గేటు వద్ద రూ.21 లక్షల వ్యయంతో సీవరేజ్ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ రచన శ్రీతో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవ ర్గంలోని ఇందిరా పార్క్ నుంచి వీఎస్టీ చౌరస్తా వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులు, అదేవిధంగా ప్రధాన రహదారిపై కావడంతో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ వ్యవస్థ కూడా నూతనంగా నిర్మించేందుకు అత్యధిక నిధులు కేటాయించి పనులను నెలలోపల పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జైసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ వల్ల శ్యామ్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, రామచందర్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ యాదవ్, ఎస్ యాదగిరి, రవీందర్, వల్లాల రవి యాదవ్, శ్రీహరి, రాజేష్, కరిక కిరణ్, ప్రవీణ్, విక్కీ, మహేష్, సందీప్, శ్రీధర్ రెడ్డి, మాధవి, అధికారులు డీఈ సన్నీ తదితరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్ : కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మంగళవారం మహమ్మదీయ ఫంక్షన్ హాల్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 58,59 జీవో కింద క్రమబద్ధీకరించిన ఇండ్ల పట్టాలను స్థానిక కార్పొరేటర్లు కే రవి చారి, ఎం సుప్రియ నవీన్ గౌడ్, రచన శ్రీ లతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ముషీరాబాద్ ఎంఆర్‌ఓ అయ్యప్ప, హిమాయత్ నగర్ డిప్యూటీ ఎమ్మార్వో విష్ణు, బీఆర్ ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షులు ఏం రాకేష్ కుమార్, రావులపాటి మోజ స్, ముషీరాబాద్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు టీ సోమ సుందరం, శివ ముది రాజ్ ,శ్రీధర్ రెడ్డి ,బల్ల ప్రశాం త్, పూస గోరఖ్నాథ్, బీజేవైఎం ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గడ్డం నవీన్, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ నిర్మాణంలో అంబేద్కర్ దార్శనికత కేసీఆర్‌కు ఆదర్శం

- యూజీసీ మాజీ చైర్మెన్, ప్రొఫెసర్ సుఖదేవ్ థోరట్

నవతెలంగాణ-కల్చరల్

రాజ్యాంగంలో దేశం అంతటికీ ఒకే న్యాయ వ్యవస్థ, ఒకే శాసన వ్యవస్థ, ఒకే పాలనా విధానం పొందు పరచిన అంబేద్కర్ మార్గమే ముఖ్య మంత్రి కే.సీ.ఆర్ ఆదర్శంగా గ్రహించారని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ చైర్మెన్ ప్రొఫెసర్ సుఖదేవ్ థోరట్ ప్రశంసలు కురిపించారు. కె.సి.ఆర్ దళితుల అభ్యున్నతికి తీసుకొంటున్న నిర్ణయాలు దేశమంతటికి కర దీపిక కావాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయానికి అంబేడ్కర్ నామకరణం చేయడంతో పాటు ఆ ప్రాంగణంలో 125 అడుగుల అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నందుకు గాను ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపే మహా సభను రవీంద్రభారతి ప్రధాన వేదిక పై ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, సమతా సైనిక్ దళ్, ఎస్.సి. ఎస్.టీ. ఆఫీసర్స్ ఫోరమ్ నిర్వహణలో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ సుఖదేవ్ పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్‌కు జాతీయ నాయకులలో గాంధీకి ఉన్న స్థానం ఉందని పేర్కొన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ మాట్లాడుతూ మోడీ నియంతృత్వ పాలనకు దేశ ప్రజలు చక్ర బంధంలో బందీలయ్యారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు భంగం వాటిల్లిందని, ఆయన స్ఫూర్తి ని అందుకునేందుకు కె.సి.ఆర్ అంబేద్కర్ పేరు రాష్ట్ర సచివాలయానికి పెట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి మాట్లాడుతూ సచివాలయానికి అంబేద్కర్ పేరుపెట్టి దళిత బహుజన ఆత్మగౌరవం కె.సి.ఆర్ పెంచారని కొనియాడారు. టి. సమైక్య రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవ రావు, బుద్ధ వనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్యలు మాట్లాడుతూ కె.సి.ఆర్‌కు దళితుల బడుగు బలహీన వర్గాల పట్ల సహజంగా నే సానుభూతివుందని 2003 లోనే ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ సమస్యపై సి.పే.ఎం వారితో కలసి ఉద్యమించేయారని గుర్తు చేశారు ఆంధ్ర జ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్‌కు చిన్న రాష్ట్రాల పట్ల ఉన్న సానుకూలత వల్ల తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్న భావనతో నే కె.సి.ఆర్ ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు రవీం దర్, కాకతీయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు రమేష్,మహిళ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు విజ్జు లత, రాష్ట్రం లోని ఇతర విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం దేశానికే ఆదర్శమన్నారు. టీఎస్‌పీఎస్సీ మాజీ చైర్మె న్ గంటా చక్రపాణి మాట్లాడుతూ అంబేద్కర్ భారీ విగ్రహం ఏర్పాటు, సచివాలయానికి అంబేద్కర్ నామకరణం చేయడం విప్ల వాత్మక నిర్ణయాలని ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం ప్రవేశ పెట్టారు. ప్రబుద్ధ భారత్ జాతీయ అధ్యక్షుడు నర్రా రవి కుమార్ అధ్యక్షత వహించిన సభలో ఢిల్లీ వసంత్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

25 అంశాలను వెంటనే అమలు చేయాలి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ పరిధిలో కుక్కల నియంత్రణకు ఏర్పాటైన హైలె వల్ కమిటీ సభ్యులు సిఫార్స్ చేసిన 26 అంశాలలో 25 అంశాలు అమలు చేయాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జోనల్ కమిషనర్లు, శానిటేషన్ అడిషనల్ కమిషనర్, హైలెవల్ కమిటీ సభ్యు లతో కలిసి మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయ ర్ మాట్లాడుతూ ఆర్థికపరమైన అంశాలను కౌన్సిల్‌లో తీర్మా నం చేసి ప్రభుత్వ ఆమోదానికి పంపించడం జరుగుతుం దని, మిగతా అంశాలు వెంటనే అమలు చేయాలని అధికారు లను ఆదేశించారు. కుక్కల నియంత్రణ చర్యలతో పాటు శానిటేషన్ మెరుగుపరిచేందుకు వచ్చే వారం ఏర్పాటు చేసే సమావేశంలో చర్చించడం జరుగుతుందని మేయర్ పేర్కొన్నారు. అంతకు ముందు శానిటేషన్ పై జరిగిన సమా వేశంలో శానిటేషన్ మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవా లని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు చెత్త తొలగించడం, దాంతో పాటుగా హోటల్, ఫంక్షన్ హాల్స్, రెస్టారెంట్ల ఆహార వ్యర్థాలను వెంటనే తరలించేందుకు ఒక్కొ క్క హోటల్‌కు, ఫంక్షన్ హాల్‌కు ఒక వాహనం కేటాయిం చాలని అదేవిధంగా హోటళ్లు, ఫంక్షన్ హాల్స్ వివరాలను సేకరించి నివేదిక అందజేయాలని శానిటేషన్ ఇన్‌చార్జి, అడిషనల్ కమిషనర్ ను ఆదేశించారు. రాంకీ ద్వారా సెకండరీ చెత్త సేకరణ మరింత మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సమావేశంలో హై లెవెల్ కమిటీ సభ్యులు రాజశేఖర్ రెడ్డి, శ్రవణ్, రజిత పరమేశ్వర్ రెడ్డి, సీఎస్ రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్, మిర్జా ముస్తఫా బేగ్, సయ్యద్ సోహెల్ ఖాద్రి, పద్మ, జోనల్ కమిషనర్లు రవి కిరణ్, శంకరయ్య, శ్రీనివాస్ రెడ్డి, పంకజ, మమత, అశోక్ సామ్రాట్, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్. జోనల్ డిప్యూటీ డైరెక్టర్లు, వెటర్నరీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేర్ హియరింగ్ క్లినిక్స్‌లో తక్కువ ధరకే వినికిడి యంత్రాలు

నవతెలంగాణ -సుల్తాన్‌బజార్



మలక్‌పేట్‌లో వినికిడి యంత్రాల క్లినిక్ ప్రారంభించి.. కేర్ హియరింగ్ క్లినిక్‌లో వినియోగదారులకు సేవలు అందిస్తూ.. వారి నమ్మకాన్ని పొందుతూ ముందుకు వెళ్తోంది కేర్ హియరింగ్ క్లినిక్స్. నగరంలోని 10 ప్రాంతాల్లో క్లినిక్స్ ఏర్పాటు చేసి సేవలు అందిస్తోంది. చంపాపేట్ ప్రాంతానికి చెందిన శవణ్ రానా ఎంతో కష్టపడి నల్గొండ చౌరస్తా సమీపంలో మెట్రో పిల్లర్ నెంబర్ 1429 వద్ద కేర్ హియరింగ్ క్లినిక్‌ను 2021లో ప్రారంభించారు. వినికిడి యంత్రాలు అవసరం ఉన్న వారికి నాణ్యమైన వినికిడి యంత్రాలను అందిస్తూ వారి మన్ననలను పొందుతు న్నారు. అలాగే ఆ యంత్రాలకు రెండేండ్ల గ్యారెంటీ ఇస్తు కొద్దికాలంలోనే వినియోగదారుల విశ్వాసాన్ని చురగొన్నారు. అనంతరం వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని డిమాండ్‌కు తగ్గట్టు హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో 10 కేర్ హియరింగ్ క్లినిక్స్‌ను వారు ఏర్పా టు చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చే వినియోగదారులకు నాణ్యమైన వినికిడి యంత్రాలు, తక్కువ ధరకే అందించాలనే ఉద్దేశంతో సేవాభావంతో ముందుకు వెళ్తున్నాడు.

కేర్ హియరింగ్ క్లినిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఫౌండర్ శవణ్ రానా తక్కువ కాలంలోనే వినియోగదారుల మద్దతుతో 10 శాఖలను ఏర్పాటు చేసి 30 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మార్కెట్ ధర కన్నా 25 శాతం నుంచి 35 శాతం తక్కువ ధరకే వినికిడి యంత్రాలను అందిస్తున్నారు. రూ. 12 వేల నుంచి రూ.4 లక్షల ఖరీదు చేసే వివిధ రకాల కంపెనీలకు చెందిన వినికిడి యంత్రాలు వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నాడు. వినికిడి లోపం గల వినియోగదారుల అవసరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 7799539953 అందుబాటులో ఉంచి మరింత మందికి చేరువవుతున్నారు. పుట్టుకతో మాటలు రాని చిన్నారులకు స్పీచ్ థెరఫీ కోర్సులు కూడా నిర్వహిస్తూ చిన్నారులకు మాటలు వచ్చేలా చేస్తు న్నారు. ఇక్కడ వారి వద్ద నుంచి నామమాత్రపు ఫీజు తీసుకుంటు న్నారు. లాభాపేక్ష లేకుండా సామా జిక సేవ అందించాలనే లక్ష్యంతోనే కేర్ హియరింగ్ క్లినిక్స్ ప్రారంభిం చామని శవణ్ రానా చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని కొత్త వినికిడి యంత్రాలను అందుబాటులో ఉంచుతామని వారు. తెలిపారు. వినియోగదారులు మా క్లినిక్ ను సందర్శించాలని కోరారు.



రంజాన్ సందర్భంగా అజ్మీర్ ఓయో హొటల్స్ ఉచిత వసతి

నవతెలంగాణ - హైదరాబాద్

పవిత్రమైన రంజాన్ మాసం ఆచరించేవారికి తమ వంతు మద్దతు అందించడంలో భాగంగా, అజ్మీర్‌లోని రెండు ఓయో హొటల్స్, హొటల్ వైభవ్, హొటల్ జెసీ ప్యాలెస్‌లు ఉచిత వసతి సౌకర్యాలను అందిస్తున్నాయి. ఈ స్కీమ్‌ను, అతి పవిత్రమైన రంజాన్ మాసంలో ఖ్వాజా మొయినుద్దీన్ ఛిస్తీ దర్గా వద్ద మతపరమైన ప్రార్థనలు చేసే వారికి సహాయపడేందుకు తీసుకువచ్చారు. ఈ హొటల్స్ నయా బజార్ వద్ద దర్గాకు అతి సమీపంలో ఉన్నాయి. రంజాన్ తొలి రోజు ప్రారంభం నుంచి హొటల్ వైభవ్, హొటల్ జెసీ ప్యాలెస్‌లు ఉచిత వసతిని భక్తులకు అందిస్తున్నాయి. ఈ ఆఫర్ వినియోగించుకున్న యాత్రికులకు కాంప్లిమెంటరీగా ఇఫ్తార్ విందును కూడా అందిస్తున్నారు. అతిథులు తమ వసతిని ఓయో యాప్ లేదా ఓయో వెబ్‌సైట్ లేదా హొటల్ యొక్క రిజర్వేషన్ బృందంను సంప్రదించి బుక్ చేసుకోవడం లేదా మరింతగా ఈ ఆఫర్ గురించి తెలుసుకోవడం చేయవచ్చు.

ఆమెజాన్‌లో 6 నుండి 9 ఏప్రిల్ వరకు 'హోమ్ షాపింగ్ స్ప్రీ'

నవతెలంగాణ - హైదరాబాద్

ఈ వేసవి కాలంలో మీ ఇంటిలో వెలుగులు నింపండి. ప్రెస్టీజ్ వారి మద్దతుతో ఆమెజాన్.ఇన్ పై 'హోమ్ షాపింగ్ స్ప్రీ' తో సౌకర్యవంతం చేయండి. 6 నుండి 9 ఏప్రిల్ 2023 వరకు కస్టమర్స్ వాటర్ బాటిల్స్, లంచ్ బాక్సెస్, డీప్ ఫ్రీజర్స్, కూలర్స్, ఫ్యాన్స్, ఇన్వెర్టర్స్, బెడ్ షీట్స్, కర్టెన్ లైన్స్, వాటర్ డిస్పెన్సర్స్ వంటి హోమ్, కిచెన్ ఉత్పత్తులు యొక్క విస్తృతమైన శ్రేణి సహా ఈ వేసవి కాలంలో తప్పనిసరిగా ఉండవలసిన వస్తువులు పై 70% వరకు ఉత్తేజభరితమైన డీల్స్ మరియు ఆఫర్స్ పొందవచ్చు.

ఐకియాలో గోక్‌వల్లా కలెక్షన్

నవతెలంగాణ - హైదరాబాద్

మీ స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో సన్నిహిత సమావేశాలు లేదా ఇంటి వద్ద భారీ ఇఫ్తార్ పార్టీలను జరుపుకునేందుకు పవిత్ర రంజాన్ మాసం ఒక అవకాశాన్ని అందిస్తుంది. కొత్త ఐకియా కలెక్షన్ గోక్‌వల్లా ఇంట్లో మీ రంజాన్ వేడుకలకు లేదా పండుగల కోసం మీ ఇంటిని అలంకరించుకునేందుకు అనువైనవి. ఈ కలెక్షన్ ఇస్తాంబుల్‌లోని ఐకానిక్ బ్లూ మసీదు, మొరాకో ఆర్కిటెక్చర్ మరియు డిజైన్ ఎలిమెంట్స్ నుంచి పొందిన ప్రేరణతో తయారయ్యాయి. కలెక్షన్‌లో ప్లేటర్‌లు, సర్వింగ్ స్టాండ్‌లు, బౌల్స్ మరియు టీ ఉపకరణాల నుంచి సోఫా, ఫ్లోర్ కుషన్‌లు, కర్టన్‌లు మరియు ఇఫ్తార్ పార్టీ వేడుకలు లేదా ఈద్ సందర్భంగా ఇంట్లో అతిథులకు ఆతిథ్యం ఇచ్చేందుకు అనువైనవి. ఈ కలెక్షన్ హైదరాబాద్, ముంబై మరియు బెంగళూరులోని ఐకియా స్టోర్‌లతో పాటు ఐకియా వెబ్‌సైట్ మరియు ఐకియా యాప్‌లో అందుబాటులో ఉంది.

పేపర్ లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి

- ప్రొఫెసర్ హర గోపాల్



నవతెలంగాణ-బంజారాహిల్స్

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ అసలు దోషులను కఠినంగా శిక్షించాలని ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ, టీఎస్‌పీఎస్సీ విశ్వసనీయత, నిరుద్యోగుల భవిష్యత్తుపై మంగళవారం తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు ఏ నినాదంతో మొదలైందో ఆ నినాదాన్ని పూర్తిగా పాతరేసి నియంత పాలన చేస్తున్నారని విమర్శించారు. మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి మాట్లాడుతూ.. 100 మంది ఉన్న బాలికల పాఠశాలలో ఒక మరుగుదొడ్డి ఉంటే కనిపించడం లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులు పాఠశాలల స్థలాలు కబ్జాలు చేయడం కనిపించడం లేదా? అని నిలదీశారు. కనీసం ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ లేకుండా పాఠశాలలు ఉన్నాయని అన్నారు. విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ కె చక్రధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు, సామాజికవేత్తలు, వివిధ పార్టీ నాయకులతో కలిసి చర్చలు కొనసాగించి రాష్ట్రవ్యాప్తంగా తమ కార్యాచరణ మొదలు పెడతామని తెలిపారు. డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లింగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి, పబ్లిక్ కమిషన్‌కు తెలియకుండా పేపర్ లీకేజీ ఎలా జరుగుతుందో 30 లక్షల మంది యువతకు సమాధానం ఇవ్వాలన్నారు. మెయిల్ ఐడీలు ఇతర కంప్యూటర్‌లో ఓపెన్ చేయడానికి పాస్‌వర్డ్ అడిగే ఈ రోజుల్లో పేపర్ లీకేజీ అతి చిన్న ఉద్యోగుల వల్ల జరిగిందనడం విడ్డూరంగా ఉందన్నారు. డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ.. గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో ఉద్యోగాలు ప్రకటించని ప్రభుత్వం ఎన్నికల సమయం రాగానే ఉద్యోగాలు గుర్తొచ్చి ఏకధాటిగా ప్రకటనలు చేసి పేపర్ లీకేజీల ఉదాంతంతో నిరుద్యోగుల ఉసురు పోసుకుంటున్నదన్నారు. యువతతో పెట్టుకోవద్దని.. శ్రీలంక అధ్యక్షునికి పట్టిన గతి సీఎం కేసీఆర్‌కు పడుతుందని హెచ్చరించారు. టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ..నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రకటించడంతోపాటు రాజ్యాంగంలోని ఆర్టికల్ 41 ప్రకారం ఉద్యోగ చట్టం తీసుకురావాలన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, ఆజాద్, మహేష్‌లు మాట్లాడుతూ.. ఎన్నికలు వచ్చాయని ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా పర్యటిస్తూ వివిధ రాష్ట్రాల వారిని ప్రగతి భవన్ కు ప్రత్యేకంగా తీసుకువచ్చి మూలాఖాతులు చేస్తున్న ముఖ్యమంత్రికి ఆనాటి ఉద్యమ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు గుర్తు రావడం లేదా అని ప్రశ్నించారు.

తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ.. టీఎస్పీఎస్సీ పై పూర్తిగా నమ్మకం కోల్పోయిన రాష్ట్ర యువత తిరిగి దాని నుంచి ఎటువంటి ఉద్యోగ ప్రకటన వచ్చిన రాయకూడదని విషయాన్ని స్పష్టంగా తెలియజేయడానికి కమిటీ ప్రయత్నిస్తుందని చెప్పారు. ఈనెల 6న నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు కమిటీ తెలిపింది. ప్రొఫెసర్ కె లక్ష్మీనారాయణ ,రాష్ట్ర పివైఎల్ ప్రధాన కార్యదర్శి కేఎస్ ప్రదీప్ పాల్గొని మాట్లాడారు.

శామ్‌సంగ్ నుంచి సాల్వ్ ఫర్ టుమారో రెండవ సీజన్ ప్రారంభం

నవతెలంగాణ - హైదరాబాద్

ఈ రోజు ప్రారంభించిన శామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో అనే తన జాతీయ విద్య, ఆవిష్కరణ పోటీ రెండవ సీజన్ కోసం ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ వారి(ఎంఇఐటివై వారి) స్టార్టప్ హబ్ మరియు ఫౌండేషన్ ఫర్ ఇనొవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ (ఎఫ్ఐటిటి), ఐఐటి ఢిల్లీలతో భాగస్వామ్యాన్ని శామ్‌సంగ్ ఇండియా ప్రకటించింది. సాల్వ్ ఫర్ టుమారో ద్వారా శామ్‌సంగ్, భారతదేశపు యువతలో ఆవిష్కారణాత్మక ఆలోచనా సంస్కృతిని, సమస్య పరిష్కార సంస్కృతిని పెంపొందించటానికి సంకల్పించింది. భారతదేశపు అతి పెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ వారి ఫ్లాగ్ షిప్ సిఎస్ఆర్ కార్యక్రమం, ఆవిష్కరణాత్మక పరిష్కారాల శక్తిని, జీవితాలను మార్చగల, బలమైన సామాజిక ప్రభావాన్ని కలిగించగల సామర్థ్యాన్ని గుర్తించి, శామ్‌సంగ్ వారి పవరింగ్ డిజిటల్ ఇండియా విజన్‌ను బలోపేతం చేస్తుంది.

బిబా ఎథ్నిక్ వేర్ కలెక్షన్ తో మీ ఈద్ న్యూ లుక్

నవతెలంగాణ - హైదరాబాద్

ఈద్ వేడుక చేసుకోవడానికి మనం సిద్ధమవుతున్న వేళ, మన వ్యక్తిత్వం చూపే ఔట్‌ఫిట్‌ను ధరించడం ముఖ్యం మాత్రమే కాదు, ఆ సందర్భపు ప్రాముఖ్యతను సైతం గౌరవిస్తుంది. బిబా వద్ద, మేము ప్రతి వ్యక్తి యొక్క అవసరాలను తీర్చే అద్భుతమైన ఎథ్నిక్ శ్రేణి దుస్తులను అందించగల మా సామర్థ్యానికి మేము గర్విస్తున్నాము. మా తాజా కలెక్షన్‌లో సంప్రదాయ డిజైన్లు మరియు సమకాలీన శైలి అత్యంత అందంగా మిళితమై ఉంటాయి. మరింతగా క్లాసిక్ లుక్ కోరుకునే వారికి కాలాతీత కుర్తాలు, సల్వార్ సూట్లు మరియు అనార్కలి వంటివి ఈద్‌కు అత్యుత్తమంగా సరిపోతాయి. ఈ వస్త్రాలు జరీ వర్క్ మరియు సూక్ష్మమైన అలంకారాలు వంటి సొగసైన వివరాలతో అలంకరించబడి ఉంటాయి. ఇవి ఆడంబరం మరియు విలక్షణతను ప్రదర్శిస్తాయి.



పేదల వైద్యానికి కేసీఆర్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుం దని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం నల్లకుంట డివిజన్ చెందిన చిన్నారి గుండెకు సంబంధించిన ఆపరేషన్‌కు సీఎంఆర్ఎఫ్‌కు అప్లై చేయగా మంత్రి హరీశ్‌రావు సహకారంతో మంజూరైన రూ. 60,000 చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. -అంబర్‌పేట

ఓయూ ఎస్ఈ సస్పెన్షన్

నవతెలంగాణ-ఓయు

ఉస్మానియా విశ్వవిద్యాలయం సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ), దేవిదాస్ జైజర్ పై 6 నెలలు సస్పెన్షన్ వేటు వేశారు. ఈ మేరకు షీల్డ్ కవర్ ఉత్తర్వులు ఆయనకు జారీ చేశారు .సస్పెన్షన్‌పై పూర్తి స్థాయిలో వివరాలు తెలియాల్సి ఉంది. దీనిపై త్వరలోనే కమిటీ వేస్తారని తెలిసింది. ఇక దేవి దాస్ మాట్లాడుతూ. తనకేం సంబంధం లేదు..న్యాయం గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక ఓయూలో ప్రో.అరుణ జ్యోతి, ఇటీవలే రోజా రాణి, ఇప్పుడు, దేవి దాస్, ఇటీవల పదవీ విరమణ చేసిన ప్రో.అన్సారీలు తమకు అన్యాయం జరిగిందంటూ ఎస్ఈకు వ్యతిరేకంగా ఇటీవలె ఉద్యమించారు.

బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని పోచారం మున్సిపల్ కౌన్సిలర్ గొంగళ్ల మహేష్, బీఆర్ఎస్ నాయకుడు గొంగళ్ల బాలేష్ అన్నారు. నాగారం మున్సిపల్ రాంపల్లి గ్రామంలోని అయ్యప్ప నగర్ కాలనీలో బద్దం శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం శివపార్వత టీం ఆధ్వర్యంలో చలివేంద్రంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొండకళ్ల శేఖర్, జి.శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రాజరమేష్, తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం స్మశాన వాటికలో మౌలిక వసతుల ఏర్పాట్లపై సమీక్ష

నవతెలంగాణ-కాప్రా



మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోనీ నోమ కల్యాణ మండపం పక్కనే ఉన్న గౌడ సంఘం వారి స్మశాన వాటికలో మౌళిక వసతుల ఏర్పాట్లపై జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించి సమీక్షించిన స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. సమస్యలపై స్పందించిన ప్రభుదాస్ అధికారులతో చర్చించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, స్థానిక నాయకులు డీ.రాజు గౌడ్, ఎం.బాలరాజు గౌడ్, కె.బాలరాజు గౌడ్, రంగు ప్రసాద్, సాయి గౌడ్, విజయ్, బీఆర్ఎస్ నాయకులు టీ.శ్రీనివాస్, కొయ్యడ జయపాల్, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్



ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. మంగళవారం అమీర్‌పేట డివిజన్‌లోని శివబాగ్ కాలనీలో మంత్రి వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ రాత్రివేళల్లో బర్త్ డే వేడుకల పేరుతో రోడ్లపై డీజే సౌండ్‌లు, కేక్ కటింగ్‌లు అంటూ కాలనీ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంత్రికి పిర్యాదు చేశారు. అలాంటి వారు ఎవరైనా సరే ఉపేక్షించవద్దనీ, వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఇన్‌స్పెక్టర్ సైదులును మంత్రి ఆదేశించారు. అనంతరం కాలనీలోని పార్కును సందర్శించి పార్క్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులను ఆదేశించారు. పార్క్‌లో వాకింగ్ ట్రాక్ నిర్మాణంతోపాటు, మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని చెప్పారు. పార్క్‌లో ఒక బోర్‌వెల్ కావాలని కోరగా, వెంటనే బోర్ వెల్ ఏర్పాటు చేయిస్తామని హామీనిచ్చారు. 3 నెలల్లో పార్కును అద్భుతంగా అభివృద్ధి చేసి కాలనీ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కాలనీలో రోడ్డు నిర్మించాలని కోరగా, వాటర్, డ్రైనేజీ లైన్‌లు ఏర్పాటు చేసిన అనంతరం రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పార్క్ స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని కాలనీ వాసులు కొందరు మంత్రి దృష్టికి తీసుకురాగా, స్పందించిన మంత్రి పార్కులు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసే వారి విషయంలో ప్రభుత్వం చాల సీరియస్‌గా వ్యవహరిస్తుందనీ, పార్క్ విషయంలో ఎలాంటి ఆందోళన చెందొద్దని మంత్రి వారికి భరోసా ఇచ్చారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, మోహన్, వాటర్ వర్క్స్ హరి శంకర్, హార్టికల్చర్ శ్రీనివాస్, కాలనీవాసులు రాజు, అర్జున్‌రావు, సంజీవరావు, మధు, అనిల్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

డివిజన్‌లో సాయన్న కుమార్తెలు పర్యటన



నవతెలంగాణ-కంటోన్మెంట్

మోండా డివిజన్‌లోని ప్రజా సమస్యలను పరిశీలించేందుకుగాను మంగళవారం దిగంబత ఎమ్మెల్యే సాయన్న కుమార్తెలు లాస్య నందిత, నివదిత బీఆర్ఎస్ నాయకులతో కలిసి డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. తొలుత నెహ్రూనగర్ పార్క్ వాకర్స్‌తో కలిసి పార్కును సందర్శించారు. వర్కర్స్ అసోసియేషన్ మెంబెర్స్ పిల్లల కోసం ప్లేపార్క్, మెయిన్ గేట్, గజీబా లాంటి పల్లు సమస్యలను వివరించారు. వారి సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ అనంతరం శివాజీనగర్ డొకోలమ్మ ప్రాంతంలో పర్యటించారు. కంటి వెలుగు శిబిరాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, ఆలయ కమిటీ చైర్మన్లు, మార్కెట్ డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పరీక్షలు రాయండి



- రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్
- ఎస్ఐ రాతపరీక్షలకు భద్రతా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి విజయం సాధించాలని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ అభ్యర్థులను కోరారు. త్వరలో జరగనున్న సబ్-ఇన్‌స్పెక్టర్ల తుది రాత పరీక్షలకు భారీ భద్రత ఏర్పాటు చేయాలని అధికారులను సీపీ ఆదేశించారు. నేరేడ్మెట్‌లోని సీపీ కార్యాలయంలో పరీక్షా నిర్వాహకులు, నోడల్ ఆఫీసర్లతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ మాట్లాడుతూ ఈ నెల 8, 9 తేదీల్లో ఎస్ఐ తుది రాత పరీక్షలు నిర్వహించడానికి తెలంగాణ పోలిస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్ణయించిందనీ, అభ్యర్థులకు హాల్ టికెట్ల జారీ ప్రక్రియ కూడా ప్రారంభమైందని తెలిపారు. పరీక్షా నిర్వహణ కేంద్రాలుగా ఎంపిక చేయబడిన కళాశాలలు నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. మహిళా అభ్య ర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగిన విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇన్విజిలేటర్‌లకు అభ్యర్థుల బయోమెట్రిక్ హాజరు నమోదు చేసే విధానం మీద శిక్షణ ఇవ్వాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ముందుగానే హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలనీ, పరీక్ష రోజు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని కోరారు. చివరి నిమి షంలో ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని పరీక్షలకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ సత్యనారాయణ, అదనపు క్రైమ్ డీసీపీ శ్రీనివాస్, అదనపు డీసీపీ అడ్మిన్ నర్మద, ఇతర పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి : నందికంటి శ్రీధర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు మల్కాజిగిరి నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర లో ఆయన పాల్గొన్నారు. మంగళవారం 25వ రోజు మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్కాజిగిరి (మహంకాళి గుడి), ముస్లిం బస్తీ, కుమ్మరి బస్తీ, నరసింహా రెడ్డి నగర్, రాజీవ్ గాంధీ నగర్‌లో ఆయన పాదయాత్ర చేశారు. ఇంటి ఇంటికీ వెళ్లి స్థానిక ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. 57 ఏండ్లకే ఆసరా పెన్షన్ ఇస్తామని మోసం చేశారని తెలిపారు. కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేకపోతున్నారని విమర్శించారు. ఈ సారి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందనీ, తమ ప్రభుత్వం వచ్చాక అన్ని సమస్యలను పరిష్కారిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ జీడి శ్రీనివాస్ గౌడ్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్ గౌడ్, చందు, సీనియర్ నాయకులు సిరిగిరి నర్సింగ రావు, పోల్కం వెంకటేష్, రాములు, ఎండి అలీ, గుత్తి రాంచందర్, సురేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'తో అంధత్వ నివారణ

నవతెలంగాణ-జవహర్‌నగర్



కంటి వెలుగు కార్యక్రమంతో అంధత్వ నివారణ అని మేయర్ మేకల కావ్య అన్నారు. మంగళవారం కార్పొరేషన్‌లోని 22వ డివిజన్ కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఆఫీస్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆంధత్వ నివారణ కోసం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనా దక్షతకు రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధే నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాంచందర్, కో-ఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, శిబిరం మెడికల్ ఆఫీసర్ అజీజ్, స్వేచ్ఛా వేదిక సొసైటీ డైరెక్టర్ రాజుయాదవ్, ఏఎన్ఎంలు, మెడికల్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

'అధిక బరువు సమస్యను పరిష్కరించాలి'

నవతెలంగాణ-కంటోన్మెంట్



అధిక బరువు సమస్యను పరిష్కరించాలి బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ హమాలీల యూనియన్ అధ్యక్షులు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ అధ్యక్షతన మంగళవారం హమాలీలు, యూనియన్ ప్రతినిధులు మార్కెట్ చైర్‌పర్సన్ హరిక ఆనంద్‌గౌడ్, కార్యదర్శి శ్రీనివాసులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ అనేక పోరాటాలు నిర్వహించి బస్తా బరువు 50 కేజీలు ఉండాలి అనే నిబంధనను సాధించుకున్నప్పటికీ అధికారులు, వ్యాపారులు, రైతుల కోరిక మేరకు 70 కేజీల వరకు నిబంధన ఏర్పాటు చేసినప్పటికీ దాన్ని సైతం అతిక్రమించి హమాలీలతో అధిక బరువు ఉన్న బస్తాలను మోపిస్తున్నారనీ, ఇది కార్మిక నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. గతంలో అధిక బరువు బస్తాలు మోయటంతో దాదాపు నలుగురు హమాలీలు గుండెపోటుతో మార్కెట్ ఆవరణలో చనిపోయారని గుర్తు చేశారు. ఐఎల్ఓ నిబంధన కార్మిక నిబంధనల ప్రకారం కూడా బస్తాల బరువు 50 కేజీలకు మించి ఉండకూడదని వారు తెలిపారు. అలాగే మార్కెట్లో యాడ్‌లో అనేక సమస్యలతో హమాలీలు సతమతమవుతున్నారని తెలిపారు. రాత్రి సమయంలో హమాలీలకు కనీస సౌకర్యాలు ఉండటం లేదనీ, దోమల బెడద అధికంగా ఉన్నదనీ, ఇలాంటి వాటితో హమాలీలు అనారోగ్య బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని వివరించారు. హమాలీలకు ప్రతి ఏడాదీ ఇవ్వాల్సిన యూనిఫామ్స్ కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎల్లయ్య, కోట కొమురయ్య, ఏనుగుల గట్టయ్య, పొన్న రాజు, రాజయ్య, సమ్మయ్య, లింగం, తదితరులు పాల్గొన్నారు

కమలాలయ ఎన్‌క్లేవ్, ఏడబ్ల్యూహెచ్ఓ కాలనీల్లో జిమ్ సెంటర్లు ప్రారంభం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వెంకటాపురం డివిజన్‌లోని ఏడబ్ల్యూహెచ్ఓ కాలనీలో మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన హరితహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రూ.8 లక్షలతో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. కమలాలయ ఎంక్లేవ్‌లో రూ.10 లక్షలతో ఓపెన్ జిమ్‌ను కూడా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికుల వినతి మేరకు కాలనీలో కావాల్సిన మౌలిక సదుపాయాలను సంబంధిత అధికారులతో మాట్లాడి కల్పిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో వేద్ విహార్ సొసైటీ సభ్యులు, కమలాలయ ఎన్‌క్లేవ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, జనరల్ సెక్రెటరీ డివిఎస్ శర్మ, కాలనీ వాసులు, స్థానిక నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్ భాస్కర్, మల్లెల శివ, రఘునాథ్, లక్ష్మణ్, శ్యాంసుందర్, ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రావు, ఈఈ రాజు, ఏఈ అరుణ్, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆయా కాలనీల్లో కార్పొరేటర్ పర్యటన

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



133 మచ్చబొల్లారం డివిజన్‌లోని సాయి సూర్య కాలనీ, రాయల్ ఎన్‌క్లేవ్‌లో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ రెండు కాలనీల మధ్య కొన్ని సమస్యలను పరిష్కరించారు. అనంతరం కొంపల్లి లింక్ రోడ్డులోని బృందావన్ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా చెట్ల కొమ్మలు నరికివేత, బీటీ రోడ్లకు మరమ్మతులు, ప్యాచ్ వర్క్‌లు, బోర్‌వెల్, జిమ్ తదితర సమస్యలను పరిష్కారం చేయాలని స్థానికులు కోరారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు డీఈ మహేష్, యూబీడీ వర్క్ ఇన్‌స్పెక్టర్లు నవీన్, కాలనీవాసులు తండా శ్రీనివాస్‌రెడ్డి, నాయుడు, గోపాల్‌గౌడ్, సతీష్‌కుమార్, శంకర్, శ్రీనివాస్‌రావు, ప్రభాకర్, యాదగిరి, వెంకటేష్, బాలయ్య, టీఆర్ఎస్ నాయకులు సురేందర్‌రెడ్డి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

కరుమారియమ్మ ఆలయం వద్ద అన్నదానం



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసర గ్రామంలో స్థిరపడిన తమిళ సోదరులు కీసర గుట్ట రోడ్డులోని శ్రీ కరుమారియమ్మ తల్లి ఆలయంలో మంగళవారం బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కీసర గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ నాయకులు రామిడి స్వప్న విజయ్ రెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ బోనాల వేడుకలకు టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ తో పాటు కలసి హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని, తమిళ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు బండ్లగూడ నాగేష్ గౌడ్, చిక్కుడు రమేష్, దయానంద్ గౌడ్, నల్ల మధుసూదన్ రెడ్డి, సత్తి రెడ్డి, కృష్ణా రెడ్డి, పరమేష్ గౌడ్, నానావత్ సురేష్ నాయక్, బద్రి, లక్ష్మయ్యగౌడ్ పాల్గొన్నారు.

చిన్న నిర్లక్ష్యంతో పెద్దముప్పు : ఏసీపీ శంకర్‌రాజు

నవతెలంగాణ-సిటీబ్యూరో



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయనీ, చిన్న నిర్లక్ష్యంతో పెద్దముప్పు ఏర్పడే ప్రమాదముందని ఏసీపీ జి.శంకర్‌రాజు తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు కృషి చేయాలని కోరారు. మంగళవారం గోపాల్‌పురం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని విహాన్ కియా షోరూంలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో రోడ్డుభద్రత, ట్రాఫిక్ నిబంధనలపై వివరించారు. ఈ సందర్భంగా స్టాప్‌లైన్, రాంగ్‌రూట్, త్రిబుల్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌తో కలిగే ప్రమాదాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ముప్పును తెచ్చిపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, షోరూం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదలపై వ్యాపారులకు అవగాహన అవసరం

నవతెలంగాణ-బేగంపేట్



అగ్ని ప్రమాద నివారణపై ప్రజల్లో మరింత అవగాహన ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి మోహన్‌రావు అన్నారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ సమీపంలోని వ్యాపార సముదాయం చంద్రలోక్ కాంప్లెక్స్‌లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాద నివారణకు వాడే పనిముట్లను ఏవిధంగా ఉపయోగించాలో వారికి డెమో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ అధికారులు, సిబ్బంది, చంద్రలోక్ కాంప్లెక్స్ వ్యాపారులు, స్థానికులు పాల్గొన్నారు.

పేదల ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్ : కార్పొరేటర్

నవతెలంగాణ-కాప్రా



సీఎం కేసీఆర్ పేదల ఆపద్బాంధవుడని కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ అన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా, ఏఎస్ రావు నగర్, చర్లపల్లి డివిజన్‌లలో 58 జీవో కింద మంజూరైన ఇండ్ల పట్టాలను ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ లో 198 మంది లబ్దిదారులకు పట్టాలు అందాయన్నారు. సంక్షేమ పథకాల్లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉందన్నారు. ఏండ్ల నాటి పేదల కలలను జీవో 58, 59లతో సీఎం కేసీఆర్ సాకారం చేశారనీ, పేదలకు స్థలాలు క్రమబద్ధీకరణ చేయడం గొప్ప విషయమని చెప్పారు. పేదలకు పట్టాలు ఇవ్వడంతో వారిలో ధైర్యం పెరిగిందన్నారు. ప్రభుత్వ స్థలంలో గృహాన్ని నిర్మించుకున్నా సరైన పత్రాలు లేక ఇబ్బందులు పడ్డారనీ, 58 జీవోతో ఇండ్ల పట్టాలు వచ్చాయని తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు అప్లై చేసుకోవడానికి గడువు పొడిగించారనీ, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి, ఏఎస్‌రావు నగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ అధికారులు, చర్లపల్లి డివిజన్ ఇన్‌చార్జి నాగిళ్ళ బాల్ రెడ్డి, కనకరాజ్ గౌడ్, సాయిబాబా గౌడ్, బానుచందర్, దాసరి కనకయ్య బాలకృష్ణ, హరి నాయి, భాను, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి 119వ డివిజన్‌లో పలువురు లబ్దిదారులకు డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మంగళవారం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్యనగర్‌కు చెందిన భారతమ్మ రూ.60వేలు, ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన సుజాత రూ.60వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయక నిధి పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, జీఎస్ హరినాథ్, వార్డు మెంబర్ గడ్డం నర్సింగ్ రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రి యాదగిరి, పిట్ల రాజు, అశోక్ చారి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మూడురోజులపాటు దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి మూసివేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి ఈనెల 7 నుంచి 9వ తేదీవరకు మూడురోజులపాటు మూసి వేస్తున్నట్టు జీహెచ్ఎంసీ కమిషనర్ డి.ఎస్.లోకేష్ కుమార్ మంగళవారం తెలిపారు. కేబుల్ బ్రిడ్జి నిర్వహణను ఇంజనీర్లతో తనిఖీ చేయాల్సి ఉన్న నేపథ్యంలో ప్రత్యేక పరికరాలు, యంత్రాలు ఉపయోగిస్తామన్నారు. మూడు రోజుల పాటు వాహనదారులు, పాదచారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని కమిషనర్ కోరారు.

పరీక్ష పేపర్‌ల లీకేజీకి నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-హయత్‌నగర్

తెలంగాణలో నిరుద్యోగులతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, ఇటీవల టీఎస్‌పీఎస్‌సీలో 15పేపర్‌లు లీకేజీ మరువక ముందే 10వ తరగతి బోర్డ్‌లో కూడా పేపర్‌లు లీకేజీకి నిరసనగా మంగళవారం ఎల్బీ నగర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బీమిడి రామకృష్ణ మాట్లాడుతూ చేతకాని ఈ ప్రభుత్వం వెంటనే గద్దె దిగిపోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హయత్ నగర్‌లోని విజయవాడ జాతీయ రహదారిపై ప్రభుత్వం దిష్టిబొమ్మను ఎల్బీనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో దహనం చేశారు. ఎన్.ఎస్.యు.ఐ. నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినందుకు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యుత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పన్యాల జైపాల్ రెడ్డి, చామ అనుకిరణ్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీపాల్ రెడ్డి, రాజేష్, సగలి మధుసూదన్, ఆసిఫ్ అలి, పవన్, ప్రభోద్ పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

నవతెలంగాణ-తుర్కయాంజల్

అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు సీఎం సహాయ నిధి పథకం ద్వారా చేయూతనందిస్తూ, బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని డీసీసీబీ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లికి చెందిన కొంతం కృష్ణారెడ్డికి రూ.52వేలు, కమాటి లిఖితకు రూ.22వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం సత్తయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం నిరుపేదలకు వరంగా మారిందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే సదావకాశం లభిస్తోందన్నారు. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అనేకమంది బాధితులు ఈ పథకం ద్వారా లబ్దిపొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ఏనుగు అయ్యప్పరెడ్డి, కొండ్రు శ్రీనివాస్, మర్రి సంపతీశ్వర్‌రెడ్డి, కొంతం యాదిరెడ్డి, కందాడి కరుణాకర్‌రెడ్డి, గౌరిగె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ డయాలసిస్ సేవలు అందుబాటులోకి రావడంతో కిడ్నీ బాధితులకు హైదరాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన దూర, ఆర్థిక భారం తప్పనుందని తెలిపేందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ఘట్కేసర్ మున్సిపల్ ప్రజలకు సమయానుకూలంగా సేవలను పొందుతూ ఆరోగ్యాన్ని కాపాడుకునే వెసులుబాటు లభించింది. ఆస్పత్రిలో వైద్య శాఖ మంత్రి హరీష్‌రావు కృషితో కోటి రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రం ఘట్కేసర్ మున్సిపాలిటీ పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు



కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లిపావని జంగయ్య యదవ్ వైస్ చైర్మెన్ పలుగుల మాధవరెడ్డి సహకార బ్యాంక్ చైర్మెన్ సింగిరెడ్డి రాంరెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్లు చందుపట్ల వెంకటొరెడ్డి, బండారి ఆంజనేయులుగౌడ్, కొమ్మిడి అనురాధ, సల్లూరి నాగజ్యోతి నర్సింగ్ రావు, బర్ల శశికళ దేవేందర్ ముదిరాజ్, కడుపోల్లా మల్లేష్, జహంగీర్, బేతల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కో-ఆప్షన్ సభ్యులు బొట్టు అరుణ, బొక్క సురేందర్ రెడ్డి, వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ కోట్య నాయక్, వైద్య అధికారులు, మాజీ సర్పంచ్‌లు, బ్యాంకు డైరెక్టర్‌లు, ఆలయ డైరెక్టర్‌లు, మాజీ వార్డు సభ్యులు, వివిధ హోదాలలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధాలకమిటీ అధ్యక్షులు-కార్యదర్శులు కమిటీసభ్యులు బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పార్టీ వార్డ్ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు అభిమానులు పార్టీ కుటుంబ సభ్యులు ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

- టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్
- టీఎన్జీవో ఇఫ్తార్ విందుకు హాజరైన మంత్రులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు సేవరత్న డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్) ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా సంఘం ప్రాంగణంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, ఆబ్కారీశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, వక్ఫ్‌బోర్డు చైర్మెన్ మసిఉల్లా, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఇంతియాజ్ ఇషాక్, హజ్ కమిటీ చైర్మెన్ సలీం, ఉర్దూ అకాడమీ చైర్మెన్ తారిఖ్ అన్సారీ, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అయాచితం శ్రీధర్, బెవరేజెస్ కార్పొరేషన్ చైర్మెన్ గజ్జెల నగేష్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ సాయి చంద్, బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి దాసోజు శ్రవణ్, టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు ఎం.రాజేందర్, కార్యదర్శి ప్రతాప్, జిల్లా కార్యదర్శి విక్రమ్, కోశాధికారి జె.బాలరాజ్, సహాధ్యక్షుడు కె.ఆర్.రాజ్‌కుమార్, సభ్యులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, నరేష్ కుమార్, ఎం.ఏ.ముజీబ్, ఖాలెద్ అహ్మద్, సుజాత, గీత, శ్రీహరి బాబు, వైదిక్ శస్త్ర, శంకర్, ఎం.ఏ.ముఖీమ్ ఖురేషి, శ్రీధర్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, కార్యదర్శి ఖాదర్ బిన్ హాసన్ సహాధ్యక్షుడు ఎం.ఏ.ముజీబ్, సయ్యద్ జహంగీర్ పాషా, ఉస్మాన్ అలీ ఉస్మాని, రామకృష్ణ రెడ్డి, వహీద్, మహమ్మద్ ముస్తఫా షరీఫ్, లతీఫ్, జీషాన్ అలీ, చావుష్, వివిధ యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సుమారు 4 వేల మంది విందులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా సంఘం ప్రాంగణంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసముంటున్న తరుణంలో తెలంగాణ ప్రజలందరినీ చల్లగా ఉండాలని ఎలాంటి విపత్తులు రాకుండా కాపాడాలని, సమయానికి వర్షాలు కురవాలని, రైతులు ఆనందంగా ఉండాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలని ఆకాంక్షించారు. ఇఫ్తార్ విందుకు వచ్చిన అతిథులందరికి ధన్యవాదాలు తెలపడంతో పాటు క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- మేయర్ జక్క వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజల మౌలిక సదుపాయాల కల్పన కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం నాడు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ సాయి ప్రియకాలనీలో హెచ్ఎండబ్ల్యూఎస్, సీవరెజీ బోర్డు వారు సుమారు రూ.2 కోట్ల 50 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ పైపులైన్ల పనులను మేయర్ జక్క వెంకటొరెడ్డి, కార్పొరేటర్ బైటింటి శారద ఈశ్వర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవిలో ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా క్రమం తప్పకుండ మంచినీరు సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే నగర పరిధిలో రిజర్వాయర్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అవి పూర్తయితే రానున్న రోజుల్లో ప్రతిఇంటికీ 24 గంటలు మంచి నీరు సరఫరా చేసే విధంగా



ప్రణాళికలు చేపడుతున్నామన్నారు. అనంతరం డివిజన్‌లో దోమల నివారణలో భాగంగా ఇంటింటికీ దోమల మందు పిచికారి చేసే కార్యక్రమాన్ని మేయర్ జక్కవెంకట్ రెడ్డి, కార్పొరేటర్ బైటింటి శారద ఈశ్వర్‌రెడ్డి కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి, జలమండలి మేనేజర్ రమ్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో అనేక ప్రయోజనాలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్, బుద్ధనగర్ కమ్యూనిటీ హాల్‌లో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్ భీంరెడ్డి నవీన్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అమర్ సింగ్,డీఈఈ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ జానకి, నాయకులు పెంటయ్యగౌడ్, పప్పుల అంజిరెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్లు ఉండేలా చర్యలు

- సమీక్ష సమావేశంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

కార్పొరేషన్ పరిధిలో ఉన్న పబ్లిక్ టాయిలెట్లు నిరంతరం శుభ్రంగా ఉండేందుకు గాను ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మేయర్ జక్క వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారంనాడు కార్పొరేషన్ కార్యాలయంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పబ్లిక్ టాయిలెట్స్, ఎఫ్ఎస్టీపీ, చెరువుల సుందరీకరణ మరియు స్పెషల్ సానిటేషన్ మొదలైన అంశాలపై మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ డా.పి.రామకృష్ణరావు, డా. ఎం.స్నేహలత అసోసియేట్ ప్రొఫెసర్ ఏఎస్సీఐ (అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా) బృందంతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. పబ్లిక్ టాయిలెట్స్‌ను ఆధునీకరించడంతోపాటు దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు వంటి మౌలిక సదుపాయల కల్పించడం. మహిళల కోసం ప్రత్యేకంగా శానిటరీ ప్యాడ్ వెండింగ్ మెషిన్, బర్నింగ్ మిషన్ అందుబాటులో ఉంచడం, ఎప్పటికప్పుడు ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు ఫుట్ ఫాల్ మేజర్మెంట్ మిషన్, స్మెల్ డిటెక్టర్ మొదలైన ఆధునిక పరికరాల అమర్చడం, నగరంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా మరిన్ని మరుగుదొడ్లు నిర్మించి అందుబాటులోకి తీసుకురావడం, ప్రధానంగా పెద్ద మొత్తంలో మానవ వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రాంతాలు (అపార్ట్మెంట్స్, హోటల్స్, హాస్పిటల్స్, గేటెడ్ కమ్యూనిటీ) గుర్తించి వాటి వద్ద డీ సెంట్రలైసెడ్ ఎస్టీపీ నిర్మాణం లేదా వినియోగంలోకి తీసుకురావడం, సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసే సిబ్బంది కొరకు హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ కల్పించడం, చెరువుల శుద్ధీకరణలో భాగంగా పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించడంతోపాటు అనంతరం చెరువులో బయో డైజెస్టర్ వంటి ఆధునిక యంత్ర పరికరాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా నీటిని శుభ్రపరచడంతో పాటు నీటిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచడం, తద్వారా చెరువును మంచి నీటి చెరువుగా మార్చడం, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, మద్ది యుగేందర్ రెడ్డి, దింతిరి హరిశంకర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు బోడిగె రాందాస్ గౌడ్, ఇర్ఫాన్, నాయకులు మాడుగుల చంద్రారెడ్డి, బండి సతీష్‌గౌడ్, ఈశ్వర్‌రెడ్డి, అలవాల దేవేందర్ గౌడ్, జావీద్ ఖాన్, డీఈఈ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ జానకి, మేనేజర్ జ్యోతిరెడ్డి, ఏఈ బిక్షపతి, వినీల్, శశిప్రియ, ఎఫ్ఎస్ఎస్ఎం కోఆర్డినేటర్, సీడీఎంఏ - ఏఎస్సీఐ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

కరాటే ఛాంపియన్‌కు మంత్రి హరీశ్‌రావు అభినందన



నవ తెలంగాణ-సంతోష్‌నగర్

థర్డ్ ఏషియన్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2023 ఛాంపియన్‌గా నిలిచిన మయూరి పటేల్‌ను మంత్రి హరీష్‌రావు అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ క్రీడలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నందున ఎంతోమంది క్రీడాకారులు ఛాంపియన్లుగా నిలుస్తున్నారన్నారు. చిన్నారి మయూరి ఇటీవల గోవాలో జరిగిన 3వ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2023లో గోల్డ్ మెడల్ అవార్డు సాధించడం గొప్ప విషయమని, వచ్చే నెలలో జరిగే మలేషియా ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్‌లో మరిన్ని విజయాలు సాధించాలన్నా క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సహకారాలు ఎల్లపుడూ ఉంటాయన్నారు. మంత్రిని కలిసిన వారిలో, టీఆర్టీయు చంద్రయాన్ గుట్ట ఇన్‌చార్జి ఆకుల శ్రీనివాస్, కందుకూర్ సహకార బ్యాంక్ చైర్మెన్ దేవరశెట్టి చంద్రశేఖర్ పటేల్, ఆకుల మైలారం సర్పంచ్ గౌరిగే కలమ్మ రాజు మాజీ సర్పంచ్ నందీశ్వర్ పటేల్, మాజీ ఉపసర్పంచ్ పొన్న అంజయ్య, వార్డ్ మెంబర్ అల్లం వీరేష్ ఉన్నారు.

అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం నిరసన



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్టీ జాబితాలో ఏ ఇతర కులాలను చేర్చవద్దని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్టీ జాబితాలో ఇతర కులాలను కలపద్దని కోరుతూ మంగళవారం మల్లాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపింది. అనంతరం సంఘం చైర్మెన్ ఈ.ఆంజనేయులు, జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు పి.వి.రమణ, హరి రామ్ మాట్లాడుతూ ఇప్పటికే ఎస్టీలు విద్యా ఉద్యోగ రాజకీయ ఉపాధి రంగాల్లో చాలా వెనుకబడి ఉన్నారని, ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేరిస్తే తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు ఎస్టీ జాబితాలో ఇతర కులాలను కలపాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అంతేకాకుండా జాతీయ ఎస్టీ కమిషన్, సెంట్రల్ రిజిస్టర్ జనరల్, గిరిజన కేంద్ర మంత్రిత్వ శాఖ, సెంట్రల్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ ఇతర కులాలను ఆమోదించకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యకమంలో సంఘం ప్రతినిధులు శేషాద్రి, నాగార్జున, యామిని కుమార్, డాక్టర్ బాలాజీ నాయక్, అయ్యా నాయక్, వెంకటరమణ, బ్రహ్మయ్య, లాల్య నాయక్, ప్రసన్నకుమార్, శ్రీమన్నారాయణ, తౌడన్న, తిరుపతిరావు, సత్యనారాయణ, సత్యారావు, మద్దిలేటి వెంకటేశ్వర్లు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన ముఖ్యమంత్రి కేసీఆర్

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- 305 మందికి పట్టాల పంపిణీ

నవతెలంగాణ - మీర్‌పేట్

ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న నిరుపేదల జీవితాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులు నింపారని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్ దాసరి నారాయణరావు కాలనీలో జీఓ 58, 59 కింద రెగ్యులరైజ్ దరఖాస్తు పెట్టుకున్న 345 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేదలకు ఈ పట్టాలు చాలా ఉపయోగపడతాయని అన్నారు.

ఈ అవకాశం మరోసారి కూడా ఇవ్వడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఇప్పటికి రెగ్యులరైజ్‌కు పెట్టుకోనివాళ్లు ఉపయోగించుకోవాలని సూచించారు. భయం గుప్పిట్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల సాకారం కావడంతో చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇంత మంచి అవకాశం ఇచ్చి



సొంతింటి కల నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని ఎప్పుడు మరవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్డీవో సూరజ్‌కుమార్, బాలాపూర్ మండల తహసీల్దార్ జనార్దన్ రావు, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిద్దాల లావణ్య, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మాదరి సురేఖ రమేష్, కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు, నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు భారీగా ప్రజలు పాల్గొన్నారు.

ఎస్ఎన్డీపీ పనులు ఎందాకొచ్చాయి?

ప్రచారం ఘనం, ఆచరణ శూన్యం

కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు తుంగతుర్తి రవి

నవతెలంగాణ-బోడుప్పల్

లోతట్టు ప్రాంతాల ప్రజలకు వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేలా స్ట్రాటజీక్ నాల డెవలప్‌మెంట్ ప్రాజెక్టు (ఎస్ఎన్డీపీ) ద్వారా మూసీకి అనుసంధానం చేసేలా చేపట్టిన ప్రాజెక్టు పనులను ప్రారంభించి ఏడాది దాటినా ఇప్పటికీ అతీగతి లేదని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నారు. ఈ మేరకు మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లో వర్షాకాలంలో ఇండ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను ఎస్ఎన్డీపీ ప్రాజెక్టు ద్వారా రూ.110 కోట్ల వ్యయంతో నాలా పనులను ప్రారంభించామని, 2022 ఫిబ్రవరిలో రాష్ట్ర ఐటి మంత్రి కేటీఆర్ స్వయంగా ప్రారంభించిన ప్రాజెక్టు ప్రారంభమై ఏడాది దాటిన ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదని అన్నారు.



ఎస్ఎన్డీపీ పనుల కోసం గత రెండు వారాలుగా పర్వతాపూర్ ప్రధానమార్గం మూసివేయడం ద్వారా ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. కేవలం 20 మీటర్ల పైప్‌లైన్ వేయడానికి నెలల తరబడి సమయం తీసుకుంటే మొత్తం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందని రవి ప్రశ్నించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వచ్చే వర్షాకాలం నాటికైన లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గాను ఎస్ఎన్డీపీ పనులను చకచకా పూర్తిచేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

జీవో 58, 59లతో పేదలకు ఎంతో లబ్ది

మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-సరూర్‌నగర్

ఇల్లు లేని ప్రతి పేదవాడికి సంవత్సరాలుగా ప్రభుత్వ స్థలాలలో నివాసం ఉంటున్న వారికి ప్రభుత్వ జీవో నెంబర్ 58, 59తో ఎంతో లబ్ధి చేకూరుతుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం సరూర్‌నగర్ మండల కార్యాలయంలో 95 మందికి ఇండ్ల స్థలాల పట్టాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సరూర్నగర్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్, శంకర్ నగర్, అంబేద్కర్ నగర్‌లలో కొన్ని ఏళ్లుగా నివసిస్తున్నవారికి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, ఏ కారణంచేత అయినా దరఖాస్తు చేసుకొని దరఖాస్తు రిజెక్ట్ అయిన వారికి కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 30 వరకు ముఖ్యమంత్రి కేసీఆర్ సమయం ఇచ్చారని ఇలాంటి మంచి అవకాశాన్ని పేద ప్రజలు ఉపయోగించుకొని లబ్ధి పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు దయానంద్ గుప్తా, ఎగ్గే మల్లేశం, కందుకూర్ ఆర్డీవో సూరజ్, ఎమ్మార్వో జయశ్రీ, నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు బేరా బాలకిషన్ (బాలన్న), మురుకుంట్ల అరవింద్ శర్మ, గడ్డిఅన్నారం. మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రామ నర్సింహా గౌడ్, లోకసాని కొండల్ రెడ్డి, ఇంటూరి అంకిరెడ్డి, రాజేష్ గౌడ్, రాఘవేంద్ర గుప్తా, సుదర్శన్, సాజిద్, మహమ్మద్ సలీం, ఋషి, పాల్గొన్నారు.



నాదర్‌గుల్ రోడ్డు శంకుస్థాపనలో రాజకీయ రగడ

- రహదారి నిర్మాణ పనులకు మంత్రి హరీశ్ శంకుస్థాపన
- ప్రోటోకాల్ పాటించడం లేదని అధికారులపై మేయర్ ఆగ్రహం

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఎంతో కాలంగా అసంపూర్తిగా ఉన్న బడంగ్‌పేట్ నుండి నాదర్ గుల్ గ్రామం వరకు రహదారి నిర్మాణ పనులకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. మంగళవారం మహేశ్వరం నియోజక వర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గాంధీనగర్ నుండి నాదర్గుల్ ప్రభుత్వ పాఠశాల వరకు ప్రధాన రహదారికి మోక్షం లభించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం కేసీఆర్ ఆదేశం మేరకు రూ. 9కోట్ల హెచ్ఎండిఏ నిధులు కేటాయించి నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు పెద్దబావి ఆనందరెడ్డి, ఫ్లోర్ లీడర్ సుర్ణ గంటి అర్జున్, కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, ఇంద్ర సైనా, తోట శ్రీధర్ రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రామిరెడ్డి, లిక్కి మమత కృష్ణారెడ్డి, యాతం పవన్ యాదవ్, భాగ్యనగర్ రైతు సహకార సంఘం చైర్మెన్ మర్రి నరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు మర్రి జగన్ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు కుమార్ గౌడ్, ఇంద్రవెల్లి



యాదయ్య, బీసీ సెల్ అధ్యక్షులు కోటగిరి జంగయ్య బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించడం లేదని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులపై మేయర్ ఆగ్రహం



బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గాంధీనగర్ నుంచి నాదర్‌గుల్ గ్రామం వరకు ప్రధాన రహదారి రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్య క్రమంలో అధికారులు ప్రోటోకాల్ పాటించడంలేదని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్థానిక మేయర్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి రాకముందే అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పనులు ప్రారంభించటం ఏమిటని ప్రశ్నించారు. అధికారిక కార్యక్రమాలను పార్టీ కార్యక్రమంలా మంత్రి చేయటం, అధికారులు మంత్రికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ప్రజాస్వామ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులకు విలువలేకుండా చేస్తున్నారని ఆరోపించారు. రోజు రోజుకు మంత్రి ఉనికిని కోల్పోతున్నాం'ని తెలిపారు.

రాజకీయ విభేదాలతో మంత్రిపై మేయర్ ఆరోపణలు

డిప్యూటీ మేయర్ ఇబ్రంశేఖర్

నాదర్‌గుల్ గ్రామంలో రోడ్డు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పనిభారం వలన మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిర్ణయించిన సమయం కంటే కొంత ఆలస్యంగా రావడం జరిగిందని,మేయర్ పారిజాత నర్సింహారెడ్డి రాజకీయ విభేదాలతోనే ఆలస్యంగా వచ్చి మంత్రి పై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. స్థానిక బీజేపీ కార్పొరేటర్లు మంత్రితో శంకుస్థాపన పనులు చేయించి తిరిగి మేయర్ కు వత్తాసు పలకడం ఏమిటని ప్రశ్నించారు. మంత్రి రాజకీయాలకు అతీతంగా మున్సిపల్ కార్పొరేషన్‌లో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, డీఈఈలు అశోక్ రెడ్డి, జ్యోతి, ఏఈలు బిక్కు నాయక్, రాం ప్రసాద్ రెడ్డి,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

దంతలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. సోమవారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని అంజనేయనగర్ ఆర్వీ అద్వైత అపార్టుమెంట్‌లో ఎలైనర్స్ ఫర్ యు క్లినిక్ డాక్టర్ శ్రీదేవి గెడ్డవలస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డెంటల్ కేర్ క్యాంప్ (దంత సంరక్షణ కేంద్రం)ను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వర రెడ్డి, సీహెచ్ వెంకటేశ్వర రాజు, శ్రీధర్, సునీత, దివాకర్, సునీల్, సుశీల్, తదితరులు పాల్గొన్నారు.

బంగారు మైసమ్మ ఆలయ 15వ వార్షిక మహోత్సవ వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం డివిజన్ పరిధిలోని మెట్టుకాని గూడ (రాజీవ్ గాంధీ నగర్) శ్రీ బంగారు మైసమ్మ ఆలయ 15వ వార్షిక మహోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, రాజు, గణేష్, సుందర్ రాజు, దొడ్ల శ్రీనివాస్, దొడ్ల ఆంజనేయులు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీలోని శ్రీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. త్వరలోనే అర్హులైన లబ్దిదారులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు, సొంత స్థలం ఉన్న ఇంటి యాజమానికి రూ.3లక్షలు మంజూరు చేస్తామని తెలిపారు. మేడ్చల్ పట్టణంలోని వివిధ కుల సంఘాల భవనాలకు రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్టుగా వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ తమ సొంత హాస్పిటల్స్ ద్వారా ఉచితంగా వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్సీ సురభి వాణి దేవి మాట్లాడుతూ మేడ్చల్ రూపు రేఖలు మార్చిన మంత్రి మల్లారెడ్డిని తిరిగి గెలిపించుకునేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. అనంతరం మహిళ కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి, బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, జిల్లా రైతు బంధు అధ్యక్షుడు నందా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ రమేష్, మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణుచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్‌లు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, రాజమల్లారెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఢిల్లీలో మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు ఢిల్లీలో జరిగే మజ్దూర్ కిసాన్ సంగర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి సాగర్ హోటల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎనిమిదేండ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ విధానాలను రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని అఖిలభారత సంఘాల పిలుపులో భాగంగా రాష్ట్రంలో సీఐటీయూ తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలు, గ్రామస్థాయి నుండి మండల జిల్లా కేంద్రాల వరకు మార్చిలో విస్తతంగా ప్రచారం చేసి నేడు చేపట్టనున్న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులు, కార్మిక చట్టాల రక్షణ, ధరల పెరుగుదలను నియంత్రించడం రైతు పండించే అన్ని ఉత్పత్తులను కనీసం మద్దతు ధర నిర్ణయించి కొనుగోలును గ్యారెంటీ చేయాలనీ, 60 ఏండ్లకు పైబడిన వారందరికీ పెన్షన్ అమలు చేయాలనీ, ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింపజేయాలని లక్షల మందితో ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాల వల్ల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. దేశ రైతాంగం ఏడాదికి పైగా చేసిన సమరశీల పోరాట దాటికి తలొగ్గి కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించి ఏడాది గడిచిందనీ, అయినా దొడ్డి దారిన అవే విధానాలను ఏకపక్షంగా అమలు చేస్తుందన్నారు. దేశంలో వ్యవసాయ పారిశ్రామిక సేవా రంగాల సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ మోడీ సర్కార్‌కు పట్టడం లేదన్నారు. పేదరికం, నిరుద్యోగం తీవ్ర సమస్యలుగా దేశ ప్రజలను పట్టిపీడిస్తున్నాయన్నారు. దేశంలో బీజేపీ పాలన అధ్వానంగా తయారైందన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొడుతున్నట్టు చెప్పారు. ఈ పరిస్థితుల్లో 2014 ఎన్నికల్లో బీజేపీ ప్రకటించిన అభివృద్ధి నినాదం, కారుమబ్బులా కరిగిపోయిందన్నారు. దేశ ఆర్థిక సార్వభౌమాత్వానికి సవాల్ ఎదురైందన్నారు. భారత రాజ్యాంగం మనుగడే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నిరంకుశ నియంతృత్వ పాలన కొనసాగుతుందని చెప్పారు. ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల్లో దేశానికి వెన్నెముకగా ఉన్న రైతు పారిశ్రామిక ప్రగతి సంపద సృష్టిలో రేయింబవళ్ళు చెమటోడుస్తున్న కార్మిక కష్టజీవుల డిమాండ్ల పరిష్కారానికి తలపెట్టిన ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు అంజయ్య, బీరయ్య, శ్రీనివాస్, వీరేష్, దుర్గా నాయక్, ఎల్లయ్య, సాధులు, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను ప్రోత్సహించడం మనందరి బాధ్యత

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బలగం సినిమాలో ఒక పాట ద్వారా బంధాలను, బంధుత్వాలను మానవీయ సంబంధాలను వారి గొంతుతో ఆవిష్కరించిన, బుడగ జంగాల కళాకారులు కొమరయ్య, మొగులమ్మలను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంపు కార్యాలయంలో సత్కరించి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బలగం సినిమా ద్వారా వారి జీవితాల్లో మార్పు వచ్చిందనీ, ఒక్క పాట ద్వారా మానవ విలువలను, కుటుంబ సంబంధాలను తెలుపుతూ వారు గొంతు నుంచి ఆవిష్కరించిన ఈ ఆణిముత్యం ద్వారా ఎంతోమంది విచ్ఛిన్నమైన కుటుంబాలు కూడా కలుస్తున్నాయన్నారు. ఇందుకు వారికి, వారి కళకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. ఇలాంటి కళాకా రులను ప్రోత్సహించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కొమరయ్యకు ఆరోగ్య పరిస్థితి బాగో లేకపోవడం విచారకరమనీ, మంత్రి హరీష్ రావు, ఎంతోమంది సినీ, రాజకీయ ప్రముఖులు కూడా వారికి అండగా ఉన్నారనీ, ప్రతి ఒక్కరం మనకు తోచిన సహాయం చేసి వారిని ఆదుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాత్ర పోషించిన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగులో కోర్టు తీర్పులు రావాలి

- తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మున్సిప్ మెజిస్ట్రేట్ కోర్టు నుంచి హైకోర్టు వరకు తీర్పులు తెలుగులో వెలువడేందుకు హైకోర్టు బార్ అసోసియేషన్ చొరవ తీసుకోవాలని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ కోరారు. తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పల్లె నాగేశ్వర్‌రావును మంగళవారం తెలంగాణ సాహిత్య అకాడమీలో జూలూరు గౌరీశంకర్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్ సత్కరించారు. ఈ సందర్భంగా గౌరీ శంకర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ బుక్‌పెయిర్‌లో పాల్గొన్న సందర్భంగా తెలుగులోనే తీర్పులు ఇచ్చే విధంగా చూడాలని తాను కోరినట్టు గుర్తు చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లె నాగేశ్వర్ రావు మాట్లాడుతూ మున్సిప్ మెజిస్ట్రేట్ కోర్టు నుంచి జిల్లా కోర్టుల వరకు తీర్పులను తెలుగులో వెలువరించడం సాధ్యమేననీ, హైకోర్టు తీర్పులను అనువాదించాల్సి ఉంటుందనీ, ఈ విషయాన్ని చీఫ్ జస్టిస్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి ఎన్. బాలాచారి, సీనియర్ జర్నలిస్టు గంధం బంగారు, తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకాంద
- కుత్బుల్లాపూర్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. మంగళవారం గాజులరామారం డివిజన్ పరిధిలోని దేవేందర్‌నగర్‌లో రూ.40 లక్షలతో నూతనంగా చేపడుతున్న కుత్బుల్లాపూర్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల ఆత్మగౌరవం పెంపొందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ చేయని విధంగా నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదన్నారు. 250 యూనిట్ల ఉచిత కరెంటు, సబ్సిడీ రుణాలు, నైపుణ్య శిక్షణ వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల కోసం చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంజీవ రావు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, స్థానికులు ఆబిద్, నియోజకవర్గ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఏ.రేణయ్య, ప్రధాన కార్యదర్శి కే.పరమేష్, చైర్మన్ ఎస్.రవిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.సురేష్, బి.శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు మైలారం యాదగిరి, గంగుల శ్రీనివాస్, కోశాధికారి వి.మహేందర్, మాజీ అధ్యక్షుడు వెంకటేష్, మీడియా ప్రచార కార్యదర్శి బంటు ప్రవీణ్, సలహాదారులు ఎం.బిక్షపతి, ఉపాధ్యక్షుడు ఎస్ఎంఎస్ సురేష్, ఎం.కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పర్యవేక్షణ



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రెండో డివిజన్ శ్రీ సాయి కృష్ణ కాలనీలో అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, నిజాంపేట్ మేయర్ నీలా గోపాల్ రెడ్డి, డి.దయాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ స్థానిక కార్పొరేటర్ చిట్ల దివాకర్‌తో కలిసి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌లు ఆ ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్స్, పార్క్ అభివృద్ధి వంటి పలు సమస్యలను పర్యవేక్షించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, మేయర్ మాట్లాడుతూ డ్రైనేజీ, రోడ్ పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, బాలాజీ నాయక్, జి.శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరి, బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివ రెడ్డి, మహేందర్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ దండుగుల స్వామి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా సీపీఐ నాయకులు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట

భవనంపై నుంచి పడి మరణించిన కార్మికుని కుటుంబానికి సీపీఐ నాయకులు నాయకులు అండగా నిలిచారు. ఐడీపీఎల్ కాలనీ పల్స్ హాస్పిటల్ ఎదురుగా గల నిర్మాణంలో ఉన్న భవనం పై అంతస్తులో రాడ్ స్ట్రూక్ ఫిటింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి ఒరిస్సాకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు శంకర్ అక్కడే చనిపోయాడు. విషయం తెలుసుకున్న సీపీఐ నాయకత్వం, పోలీసులు మృతదేహాన్ని హాస్పిటల్‌కు తరలించకుండా ఆపి భవన నిర్మాణ ఇన్‌చార్జితో మాట్లాడి కార్మికుడి కుటుంబానికి రూ.15 లక్షలు ఇచ్చేలా ఒప్పందం చేశారు. ఆ డబ్బులను పిల్లల పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ చేసి ఇవ్వాలని కోరారు. భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లు కార్మికులతో పని చేయించుకునే సమయంలో భవన నిర్మాణం గుర్తింపు కార్డు, సేఫ్టీ పరికరాలు వాడుతున్నారా లేదా చూసుకోవాలన్నారు. నిర్మాణం చుట్టూ సేఫ్టీగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఉందనీ, కార్మికుల కుటుంబాల కోసం సీపీఐ, ఏఐటీయూసీ పోరాటం చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, రాష్ట్ర నాయకులు ఏసురత్నం, మాజీ కౌన్సిలర్ నర్సయ్య, సీపీఐ నాయకులు శ్రీనివాస్, సాయిలు, యాదన్న, యాకుబ్‌లు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మేడ్చల్

మండలంలోని పూడూర్ గ్రామంలో సోమవారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మేడ్చల్ మండల వైస్ ఎంపీపీ వెంకటేష్, గ్రామ సర్పంచ్ బాబుయాదవ్‌తో కలసి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వైద్యులు గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి కంటి అద్దాలు, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాబు యాదవ్ మాట్లాడుతూ కంటి వెలుగును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మానేపల్లి వెంకటేష్, ఎంపీటీసీ రఘు, గ్రామ కార్యదర్శి ఉమాదేవి, వార్డు సభ్యులు లింగమ్మ, శశికుమార్ యాదవ్, హన్మంత్ రెడ్డి, జనార్దన్ యాదవ్, తులసి శ్రీనివాస్, వైద్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా వైద్యధికారి సందర్శన

పూడూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి సందర్శించారు. శిబిరాన్ని పరిశీలించి వైద్యులు, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను తనిఖీ చేశారు. పలు వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బాలానగర్ జోన్ డీసీపీ టి.శ్రీనివాస్ రావు, ఏసీపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎన్‌కెఎన్ఆర్ గార్డెన్‌లో కార్పొరేటర్‌లు, స్థానిక ప్రజలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెలలో రంజాన్, హనుమాన్ జయంతి, గుడ్ ఫ్రైడే పండుగలు ఉన్నాయనీ, ప్రజలు అందరూ సంతోషంగా పండగలను జరుపుకోవాలన్నారు. అన్నదమ్ముల్లలా కలిసి మెలిసి ఉండాలన్నారు. మత సామరస్యం పాటిస్తూ ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకుంటూ ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహేందర్ కొడిచేర్ల, సబిహా బేగం, నార్నె శ్రీనివాస్, కార్పొ రేటర్ ప్రతినిధి బాబురావు, కూకట్‌పల్లి సీఐ నర్సింగ్‌రావు, ట్రాఫిక్ సీఐలు నగేష్, శేఖర్, కూకట్‌పల్లి అడ్మిన్ ఎస్ఐ రామక్రిష్ణ, ఎస్సైలు శంకర్, ప్రేమ్‌సాగర్, క్రిష్ణయ్య పాల్గొన్నారు.

శ్రీ శుభం రెస్టారెంట్‌లో మంత్రి, రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కెఎల్ఆర్ వెంచర్‌లో ఇటీవల నూతనంగా నిర్వాహకులు సుశాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ శుభం రెస్టారెంట్‌ను మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి సందర్శించారు. మంత్రి వెంట కౌన్సిలర్లు ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, దేవ, నర్సింహ స్వామి యాదవ్, కో-ఆప్షన్ సభ్యుడు నవీన్ రెడ్డి, నాయకులు సందీప్ గౌడ్, సటే నరేందర్, మోహన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం 129వ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో సుమారు రూ.70 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రయినేజీ పనులను మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పరిశీలించారు.కార్యక్రమంలో బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొడ్ల శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, బస్తీ వాసులు అశోక్, అజయ్, దానయ్య, సతీష్, రమేష్, వెంకటేష్, రాజు, మహేష్, అశోక్, దితరులు పాల్గొన్నారు.

అల్పాదాయ సభ్యులకు ఆర్థిక సాయం అందించేందుకు నేడు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ అల్పాదాయ సభ్యులకు ఆర్థిక సాయం అందించుటకు ఇంటర్వ్యూలను నేడు హెచ్ఎంటీ హిల్స్‌లోని కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించనున్నట్టు కూకట్‌పల్లి ఉప కమిషనర్ రవీందర్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 సంవత్సరానికి గాను tsobmms.cgg.gov.in ఆన్‌లైన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు తమ వద్ద ఉన్న దరఖాస్తు అక్నాలజీమెంట్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, సంబంధిత ధ్రువ పత్రాలతో మంగళవారం ఉదయం 10:30 గంటలకు హాజరు కావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కబ్జాకు కాదేది అనర్హం అన్న చందంగా కబ్జారాయుళు ఏకంగా ప్రభుత్వ భూములపై పాగా వేసి దర్జాగా రూ.కోట్లు దండుకుంటున్నారు. అమాయక ప్రజలను బురిడీ కొట్టించి ఏకంగా రూ.కోట్లకు పడగలు ఎత్తుతున్నారు. తీరా అవి ప్రభుత్వ భూములు అని తెలుసుకుని అక్రమ నిర్మాణాలని కూల్చివేతలు చేపట్టడంతో బాధితులు లబోదిబోమంటూ గుండెలు బాదుకుంటున్నారు. తాజాగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సర్వే నంబర్ 342 గాజుల రామరం గ్రామంలోని ప్రభుత్వ భూమిలో 8 (అక్రమ నిర్మాణాలు) రూములు వెలిసాయని తెలుసుకుని కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ సంజీవరావు, ఆర్ఐ. పరమేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో మంగళవారం కూల్చివేశారు. ఇకపై ఎంతటి వారైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే సహించబోమనీ, చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుభాష్ నగర్ 130వ డివిజన్ పరిధిలోని భాగ్యలక్ష్మి కాలనీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుల నాగిరెడ్డి అనారోగ్యానికి గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించారు. ఆస్పత్రి ఖర్చుల బిల్లును ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఆ చెక్కును మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నాగిరెడ్డి కుటుంబ సభ్యులకు చింతల్‌లోని తన కార్యాలయంలో అందజేశారు.

IN THE COURT OF HON'BLE II JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No.1315 OF 2023

BETWEEN:
1) Aatish Bansal S/o Late Govind Lal Bansal,Aged 41 Years, Occ: Business,R/o.H.No.3-6-374, Flat No.201, Near Huda School,Land mark 2 Apartments, Himayath Nagar,Hyd, Telangana-500 029
2) Sharad Bansal S/o Late Govind Lal Bansal,Aged 37 Years, Occ: Business,R/o.H.No.3-6-374, Flat No.201, Near Huda School, Landmark 2 Apartments, Himayath Nagar,Hyd, Telangana-500 029
..... Plaintiffs
AND
1) Mandal Revenue Officer, Charminar Division,O/o 199/2/P/1, Nagar Bowli, Dabeerpura South, Hyderabad, Telangana-500 023
2) All Concerned .....Defendants

Whereas the above Suit has been filed by the PLAINTIFFS for declaring them as the legal heirs of Late Govind Lal Bansal and entitle to succeed to his estate left behind by him. Any person/persons having objection are hereby directed to remain present in person or through their counsel before the above mentioned court at 10:30 am on 06/04/2023, failing which the matter will be decided with material on record available in the court.

(By Order of the Court)
M/s Ravish Kedia, Advocate
O/o.19-5-10/2/A, Kedia Kunj, Bahadurpura HYDERABAD-500064
(M) :9246205909

IN THE COURT OF THE HON'BLE PRINCIPLE SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT:: IBRAHIMPATNAM
E.P No.7 OF 2022
IN
O.S.No.1135 OF 2005

BETWEEN
C. SRIDHAR REDDY
.....PETITIONER/DECREE HOLDER/PLAINTIFF
AND
PRAMILA REDDY & OTHERS
...RESPONDENTS NO.1 TO 3/JUDGEMENT DEBTRORS NO.1 TO 2 DEFENDANT NO'S 1&2

TO,
1. SMT. K. PRAMILA REDDY, W/O LATE LINGA REDDY.AGED ABOUT 55 YEARS, OCC: HOUSEHOLD. R/O.H.NO. 3-6-18, HIMAYATHNAGAR-HYD-29 (JUDGEMENT DEBTROR NO 1)
2. K.NARENDER REDDY, S/O. LATE LINGA REDDY.AGED ABOUT 35 YEARS, OCC: PRIVATE SERVICE R/O H.NO 3-6-18, HIMAYATHNAGAR, HYD-29.(JUDGEMENT DEBTROR NO.2)

Sir/Madam,
Whereas the above named Petitioner/ Plaintiff/Decree holder herein filed the above E.P. for execution of a decree of specific performance Vide O.S.NO. 1135 of 2005 against the Respondents /judgement Debtors/Defendants in respect of the suit schedule property. The Hon'ble Court posted the above E.P. on 21.04.2023 for your appearance Therefore, you are requested to appear before this Hon'ble Principle Senior Civil Judge, 21.04.2023 at 10-30 a.m. either in person or through Ranga Reddy District, at Ibrahimpatnam on Counsel duly instructed. Otherwise the matter will be heard and decided exparte in your absence. **EP SCHEDULE PROPERTY:-** All that piece and parcel of the Agriculture land admeasuring A.c.15.00 Guntas, in Sy.No. 123 (out of A.c. 18.24), Situated at Pulimamidi Village, Kandukoor Mandal, R.R.District, and bounded by:
NORTH:LAND IN SY NO.117&118
SOUTH:LAND IN SY NO.121&122
WEST:LAND IN SY NO.120
EAST:LAND IN SY.NO.123 (PART)
(BY ORDER OF THE COURT")

(V.RANGA REDDY) ADVOCATE
(COUNSEL FOR THE PETITIONER/PLAINTIFF/DECREE HOLDER)Office & Residence: H.No.11-8-148 (Plot No33&34) Vikas Nagar,Saroomagar, Hyderabad-500 035. Tel No 24047387/9848079418

అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేయాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అభివృద్ధి పనుల్లో జాప్యం వహించకుండా సకాలంలో పూర్తి చేయాలని హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని వెస్టర్న్ హిల్స్ అడ్డగుట్ట సొసైటీ కాలనీలో ఎమర్జెన్సీ వర్క్ కింద జరుగుతున్న డ్రయినేజీ పైప్ లైన్ నిర్మాణ పనులను జలమండలి అధికారులు, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. అడ్డగుట్టలో డ్రైనేజ్ లైన్ నిత్యం పొంగుతూ, ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నది అని కాలనీవాసుల అభ్యర్థన మేరకు జలమండలి జీఎం, డీజీఎం మేనేజర్‌తో సమావేశమై ఎమర్జెన్సీ పని కింద డ్రైనేజ్ లైన్ సాంక్షన్ చేయించి పనులను వెంటనే మొదలు పెట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హైదర్‌నగర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ ప్రశాంతి, సూపర్వైజర్ నరేంద్ర, కాలనీ వాసులు సుబ్బారావు, రాంకుమార్, బీఆర్ఎస్ నాయకులు గోపీచంద్, కుమారస్వామి, వెంకటయ్య యాదవ్, సత్యనారాయణ, నక్క శ్రీనివాస్, బ్రహ్మయ్య, రవి మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

"ప్రగతి యాత్ర" పేరిట 39వ రోజు పర్యటిస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్.. సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని తెలుగు తల్లి నగర్, శివ సాయి నగర్, రాజీవ్ గృహకల్ప, కుమ్మరి బస్తీ, బాలాజీ క్వాటర్స్, సూరారం కాలనీ(142 యార్డ్స్) లలో మంగళవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా పూర్తి చేసిన, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో మిగిలి ఉన్న భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులను ఎమ్మెల్యే తెలుసుకుని అక్కడే ఉన్న అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా వెంటనే రోడ్లు, డ్రైనేజ్ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పేదలకు ఎప్పుడూ అండగా ఉంటామనీ, అర్హులైన వారందరికీ తప్పక ఇండ్ల పట్టాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మన్నె రాజు, రవీందర్ ముదిరాజ్, వెంకటేష్, యూసుఫ్, తారా సింగ్, పందిరి యాదగిరి, అశోక్, రాజ్ కుమార్, ప్రభాకర్, ఇస్మాయిల్, కరాటే శంకర్, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, క్రాంతి, మోహన్ నాయక్, కృష్ణారెడ్డి, భాస్కర్, శ్రీను, బిక్షపతి, నారాయణ, దేవి, సత్యవతి రాథోడ్, లక్ష్మీ, జయ, మాధవి, రాధా, ఎం.లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం



చెర్రీ

స్ట్రాంగ్ కంటెంట్‌తో మీటర్

మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో కిరణ్ అబ్బవరం హీరోగా తెరకెక్కిన చిత్రం 'మీటర్'. నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది. నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు నిర్మిస్తున్నారు. అతుల్య రవి కథానాయిక. సమ్మర్ స్పెషల్‌గా ఈనెల 7న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో నిర్మాత చెర్రీ 'మీటర్' విశేషాలను మీడియాతో షేర్ చేసుకున్నారు. 'గోపీచంద్‌తో 'ఒక్కడున్నాడు', 'మత్తు వదలరా', 'హ్యాపీ బర్త్ డే' వంటి ప్రయోగాత్మక చిత్రాలు చేశాను. తొలిసారి కమర్షియల్ ఫార్మెట్‌లోకి వెళ్తే బావుటుందని ఈ సినిమా చేశాం. కమర్షియల్ ఎంటర్‌టైనర్ అంటే సాంగ్స్, ఫైట్స్, కామెడీ అన్నీ ఉన్నప్పటికీ బలమైన కథ కూడా ఉండాలి. అలాంటి బలమైన కథ ఉన్న సినిమా ఇది. దర్శకుడు రమేష్ చాలా మంచి కథతో ఈ సినిమా చేశారు. కంటెంట్ పరంగా చాలా స్ట్రాంగ్‌గా ఉంటుంది. మంచి కథని ప్రయోగాత్మకంగా చెప్పొచ్చు, కమర్షియల్‌గానూ ప్రజెంట్ చేయవచ్చు, బాబీ, గోపీచంద్ మలినేని దగ్గర దర్శకుడు రమేష్ పని చేశారు. కాబట్టి ఆ స్టయిల్ ఆఫ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. దర్శకుడు ఈ కథ చేసుకుని వచ్చినపుడు పెద్ద హీరోతో చేద్దామని అనుకున్నారు. అయితే కుదరలేదు. టీజర్, ట్రైలర్ చూసినప్పుడు పెద్ద హీరోతో చేసే కథ అని అందరూ అనటం ఆనందంగా ఉంది. హీరో కిరణ్ అబ్బవరం ఏ పాత్రనైనా చేసే ఈజ్ ఉన్న నటుడు. ఈ పాత్ర ఆయనకి సరిగ్గా నప్పింది. మేనరిజం, ఎనర్జీ, స్టయిల్.. ఇలా దర్శకుడు ఏం అనుకున్నాడో దాన్ని కిరణ్ అద్భుతంగా చేశాడు. ఈ సినిమాని మైత్రి మూవీస్‌తో కలిసి చేయటం ఆనందంగా ఉంది. ప్రస్తుతం రితేష్ రానాతో ఒక ప్రాజెక్ట్, అలాగే ఓ కొత్త దర్శకుడితో మరో సినిమా నిర్మించే పనిలో ఉన్నాను' అని తెలిపారు.



హన్షిత, దిల్‌రాజు, వేణు, హర్షిత్

బలగం.. ఓ చరిత్ర

'మంచి సినిమా తీస్తున్నామని, మంచి సినిమా అవుతుందనే నమ్మకంతో 'బలగం' సినిమాను మొదలు పెట్టాం. కానీ ఈరోజు అదొక చరిత్ర. తెలుగు సినిమాలో ఓ మైలురాయిలా నిలబడిపోయేలా ముందుకెళ్తుతోంది. సినిమా విడుదలై 5 వారాలు అవుతున్నప్పటికీ సినిమా గురించి రోజూ ఏదో ఒక వార్తలు వింటూనే ఉన్నాం. ఇప్పుడు పల్లె పల్లెలో బలగం మారు మోగుతోంది' అని దిల్‌రాజు చెప్పారు. కమెడియన్ వేణు దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఇప్పటికే ఏడు అంతర్జాతీయ అవార్డులను సొంతం చేసుకోవడం విశేషం.

డబుల్ కాదు.. త్రిబుల్ ధమాకా

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్‌ఖాన్ నటిస్తున్న కొత్త సినిమా 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్'. వెంకటేష్, భూమిక, పూజా హెగ్డే ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణ కాగా, ఇందులో మరో సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్ ఉందని మేకర్స్ హింట్ ఇస్తూనే వస్తున్నారు. ఇందులో రామ్‌చరణ్ స్పెషల్ అప్పియరెన్స్ ఇస్తారన్నప్పటి నుంచీ అభిమానుల అంచనాలు మామూలుగా లేవు. ఆయన నటించిన పాటను ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఆతృతగా అందరూ వెయిట్ చేస్తున్నారు. ఆ అంచనాలన్నింటినీ ఒక్క స్టెప్‌తో, ఒక్క సాంగ్‌తో బీట్ చేసేలా మన ముందుకు తీసుకొచ్చింది చిత్ర యూనిట్. సల్మాన్‌ఖాన్, వెంకటేష్, పూజా హెగ్డేతో కలిసి రామ్‌చరణ్ డాన్స్ చేసిన ఈ పాట అభిమానులను, ప్రేక్షకులను ఊర్రుతలూగించేలా ఉంది. ఈ పాట విడుదలైన క్షణం నుంచే వైరల్ అయ్యింది. బాలీవుడ్ సినిమాలో 'ఏంటమ్మా' సాంగ్‌కు ఈ గ్రాండ్ ఎలివేషన్ తెలుగు పాటకు అందిన గౌరవం అంటూ సోషల్ మీడియాలో మెసేజ్‌లు వెల్లువెత్తుతున్నాయి. తెలుగు సినీ ప్రేమికులకు సల్మాన్ ఖాన్ నుంచి అందిన ప్రత్యేకమైన కానుక అని అంటున్నారు. వెండితెరపై మర్చిపోలేని క్షణాల్లో ఇవి కూడా ఉన్నాయంటూ రామ్‌చరణ్ పోస్ట్ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. ఇద్దరు లెజెండ్స్‌తో స్టెప్పులేయడం మర్చిపోలేని అనుభూతి అని రామ్‌చరణ్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సినిమా ఈద్‌కి విడుదల కానుంది. పాయల్ దేవ్ స్వరపరచిన 'ఏంటమ్మా' పాట తప్పకుండా సల్మాన్ ఫ్యాన్స్‌కీ స్పెషల్ ట్రీట్ అవుతుందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.



రామ్‌చరణ్
సల్మాన్‌ఖాన్
వెంకటేష్

మరిన్ని సినిమా వార్తల కోసం..
www.navatelangana.com



సుధీర్ వర్మ

100% కొత్త జోనర్ సినిమా

రవితేజ తాజాగా నటించిన చిత్రం 'రావణాసుర'. సుధీర్ వర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అభిషేక్ పిక్చర్స్, ఆర్ టీ టీమ్‌వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ నిర్మించారు. హీరో సుశాంత్ కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం ఈనెల 7న సమ్మర్ స్పెషల్‌గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు సుధీర్ వర్మ మీడియాతో సంభాషించారు. 'రచయిత శ్రీకాంత్ కథ చెప్పినప్పుడు రవితేజకి నచ్చి, దర్శకుడిగా నేనైతే బావుంటుదని నా దగ్గరికి పంపించారు. కథ విన్నప్పుడు నాకు చాలా ఆసక్తికరంగా అనిపించింది. ఇలాంటి థ్రిల్లర్‌ని ఓ పెద్ద హీరో చేయడం ఇంకా ఎగ్జైటెడ్‌గా ఫీల్ అయ్యాను. 'రావణాసుర' వంద శాతం కొత్త జోనర్ మూవీ. ఇలాంటి కథ ఇప్పటివరకూ తెలుగులో రాలేదు. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాం. ఈ సినిమాలో థ్రిల్స్, షాకింగ్ ఎలిమెంట్స్ ప్రధాన ఆకర్షణ. అందులో ఏది రివీల్ చేసినా సినిమా చూసినప్పుడు ఆ థ్రిల్ ఉండదు. ప్రేక్షకుడికి థ్రిల్లింగ్ అనుభూతిని ఇవ్వడానికే వాటి గురించి మేం ఇప్పటివరకు ఎక్కడా ప్రస్తావించలేదు. ఇందులో హీరోది గ్రే షేడ్ క్యారెక్టర్. అయితే గ్రే షేడ్స్ అనేది చాలా కాలంగా ఉంది. ఈమధ్య 'పుష్ప, కేజీఎఫ్..' చిత్రాలతో మరింత పాపులర్ అయ్యింది. ఇందులో చాలా మంది నటీనటులు ఉన్నారు. అయితే కథలో ఇంతమంది ఉన్నారు .. ఏం చేస్తారు? అనే క్యూరియాసిటీనే కావాలి. ప్రతి పాత్ర కీలకంగా కథలో భాగంగా ఉంటుంది. సర్‌ప్రైజ్, షాక్, థ్రిల్.. ఈ మూడు ఎలిమెంట్స్‌తో అలరించే చిత్రమిది. రవితేజ పెర్ఫార్మన్స్ గురించి మనందరికీ తెలుసు. నా విజన్‌కి బెటర్‌గానే ఆయన పెర్ఫార్మన్స్ చేస్తారు. ఇది కంప్లీట్ రవితేజ సినిమా. పెర్ఫార్మన్స్ వారీగా ఆయన సినిమాల్లో టాప్3లో ఉంటుంది. అలాగే ఈ సినిమా మ్యూజిక్ సూపర్ హిట్ అయ్యింది. సినిమా ప్రారంభంలోనే హర్షవర్ధన్‌తో నేపథ్య సంగీతం, భీమ్స్‌తో పాటలు చేయించాలని అనుకున్నాం. నిర్మాత అభిషేక్‌తో నాకు ఇది రెండో సినిమా. నేను ఉన్నంత వరకూ ఆయన అన్ని వదిలేస్తారు. 'సుధీర్ ఏం అడిగితే అది ఇచ్చేయండి' అని చెప్తారు. థ్రిల్లర్స్‌కి యూనివర్సల్ రీచ్ ఉంటుందని తొలుత ఈ సినిమాని అన్ని భాషల్లో విడుదల చేయాలనుకున్నాం. ఇందులో భాగంగా సెకండ్ వీక్ నుంచి హిందీలో రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నాం. నాకు థ్రిల్లర్స్ అంటే బాగా ఇష్టం. వాటి మీద ఎక్కువ ఫోకస్ చేస్తాను. నెక్ట్స్ ప్రాజెక్ట్ పవన్ కళ్యాణ్‌తో ఉంటుంది. దీనికి త్రివిక్రమ్ కథ అందిస్తున్నారు. దీని గురించి త్వరలోనే తెలియజేస్తాను' అని తెలిపారు.

ఆటలు

గుజరాత్ గెలుపు

ఢిల్లీకి వరుసగా రెండో ఓటమి
ఛేదనలో సాయిసుదర్శన్ జోరు

నవతెలంగాణ-న్యూఢిల్లీ

డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ సీజన్లో వరుసగా రెండో విజయాన్ని సాధించింది. 163 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలోనే ఊదేసి 6 వికెట్ల తేడాతో ఘన విజయం నమోదు చేసింది. ఛేదనలో సాయి సుదర్శన్ (62 నాటౌట్, 48 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు), డెవిడ్ మిల్లర్ (31 నాటౌట్, 16 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు), విజయ్ శంకర్ (29, 23 బంతుల్లో 3 ఫోర్లు) రాణించారు. 54/3తో కష్టాల్లో ఉన్న టైటాన్స్‌ను సాయిసుదర్శన్, విజయ్ శంకర్ కీలక భాగస్వామ్యంలో నిలబెట్టారు. మిల్లర్ మెరుపులతో టైటాన్స్ లాంఛనం ముగించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 162/8 పరుగులే చేసింది. డెవిడ్ వార్నర్ (37, 32 బంతుల్లో 7 ఫోర్లు), అక్షర్ పటేల్ (36, 22 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులు), సర్ఫరాజన్ ఖాన్ (30, 34 బంతుల్లో 2 ఫోర్లు) ఢిల్లీ క్యాపిటల్స్‌కు పోరాడగలిగే స్కోరు అందించారు.

క్యాపిటల్స్ విఫలం

సొంతగడ్డ కోట్లా మైదానంలో తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన ఢిల్లీ క్యాపిటల్స్ నిరాశపరిచింది. యువ ఓపెనర్ పృథ్వీ షా (7) నిరాశపరిచాడు. మిచెల్ మార్ష్ (4) సైతం షా బాటలోనే నడిచాడు. కొత్త బంతితో పృథ్వీ షా, మిచెల్ మార్ష్‌ల వికెట్‌తో మహ్మద్ షమి టైటాన్స్‌ను బ్రేక్ సాధించాడు. సర్ఫరాజ్ ఖాన్ (30)తో కలిసి డెవిడ్ వార్నర్ (37) ఇన్నింగ్స్‌ను నడిపించాడు. సర్ఫరాజ్, వార్నర్ ఇద్దరూ నెమ్మదిగా ఆడటంతో రన్‌రేట్ పడిపోయింది. అల్జారీ జొసెఫ్ వరుస బంతుల్లో వార్నర్, రిలీ రొసొ (0)ను అవుట్ చేసి క్యాపిటల్స్ శిబిరంలో గుబులు రేపాడు. 67/4తో ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్‌ను లోయర్ ఆర్డర్ బ్యాటర్లు ఆదుకున్నారు. అభిషేక్ పోరెల్ (20, 11 బంతుల్లో 2 సిక్సులు) టైటాన్స్ బౌలర్లపై ఎదురుదాడి చేశాడు. ఓ ఎండ్‌లో కుదురుకున్న సర్ఫరాజ్ బౌండరీలపై దృష్టి పెట్టలేదు!. అక్షర్ పటేల్ (36) తనదైన శైలిలో రెచ్చిపోయాడు. మూడు సిక్సర్లు, రెండు ఫోర్లు బాదిన అక్షర్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు 162 పరుగుల స్కోరు అందించాడు.



శ్రేయస్‌కు శస్త్రచికిత్స!

ఐపీఎల్, డబ్ల్యూటీసీ ఫైనల్‌కు దూరం



ముంబయి : భారత మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ వెన్నుపూస గాయానికి శస్త్రచికిత్సకు వెళ్లనున్నాడు. వెన్నునొప్పితో ఆస్ట్రేలియాతో వన్డేలకు దూరమైన శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్‌లో కోల్‌కత నైట్‌రైడర్స్‌కు సారథ్యం వహించే అవకాశానికి సైతం దూరమయ్యాడు. శ్రేయస్ అయ్యర్ గాయం తీవ్రత దృష్ట్యా అతడికి విదేశాల్లో శస్త్రచికిత్సకు బీసీసీఐ ఏర్పాట్లు చేసింది. త్వరలోనే శ్రేయస్ అయ్యర్ శస్త్రచికిత్స కోసం ఇంగ్లాండ్‌కు వెళ్లే అవకాశం ఉంది. సర్జరీ అనంతరం మూడు నెలలు విరామం తీసుకోనున్న అయ్యర్.. ఆ తర్వాతే ప్రాక్టీస్‌పై ఆలోచన చేయనున్నాడు. ఐపీఎల్ 16 సహా జూన్ తొలి వారంలో జరుగనున్న ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు సైతం అయ్యర్ దూరం కానున్నాడు. గాయాలతో జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్‌లు ఇప్పటికే ఆటకు దూరమైన సంగతి తెలిసిందే.

మరో 3 సీజన్లు 5 జట్లతోనే!

డబ్ల్యూపీఎల్‌పై అరుణ్ ధుమాల్



ముంబయి : మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) రానున్న మూడు సీజన్ల పాటు ఐదు జట్ల టోర్నీగానే కొనసాగుతుందని ఐపీఎల్ చైర్మెన్ అరుణ్ కుమార్ ధుమాల్ అన్నారు. 'డబ్ల్యూపీఎల్ ఆరంభ సీజన్లోనే మంచి విజయం సాధించింది. రానున్న సీజన్లలో డబ్ల్యూపీఎల్ మరింత మెరుగవుతుంది. జట్లను పెంచాలనే ఆలోచన ఉన్నప్పటికీ మరో మూడు సీజన్ల పాటు ఐదు టీమ్‌లే ఉంటాయి. ఫ్రాంచైజీలు ఫ్యాన్ బేస్ పెంచుకునేందుకు ఇంటా, బయటా ఫార్మాట్‌లో మ్యాచులను నిర్వహిస్తాం. వచ్చే సీజన్ నుంచే ఐదు జట్లు ఈ ఫార్మాట్‌లో మ్యాచులు ఆడే అవకాశం ఉంది. అందుకోసం బీసీసీఐ ఆసక్తిగా కసరత్తు చేస్తోంది. డబ్ల్యూపీఎల్ గ్లోబల్ టోర్నీ. అందరికి అనువైన సమయంలో డబ్ల్యూపీఎల్ షెడ్యూల్ చేసేందుకు చూస్తున్నామని' అరుణ్ కుమార్ ధుమాల్ అన్నారు.



సైనా మెరిసేనా?

బరిలో సాయిప్రణీత్, సమీర్ సైతం ఒర్లీన్స్ మాస్టర్స్ టోర్నీ

ఒర్లీన్స్ (ఫ్రాన్స్) : మహిళల సింగిల్స్ మాజీ వరల్డ్ నం.1, ఒలింపిక్ మెడలిస్ట్ సైనా నెహ్వాల్ టైటిల్ వేటలో సుదీర్ఘ నిరీక్షణకు తెరదించేందుకు మరో ప్రయత్నానికి సిద్ధమైంది. వరుసగా స్విస్, స్పెయిన్ ఓపెన్‌లకు దూరమైన సైనా నెహ్వాల్ నేటి నుంచి ఆరంభం కానున్న ఒర్లీన్ మాస్టర్స్ సూపర్ 300 టోర్నీలో రాకెట్ పట్టనుంది. స్పెయిన్ ఓపెన్ రన్నరప్ పి.వి సింధు, డబుల్స్ జోడీ సాత్విక్, చిరాగ్‌లు ఫ్రాన్స్ టోర్నీకి దూరమయ్యారు. దీంతో ఒర్లీన్స్ మాస్టర్స్‌లో భారత్ నుంచి ఎవరికీ సీడింగ్ లభించలేదు.

మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో సైనా నెహ్వాల్‌కు క్వాలిఫయర్ ఎదురు కానుంది. అయితే, రెండో రౌండ్లోనే టాప్ సీడ్, రియో ఒలింపిక్ చాంపియన్ కరొలినా మారిన్ (స్పెయిన్)తో సైనా నెహ్వాల్ అమీతుమీ తేల్చుకోవాల్సి ఉంటుంది. తన్య హేమంత్, ఆకర్షి కశ్యప్, తస్నిమ్ మిర్, అష్మిత చాలిహలు సైతం బరిలో నిలిచారు. పురుషుల సింగిల్స్‌లో బి. సాయిప్రణీత్, సమీర్ వర్మ మిథున్ మంజునాథ్, కిరణ్ జార్జ్, ప్రియాన్షులు పోటీపడనున్నారు.

మహిళల డబుల్స్‌లో తనీశ క్రాస్టోతో కలిసి అశ్విని పొన్నప్ప పోటీపడనుండగా.. సునీల్ ఆరతి జంటగా సిక్కి రెడ్డి ఆడనుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నవతెలంగాణ

ప్రపంచ గమనం



ఫ్రెంచ్ అధ్యక్షులు మాక్రాన్‌తో యూనియన్ నేతల రాజీ

- నిరసనలు తెలుపుతున్న విద్యార్థులు

ఫ్రాన్స్: కార్మిక సంఘ నాయ కులు ఫ్రెంచ్ ప్రధాని ఎలిజబెత్ బోర్న్‌ను కలిసి పెన్షన్లలో కోత విధించటంపై రాజీ ప్రతిపాదన ను చేయటాన్ని కార్మికులు, యువత వ్యతిరేకిస్తున్నారు. అంత కుముందు ఫ్రెంచ్ జాతీయ ట్రేడ్ యూనియన్ సంస్థ(సిజిటి) 53వ కాంగ్రెస్‌లో అతివాద శక్తులకు, వామపక్షానికి మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. 942మంది డెలిగేట్లు రెండుగా చీలిపోయారు. వామపక్షం తన మిలిటెంట్ వాదనలను కాంగ్రెస్ ముందు ఉంచింది. అంతిమంగా నాయకత్వాన్ని మితవాదులు నిలుపు కున్నప్పటికీ వామపక్షం ప్రభావశీలంగా వ్యవహరించింది. మాక్రాన్ ప్రజా వ్యతిరేక పాలనను, కార్మిక సంఘాలు అతని ప్రభుత్వం పట్ల రాజీధోరణిని ప్రదర్శించటాన్ని ప్యారిస్ లోని విశ్వవిద్యాలయాల విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సంపన్న వర్గానికి ప్రాతినిధ్యంవహిస్తున్న మాక్రాన్‌కి వ్యతిరేకంగా జరుగుతున్న పోరును తీవ్రతరం చెయ్యాలని మూడింట రెండు వంతుల ఫ్రెంచ్ ప్రజలు భావిస్తున్నట్టుగానే ఈ విద్యార్థులు కూడా నిరసనల జోరును పెంచాలని కోరుకుంటున్నారు.

పార్లమెంటు ఆమోదం తీసుకోకుండా ఫ్రెంచ్ అధ్యక్షుడైన మాక్రాన్ ఫ్రెంచ్ రాజ్యాంగంలోని ప్రగతి నిరోధక 49.3 అధికరణను ఉపయోగించి పెన్షన్లలో కోతను విధించటాన్ని విద్యార్థులు కూడా వ్యతిరేకిస్తున్నారు. మాక్రాన్ ను ప్రజలు ఎన్నుకోవటానికి కారణం ప్రత్యర్థి మరైన్ లీ పెన్ అత్యంత తిరోగమనవాది కావటమేతప్ప అతని రాజకీయ కార్యక్రమాన్ని ఆమోదించి కాదని విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. ఒక చట్టాన్ని 90శాతం కార్మికులు, 70శాతం ప్రజలు తిరస్కరిస్తున్నప్పుడు అటువంటి చట్టాన్ని బలవంతంగా రుద్దటమంటే అది ప్రజాస్వామ్యంపైన దాడి అవు తుందని వారు భావిస్తున్నారు. బడా కంపెనీలపై పన్నులు విధించాలని, ఫ్రాన్స్ లోని బ్యాంకులు 100బిలియన్ డాలర్లదాకా పన్ను చెల్లించటంలేదని వారు అంటున్నారు. కరోనా నుంచి ఫ్రెంచ్ సంపన్నులు వందలాది బిలియన్ల యూరోలతో తమ సమిష్టి సంపదను పెంచుకున్నారు. ఒకవైపు జనాభాలో కేవలం ఒకేఒక శాతంవున్న ధనిక వర్గం సంపద అనూహ్య పరిమాణంలో పోగుపడుతుండగా మరోవైపు కార్మికుల పదవీవిరమణ వయస్సును రెండేండ్లకు పొడిగించటం ఘోరమని యావత్ ఫ్రెంచ్ సమాజం ప్రతిఘటిస్తోంది.

సిరియాపై ఇజ్రాయిల్ దాడి..ఇద్దరు పౌరులు మృతి



డమాస్కస్: సిరియా రాజధాని డమాస్కస్ పై ఇజ్రాయిల్ చేసిన వైమానిక దాడిలో ఇద్దరు పౌరులు మరణించారు. అంతకు ముందు కూడా సిరియాపైన ఇజ్రాయిల్ దాడి చేసింది. ఆ దాడిలో ఐదుగురు సైనికులు చనిపోయారు. సిరియాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల పరం పరలో అనేకమంది సిరియా పౌరులు గాయపడ్డారు. ఈ దాడులలో ఇద్దరు ఇరాన్ సైనికులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఆక్రమిత గోలాన్ హైట్స్ ప్రాంతం నుంచి ఇజ్రాయిల్ మంగళవారం ఉదయం మిసైళ్ళను ప్రయోగిం చిందని సిరియన్ అరబ్ న్యూస్ ఏజెన్సీ(సనా) తెలియజేసింది. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులు తమ ప్రాణాలను కోల్పోవటమే కాకుండా డమాస్కస్‌లో పెద్ద ఎత్తున ఆస్తి విధ్వంసం జరిగింది.

అంతరిక్షంలో చైనా మరో విజయం



బీజింగ్ :ఒక ప్రైవేట్ సంస్థ నిర్మించిన టిఎల్-2 వై1 లిక్విడ్ ప్యుయల్డ్ రాకెట్ మొట్టమొదటిసారి ఆదివారంనాడు ఒక ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ ఉపగ్రహ ప్రయోగం వాయవ్య చైనాలోని జిక్యుయాన్ శాటిలైట్ లాంచ్ సెంటర్ నుంచి జరిగింది. ఈ సంవత్సరం 200లకి మించిన ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టాలని చైనా ప్రణాళికను సిద్ధం చేసింది. ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టే టిఎల్-2 వై1 రాకెట్ ను బీజింగ్ స్థావరంగావున్న స్పేస్ పయోనీర్ సంస్థ అభివృద్ధి చేసింది. భూమికి 500 కిలోమీటర్ల పైనున్న కక్ష్యలో ఒక రిమోట్ సెన్సింగ్ ఉపగ్రహాన్ని ఈ రాకెట్ ప్రవేశపెట్టింది. ఇలా చైనాలో అంతరిక్షంలో ఉపగ్రహాలను ప్రవేశపెట్టే ప్రయివేటు సంస్థలలో స్పేస్ పయోనీర్ మూడవది. మిగిలిన రెండు సంస్థలు ఐ-స్పేస్, గలాక్టిక్ ఎనర్జీ. అయితే లిక్విడ్ ప్రొపెల్లాంట్ రాకెట్ ను మొట్టమొదటిగా అభివృద్ధి చేసింది మాత్రం స్పేస్ పయోనీరే.

బిజినెస్

భారత వృద్ధి అంచనాలకు కోత

- 2023-24లో 6.3 శాతమే: ప్రపంచ బ్యాంక్ అంచనా



న్యూఢిల్లీ : భారత వృద్ధి రేటు అంచనాలకు ప్రపంచ బ్యాంక్ కోత పెట్టింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో 6.3 శాతం మాత్రమే వృద్ధి ఉండొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం ఈ అంచనా 6.6 శాతంగా వేసింది. ప్రయివేటు వినిమయంలో పతనం, అంతర్జాతీయ ప్రతి కూల పరిణామాలు జిడిపి మందగించడానికి ప్రధాన కారణాలని ప్రపంచ బ్యాంక్ విశ్లేషించింది. రుణాలపై వడ్డీ రేట్లు పెరగడం, ఆదాయాల్లో పెరుగుదల మందగించడం, ప్రయివేటు వినిమయం పడిపోవడం తదితర అంశాలు వృద్ధి రేటును ప్రధానంగా ఒత్తిడికి గురి చేస్తున్నాయని తెలిపింది. అదే విధంగా కరోనా కాలంలో ప్రకటించిన ఆర్థిక మద్దతును క్రమంగా ఉపసంహరించుకోవడం, ప్రభుత్వ వ్యయాల్లోను పెద్ద పెరుగుదల లేకపోవడం వృద్ధిని మందగించేలా చేస్తున్నాయని పేర్కొంది. 2024-26 మధ్య 7 శాతం సగటు వృద్ధి ఉండొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అమెరికా, యూరప్‌లోని ఇటీవలి ప్రతికూల పరిణామాలు భారత్ లాంటి వర్ధమాన దేశాలపై పడుతుందని పేర్కొంది. భారత బ్యాంక్‌ల వద్ద సరిపడ మూలధనం ఉందని తెలిపింది. గడిచిన ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్ త్రైమాసికంలో 4.4 శాతం వృద్ధి చోటు చేసుకుంది. మార్చి త్రైమాసికంలో 6.3 శాతంగా నమోద య్యింది. ద్రవ్యోల్బణం 5.2 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం వృద్ధి ఉండొచ్చని ఆర్థిక సర్వే పేర్కొనగా.. 6.4 శాతం నమోదు కావొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. 6 శాతమే ఉండొచ్చని ఎస్‌అండ్‌పి గ్లోబల్ రేటింగ్ సంస్థ విశ్లేషిం చింది. 2023-24లో భారత వృద్ధి 6.4 శాతంగా ఉండొచ్చని ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ మంగళవారం ఓ రిపోర్టులో అంచనా వేసింది. 2023 మార్చితో ముగిసిన ఏడాదిలో ఇది 6.8 శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయని తెలిపింది. వచ్చే 2024-25లో 6.7 శాతం పెరగొచ్చని అంచనా వేసింది.

విదేశీ అప్పులపై అదానీ దృష్టి

న్యూఢిల్లీ : విదేశీ రుణాల కోసం అదాని గ్రూపు ప్రయత్నాలు చేస్తోం దని సమాచారం. ఇందుకోసం అదానీకనెక్స్ జాయింట్ వెంచర్ రుణం కోసం పలు విదేశీ బ్యాంకులతో చర్చలు జరిపిందని రిపోర్టులు వస్తున్నా యి. అదాని గ్రూపు తీవ్ర ఆర్థిక అవకతవకలు, ఎకౌంట్స్ మోసాలు, కృత్రి మంగా షేర్ల ధరలను పెంచుకుంటుందన్న హిండెన్‌బర్గ్ రిపోర్ట్ తర్వాత అదాని కంపెనీ తొలి సారి అప్పుల కోసం చేస్తున్న ప్రయత్నమిది. డేటా సెంటర్ ప్రొవైడర్ ఎడ్జ్‌కనెక్స్‌తో కలిసి ఏర్పాటు చేసిన జాయింట్ వెంచర్ సంస్థ విదేశీ రుణాలను సమకూర్చుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుందని బ్లూమ్‌బర్గ్ రిపోర్ట్ చేసింది. 220 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.1,800 కోట్లు) రుణం కోసం పలు బ్యాంక్‌లతో చర్చలు జరుపుతోందని ఈ అంశంతో సంబంధం కలిగిన ఇద్దరు ఉద్యోగులు పేర్కొన్నట్లు తెలిపింది.

బ్యాంకుల ప్రయివేటీకరణ ఆపాలి

నియామకాలు చేపట్టాలి

- నూతన పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలి
- అందరికీ పెన్షన్ ఇవ్వాలి
- తాత్కాలిక వర్కర్స్‌ను పర్మినెంట్ చేయాలి
- బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పార్లమెంట్ మార్చ్



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

బ్యాంకుల ప్రయివేటీకరణ ఆపాలని, బ్యాంకుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బిఈఎఫ్‌ఐ) డిమాండ్ చేసింది. మంగళ వారం జంతర్ మంతర్‌లో బెఫీ ఆధ్వర్యంలో పార్లమెంట్ మార్చ్ జరిగింది. సీఐటీయూ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హేమలత, తపన్ సేన్, సీపీఐ(ఎం) రాజ్యసభ ఎంపీ బికాష్ రంజన్ భట్టాచార్య, ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్, ఐద్వా ప్రధాన కార్యదర్శి మరియం దావలే సంఘీభావం తెలిపారు. "తగినన్ని నియామకాలు చేపట్టాలి. అందరికీ పెన్షన్ ఇవ్వాలి. నూతన పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలి. క్యాజువల్, తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి. వినియోగదారులకు ఉత్తమ సర్వీసు అందించాలి. ఆర్‌బిఐ స్వతంత్ర, అధికారాలను పరిరక్షిం చాలి. పెన్షన్ పెంచాలి. బ్యాంకుల ప్రయివేటీకరణ విరమిం చుకోవాలి. ఔట్‌సోర్సింగ్ ఆపాలి. సహకార బ్యాంకింగ్ రంగంపై దాడి ఆపాలి. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు (ఆర్‌ఆర్‌బి)ల్లో ఐపిఓను ఆపాలి" అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తపన్ సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే విధాన ప్రకటన చేసిందని, రెండు పిఎస్‌బిలను ప్రైవేటీకరించడం తక్షణ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. అంతేకాకుండా, ఐడిబిఐ బ్యాంక్‌ను విదేశీ పెట్టుబడి దారులకు విక్రయించాలని యోచిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించడానికి పార్ల మెంటులో బిల్లు జాబితా చేయబడిందని, కార్మిక సంఘాలు, ప్రజాతంత్ర శక్తుల మద్దతుతో మొత్తం బ్యాంకు ఉద్యోగులు, అధికారుల ప్రతిఘటన కారణంగా ఈ చర్య నిలిపి వేయబడిందని పేర్కొన్నారు. ప్రయివేటీకరిస్తే ప్రజల డిపాజిట్‌కు భద్రత ఉండదనీ, ఇది ఉన్నత స్థాయి మోసాలకు దారి తీస్తుందని స్పష్టం చేశారు.

హేమలత మాట్లాడుతూ బహుళ-రాష్ట్ర పట్టణ సహకార బ్యాంకులు చిన్న ఆర్థిక బ్యాంకులుగా మార్చ బడ్డాయని, రాజ్యాంగం ప్రకారం సహకార సంస్థ రాష్ట్ర జాబితా అంశమైనప్పటికీ, బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టానికి సవరణల చేసి కేంద్ర ప్రభుత్వం వాటిని నిర్వహించే అధికారాలను లాక్కుందని విమర్శించారు. ఇది రాజ్యాంగం కల్పించిన సమాఖ్య వ్యవస్థపై దాడి అని అన్నారు. ఈ కేంద్రీకరణ తరువాత దశలో వాటిని కార్పొరేట్లకు అప్పగి స్తారని విమర్శించారు. లక్షలాది మంది రైతులు, చేతి వృత్తులు, చిన్న వ్యాపారాలు, చిన్న సంస్థల జీవనోపాధికి ఇది పెద్ద దెబ్బ అని పేర్కొన్నారు.

బిఈఎఫ్‌ఐ ప్రధాన కార్యదర్శి దేబాసిష్ బసు చౌదరి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగం వృద్ధికి కారకులైన ఉద్యోగుల సంఖ్య దయనీయంగా తగ్గిపోతోందని, మరోవైపు పనిభారం పెరుగుతోందని అన్నారు. బ్యాంకింగ్ సేవలు డిపాజిట్ తీసుకోవడం, రుణాలు ఇవ్వడం వంటి ప్రాథమిక సేవలకు మించి విభిన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. సిబ్బంది కొరత కారణంగా బ్యాంకు ఖాతాదారుల సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు. వినియోగదారుడు ప్రాథమిక సేవలకు దూరమయ్యారని పేర్కొన్నారు. సరిపడా సిబ్బంది లేకపోవడంతో బ్యాంకు ఉద్యోగులు, అధికారులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించడం లేదన్నారు. ఎన్‌పిఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను తిరిగి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఈఎఫ్‌ఐ జాతీయ ఉపాధ్యక్షుడు ప్రదీప్ బిశ్వాస్, శ్రీనివాసు బాబు, ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రధాన కార్యదర్శి పి. అజయ్ కుమార్, ఉమా మహేశ్వరావు, విజయ్ సుందర్, తెలంగాణ నుంచి ప్రధాన కార్యదర్శి పి. వెంకటరాములు, టి. తిలక్, జి. మోహన్ కుమార్, వివిఎ ప్రసాద్ పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి కొప్పుల



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ట్రాన్స్ జెండర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టు బడి ఉందని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ట్రాన్స్ ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వీరికి ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు కార్పొరేట్ ఆస్పత్రు ల్లోనూ ఉచితంగా వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం రాష్ట్రంలో సుమారు 58,918 గుర్తించినట్టు మంత్రి వెల్లడించారు. ట్రాన్స్ జెండర్ పర్సన్స్ హక్కుల రక్షణ కై రూపొందిన నియమాలను 2020 సెప్టెంబర్ 29న గెజిట్‌లో ప్రచురించినట్టు చెప్పారు. రాష్ట్రంలో సుమారు 400 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు జారీ చేశామన్నారు. మొదటి సారిగా ట్రాన్స్ ఉత్సవం జరుపు కోవడం ఎంతో అభినందనీయ మన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇవ్వడానికి 19 మంది సభ్యులతోరాష్ట్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటుతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సహకార సంస్థ చైర్మెన్ వాసుదేవరెడ్డి, వికలాంగుల సంస్థ ఉన్నతాధి కారులు భారతి హోలికేరి, దివ్యదేవారజన్, శైలజ పలువురు ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు.

తీవ్రవాదంతో ఏమీ సాధించలేం: విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తీవ్రవాదంతో ఏమీ సాధించలేమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్ర జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారంనాడాయన్ని మాజీ మావోయిస్టు గజల సత్యంరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏర్పాటు, జరుగుతున్న అభివద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలపై చర్చ జరిగింది. ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహ రెడ్డి, బీఆర్‌యస్ సీనియర్ నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుదీర్ఘకాలం మావోయిస్టు ఉద్యమంలో పనిచేసి, 17 సంవత్సరాలు జైలు జీవితం అనుభవించి విడుదలై, జనజీవన స్రవంతిలోకి మాజీ మావోయిస్టు గజ్జల సత్యంరెడ్డి రావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణా పునర్నిర్మాణంలో సత్యంరెడ్డి భాగస్వామి కావాలని కోరారు. ఈ సందర్భంగా సత్యంరెడ్డి మాట్లాడుతూ తాను మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్లేముందు ఉన్న తెలంగాణకు ఇప్పటికీ చాలా మార్పు ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి పథకాలను ఆయన కొనియాడారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు మంగళవారం ముగిశాయి. గతనెల 15న ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 4,82,677 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 4,65,022 మంది కలిపి మొత్తం 9,47,699 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈనెల 24వ తేదీ నుంచి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ ప్రారంభమైంది.

ఈనెలాఖరులో ఇంటర్ ఫలితాలను వెల్లడించే అవకాశమున్నట్టు సమాచారం. మంగళవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం మోడ్రల్ లాంగ్వేజ్ పేపర్-2, జాగ్రఫీ పేపర్-2 సబ్జెక్టులకు పరీక్షలను నిర్వహించామని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ ఒక ప్రకటనలో తెలిపారు. 451 మంది దరఖాస్తు చేస్తే 447 (99.12 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. నలుగురు (0.88 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొ న్నారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం కృషి చేసిన జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, పోలీస్, తపాలా, టీఎస్‌ఆర్టీసీ, వైద్యారోగ్య, ట్రాన్స్‌కో, బీఎస్‌ఎన్‌ఎల్ శాఖల అధికారులకు ధన్యవాదాలు ప్రకటించారు.

ప్రశ్నాపత్రం లీకేజీ సూత్రదారులను శిక్షించాలి: ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీల సూత్రదారులను కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమ, మంగళవారాల్లో తెలుగు, హిందీ ప్రశ్నాపత్రాల లీకేజీపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని నారాయణగూడ సర్కిల్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవ హారం విద్యార్థులు, తల్లిదండ్రులను ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు.

పరీక్ష ప్రారంభమైన నిమిషాల్లోనే ప్రశ్నాపత్రాలు లీక్ కావడాన్ని గమనిస్తే ఉద్దేశపూర్వకంగానే ఈ పరిణామాలు జరుగుతున్నట్టు అర్థమవుతున్నదని అన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఇన్విజిలేషన్ విధుల్లో ఉన్న ఉపాధ్యాయులే ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలకు ప్రశ్నాపత్రాల ను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. అలాంటి వారిపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని అరికట్టాలని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రెహమాన్, ఉప్పల ఉదయ్‌కుమార్, అన్వర్, హరీశ్, శ్రీహరి, శివప్రసాద్, రాకేశ్, చినబాబు పాల్గొన్నారు.

పశ్నాపత్రాల లీకేజీలకు నిలయంగా తెలంగాణ : ఏఐవైఎఫ్

ప్రశ్నాపత్రాల లీకేజీలకు నిలయంగా తెలంగాణ మారిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రి, ప్రధాన కార్యదర్శి కె ధర్మేంద్ర విమర్శించా రు. విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమను కనబరుస్తున్నదని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవలి కాలంలో ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం సర్వసాధారణంగా మారిందని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారని, విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషీ కొరవడిందని విమర్శించారు. విద్యామంత్రి సమీక్షలు చేయ కుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. లీకేజీలకు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

'నీ సర్టిఫికెట్లు చూపించు'

- సీఎం కేసీఆర్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సవాల్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ముఖ్యమంత్రి కేసీఆర్ తాను చదివిన ఎమ్మెస్సీ పొలిటికల్ సైన్స్ సర్టిఫికెట్లను చూపించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమాజాన్ని చదివి దేశాన్ని అగ్రపథంలోకి తీసుకెళుతుంటే... కేసీఆర్ కుటుంబం చదువుకున్న చదువును డ్రగ్స్, పత్తాలు, దొంగ సారా దందాకు ఉపయోగిస్తూ వేల కోట్లు దోచుకుంటున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ అంటే బీరు...రమ్...స్కాచ్ పార్టీ అనీ, కేసీఆర్ కుటుంబమంతా అంతర్జాతీయ దొంగల ముఠాకు నాయకులని ఎద్దేవా చేశారు. 8 ఏండ్ల క్రితం ఇల్లు తప్ప ఏమీలేని సీఎం కేసీఆర్ ఇప్పుడు వేల కోట్లతో ప్రతిపక్ష పార్టీలకు డబ్బులిచ్చే స్థాయికి ఎలా ఎదిగారని ప్రశ్నించారు. ఈనెల 8న ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్ర పర్యటనకు వస్తున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ తదితరులతో కలిసి ఆయన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ మైదానానికి వచ్చారు. కేసీఆర్ కుటుంబం చదువుకున్న అజ్ఞానులని విమర్శించారు. వరంగల్ జిల్లాలో త్వరలో నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నామనీ, అన్ని జిల్లాల్లోనూ ఇవి జరుగుతాయని చెప్పారు. హైదరాబాద్‌లో కూడా లక్షలాదిమందితో నిరుద్యోగ మార్చ్, బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు.

సిక్కింలో హిమపాతంతో ఆరుగురు మృతి



సిక్కిం: సిక్కింలో మంగళవారం భారీగా కురిసిన హిమ పాతం వల్ల ఆరుగురు పర్యాటకు లు మృతి చెందినట్టు పోలీసు అధి కారులు వెల్లడించారు. గ్యాంగ్ టక్‌ను నాథులాతో కలిపే జవ హర్ లాల్ నెహ్రూ రహదారిలోని 15వ మైలు వద్ద భారీగా మంచు కురవడంతో పర్యాటకులకు తీవ్ర గాయాల య్యాయి. దీంతో వారిని సమీపంలోని ఆర్మీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. మృతుల్లో నలుగురు పురుషులు, మహిళతో పాటు ఓ చిన్నారి కూడా ఉన్నట్టు పోలీసులు తెలిపారు. హిమపాతానికి 80 మందికి పైగా పర్యాటకులు మంచులో చిక్కుకున్నారు. ఇప్పటికీ 150 మంది పర్యాటకులు 15వ మైలు వద్ద చిక్కుకుపోయారని పోలీసులు తెలిపారు. ఇక మంచులో చిక్కుకున్న 30 మంది టూరిస్టులను సురక్షితంగా రక్షించి వారిని గ్యాంగ్‌టక్‌లోని ఎస్‌టీఎన్‌ఎం ఆస్పత్రి, రిఫరల్ హాస్పిటల్‌లో చేర్పినట్టు పోలీసులు వెల్లడించారు. హిమపాతంలో చిక్కుకున్న వందలాది టూరిస్టులను కాపా డేందుకు సిక్కిం పోలీసులు, ట్రావెల్ ఏజెంట్స్, టూరిజం శాఖ అధికారులు, వాహన డ్రైవర్లు సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై చెక్‌పోస్ట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సోనమ్ టెన్జింగ్ భూటియా మీడియాతో మాట్లాడుతూ.. 'టూరిస్టులకు 13వ మైలు వరకు మాత్రమే అనుమతి స్తూ పాస్‌లు ఇవ్వబడతాయి.

నిరుద్యోగుల కోసం అన్ని పార్టీలు ఏకం కావాలి

- ప్రొఫెసర్ కోదండరాంతో షర్మిల భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిరుద్యోగుల కోసం అన్ని పార్టీలు ఏకం కావాలని వైఎస్‌ఆర్‌టీపీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె నాంపల్లిలోని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగుల పక్షాన పోరాడటమే టీ-సేవ్ వేదిక లక్ష్యమనీ, ఆ వేదికలోకి అన్ని పార్టీలొస్తే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. టీ-సేవ్ అధ్యక్షునిగా కోదండరాం ఉండాలని కోరినట్టు చెప్పారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. టీ-సేవ్‌లో భాగస్వామ్యం కావాలన్న షర్మిల ప్రతిపాదనపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

కూనంనేనితో షర్మిల భేటీ

నిరుద్యోగుల సమస్యపై కలిసి పోరాడదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు వైఎస్‌ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌కు ఆమె వెళ్లి కూనంనేనితో చర్చించి వినతిపత్రం సమర్పించారు. కూనంనేని మాట్లాడుతూ షర్మిల ప్రతిపాదనపై తమ పార్టీలో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, ఈటి నరసింహ, సీనియర్ నాయకులు ప్రేం పావని, తదితరులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తి దాయకం

- సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని.. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు కొనియాడారు. దళిత సమాజాభివద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవని తెలిపారు. బాబూ జగ్జీవన్‌రామ్ 116 వ జయంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను సీఎం స్మరించుకున్నారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడని తెలిపారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, దేశ పురోభి వృద్ధికి పునాదులు వేసారని గుర్తుచేశారు. అణచివేతకు గురైన దళితులు, వెనుకబడిన తరగతుల ఉన్నతి కోసం, వారి హక్కుల సాధన కోసం నిరం తరం పోరాటాలు, కార్మికోద్యమాలను నడిపారని తెలిపారు. కేంద్ర కార్మికశాఖ మంత్రిగా, వారి సంక్షేమ విధానాలకు బాటలు వేశారన్నారు.ఆయన కార్మిక లోక పక్షపాతి అని సీఎం కీర్తించారు. ప్రజలు ప్రేమగా ఆయన్ను 'బాబూజీ' అని పిలిచేవారని గుర్తుచేశారు. బాబూజీ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం పేదలు, వెనుకబడిన వర్గాలు, గిరిజన, దళిత వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.

'గృహలక్ష్మి'కి వెంటనే విధి విధానాలు

- సీఎం కేసీఆర్ ఆదేశాలు
- త్వరలోనే పోడు భూములకు పట్టాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గృహలక్ష్మి (ఇంటి జాగాలున్న వారికి దాని నిర్మాణం కోసం రూ.3 లక్షల ఆర్థిక సాయం) పథకం అమలు కోసం వెంటనే విధి విధానాలను రూపొందించాలంటూ సీఎం కేసీఆర్.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభకు సంబంధించిన సమీక్షా సమావేశానంతరం ఆయన కొన్ని కీలక నిర్ణయాలను ప్రకటించారు. పోడు భూములకు పట్టాలిచ్చే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించాలని ఉన్నతాధికారులకు సూచించారు. గొర్రెల పంపిణీని సత్వరమే ప్రారంభించాలనీ, దళిత బంధును కొనసాగించాలని సీఎం నిర్ణయించారు.

మార్గదర్శి కేసు దర్యాప్తు పేరుతో బలవంతపు చర్యలొద్దు

నవతెలంగాణ-హైదరాబాద్

మార్గదర్శి చిట్‌ఫండ్ లావాదేవీలు చట్ట వ్యతిరేకంగా ఉన్నాయని ఏపీ ప్రభుత్వం చేపట్టిన దర్యాప్తును ఆ సంస్థ చైర్మన్ రామోజీరావు, ఎండీ శైలజ హైకోర్టులో సవాల్ చేశారు. విచారణ పేరుతో మార్గదర్శి బ్రాంచీలకు చెందిన 30 మంది మేనేజర్లకు ఏపీ సీఐడీ నోటీసులు ఇవ్వడాన్ని సవాల్ చేశారు. ఈ లంచ్‌మోషన్ పిటిషన్‌ను మంగళవారం జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి విచారిం చారు. దర్యాప్తు పేరుతో బ్రాంచి మేనేజర్లపై కఠిన, బలవంతపు చర్యలు తీసు కోరాదని మధ్యంతర ఆదేశాలను జారీ చేశారు. సీఐడీ చేస్తున్న దర్యాప్తును కొనసాగించవచ్చునని చెప్పారు. విచారణను ఈ నెల 20కి వాయిదా వేశారు.

లీకులపై సిట్టింగ్ జడ్జితో విచారించాలి : ఏఐఎఫ్‌డీవై

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీఎస్‌పీఎస్సీ, పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ లీకేజీలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల ఆరో తేదీన ఆందోళన చేపడతామని తెలిపారు. 15న నిరుద్యోగ యువతకు ఉపాధితోపాటు నిరుద్యోగ భృతి కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రాలను అందజేస్తామని పేర్కొన్నారు.

చెరుకు సుధాకర్ పిటిషన్ కొట్టివేత

నవతెలంగాణ-హైదరాబాద్

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన ప్రాణాలు తీసేస్తానని చెప్పారని, ఆయనపై హత్యయత్నం కేసు నమోదు చేసేలా పోలీసులకు ఆదేశాలు ఇవ్వా లని చెరుకు సుధాకర్ వేసిన పిటిషన్‌ను జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి మంగళ వారం విచారించారు. సుధాకర్ కుమారుడు చెరుకు సుహాస్ కూడా పిటిషన్ వేశారు. నల్లగొండ జిల్లా కోర్టులో కేసు వేయకుండా నేరుగా హైకోర్టులో పిటి షన్ వేయడాన్ని న్యాయమూర్తి తప్పుపట్టి పిటిషన్లను కొట్టేస్తూ తీర్పు చెప్పారు.

భద్రత పెంపు వినతిపత్రంపై నిర్ణయం తీసుకోండి

నవతెలంగాణ-హైదరాబాద్

తనకు ఎమ్మెల్యేగా ఉన్నప్పటి 2+2 పోలీసు భద్రత తిరిగి కల్పించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ మేరకు రాష్ట్ర పోలీసులకు వినతిపత్రం సమర్పించినట్లు తెలి పారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి మంగళవారం విచారించారు. మాజీ ఎమ్మెల్యే వినతిపత్రంపై 10 రోజుల్లోగా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డీజీపీ, నిఘా అదనపు డీజీలను ఆదేశించారు. ఎమ్మెల్యేగా ఉన్నపుడు 2+2 భద్రత ఉందని, దీనిని ఇప్పుడు 1+1కి తగ్గించారని పిటిషనర్ వాదన. భద్రత పెంపు అవసరం లేదని ప్రభుత్వం చెప్పింది.

నాగార్జునకు వీడ్కోలు

నవతెలంగాణ-హైదరాబాద్

న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డి.నాగార్జునకు హైకోర్టు మంగళవారం వీడ్కోలు చెప్పింది. చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అధ్యక్షతన మంగళవారం వీడ్కోలు సమావేశం జరిగింది. మద్రాస్ హైకోర్టుకు జస్టిస్ నాగార్జున బదిలీ అయిన విషయం తెలిసిందే. దీంతో ఆయనకు హైకోర్టు ఘనంగా వీడ్కోలు పలికింది.

ప్యూర్ ఇవి "హ్యాపీ విత్ ప్యూర్" క్యాంపెయిన్

హైదరాబాద్ : ద్విచక్ర విద్యుత్ వాహనాల తయారీదారు ప్యూర్ ఇవి వినియోగదారులను ఆకర్షించడానికి వినూత్న క్యాంపెయిన్‌ను ప్రారంభిం చినట్లు తెలిపింది. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న ఈ సంస్థ ఉగాది, గుడి పడ్వా సందర్భంగా "హ్యాపీ విత్ ప్యూర్" పేరుతో 2023 మే 31 వరకు ప్రచార క్యాంపెయిన్‌ను కొనసాగించనున్నట్లు పేర్కొంది. వినియోగదారులు ఇందులో పాల్గొనడం ద్వారా రూ.5,000 విలువ చేసే గిఫ్ట్ వోచర్‌ను పొందవచ్చని పేర్కొంది. దేశ వ్యాప్తంగా తమ సంస్థకు 130 డీలర్‌షిప్‌లు ఉన్నాయని తెలిపింది. 2023 ముగింపు నాటికి 300 నగరాలకు తమ విక్రయాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.